పాఠకులారా!

(1) ఈపుస్తకములో ( ) ఈయర్థచంద్రమునివంటిగుర్తులలోని సంస్కృత ద్రావిడ ప్రమాణములను, చదువలేనివారలు, విడిచిచదివినను, అన్వయము చెడకుండునట్లు వ్రాయబడినది. ఆప్రమాణములయర్థము [illegible] వలె వెంటనే వ్రాయఁబడియున్నది.

(2) [illegible] = శ
[illegible] = త్త
[illegible] = అ

మొదటిపంక్తిలోని అపరిచితాక్షరములను ప్రక్కనున్న తెలుగు అక్షరముల స్థానములందు జదువవచ్చును. అపరిచితాక్షరములు గ్రంథము, గుడి, మొదలగు గ్రంథములను తెలుగు వర్ణములచే చేర్చబడినవి.

(3) సాదించుచున్నారు. ప్రసాదించుచున్నారు. [illegible] ములకు చెప్పుచున్నారు, అనియర్థము. ఇట్టి పారిభాషికపదములు కొన్ని గలవు. వానికి సందర్భముచే నర్థము తెలిసికొనఁదగును.

(4) అందఱకు సులభముగా నుండుటకై విసంధులు [illegible] లగు వ్యాకరణవిరుద్ధాంశములును కొన్ని సమయోచితముగ వ్రాయబడినవి. పండితులు మన్నింతురుగాక.



శ్రీమతే రామానుజాయ నమః

గ్రంథపోషక మంగళాశాసనము.

శా॥ శ్రీ రామా రసినాంఘ్రిభక్తి పిలసచ్చిన్నిత్వస్వయ
శ్లేసుక్త ।
శ్రీ దాసాగ్రణి నమామ్యయుంసు నిబుధవీథ్యైక
పాత్రుండుల ।
త్నిగర్భమ్యానులసెక్తుః ప్రజ్ఞాఖండనుసద్వ్రిత్తుంసు సల్లూర్షనై ।
నిత్యానందరా సి దభూపసు లక్ష్మిసింహా రామ్యతిసతీ
యుక్తుండే ॥

క॥ శ్రీ సాధ్విని సాధ్విని ।
దానశీలిని భక్త కసానినిని ।
కన్యాంత సంకసిద్ధిని ।
దాసశిన్నిలాసంనినియు యుదారసినాన్విన్ ॥

తే.గీ॥ ద్రావిడామ్నాయమాంధ్రులు దారమగలు ।
నానుధారత నంలుగింగ నాటియంబు ।
భానుమతి నిల్వనీయాంధ్రభావరాసి ।
యున్నదీనిసినినియోగాని యుత్సహించి ॥

ఉ॥ సన్ను సెనకనికదంబిత్తిగ ద్రావిడవేదపాఠముం ।
బన్నుగనభ్యసించి పరభక్తిరసాస్యముంగ్రసించుచుఁ ।

పద్దులు చాలఁగా నెఱిగి సూత్రగ్రంథము నెఱింగి నా మొగావుసఁగా ।
తద్దయు నాస; ముద్రణము దారిఁ జేయు మనస్బ్రార్థమై ॥

ఉత్పలమాలిక ॥

విద్యలనాదరించెడు వివేకులు గల్గుట కష్టమయ్యెను ।
ద్విద్యను జూచువారు పదివేవురనొక్కరు ద్రావిడమ్మునన్ ।
విద్యను సాంప్రదాయముల వినుల బెట్టుట
దుర్లభంబు! గాన ।
చోద్యమెఱింగి మద్రచనసూరి జనుల్ప్రతసంగ్రహనర్థ్యఁగా ।
నాద్యపు సంపుటంబునకు సచ్చుకు నాయ
మొనర్చినట్టి ...।
హృద్యచరిత్ర; సాధ్వి; పరమేశ్వరి చిత్తకు; స్వర్గలక్ష్మికిన్ ।
సద్యశము న్సుభక్తి ఘన సంపద నాయువనొగి తాను ... ।
యాద్యుఁడు దేవదేవుఁడు; నయామయయుఁడనఁడను
గ్రహించునన్ ॥



వి జ్ఞా ప న.

ఉత్పలమాలిక॥

శ్రీరమణీసనాతనస్వామిని సింధుసుతాపతి దేవదేవును ।

ధ్యానముసేసి భక్తియుతుఁడ సుస్థిరమైన నతుఁడనై;

భావ్యశ్రీ ।

తత్త్వవిచారణీయ మహితత్త్వవిదుల్ సద్గురులన్ భజియించి

ప్రావిడి ।

నానుసహస్రసంహితను జక్కని భాష్యము

ముద్రదాయువేళ్ ।

నామముదాపి నాంధ్రమున నాసిబుద్ధి కొలంది

మార్పడన్ ।

ధీమహితార్షశాస్త్రములు దీనిగ్రహాణంబు సేయనీఁ ।

ప్రేమముతోలేను నాంధ్రులకు శ్రీశతవైద్యుల భావబంధనం ।

స్థేమ, సుహానురాగములు, తాద్యానిలుకులు,

తత్త్వవాక్యముల్ ।

కోమలదేశి కోక్తులు, ముకుందవిలాసము లెల్లఁదేటగాఁ ।

గామునినానసరోంపితిని గష్టము తెన్గున మార్పదేశ్యముల్ ।

సీమముతోడనార్యుకడ నేర్పుగనుంచిన సంప్రదాయముల్ ।

శామముదీనిగానిటులు; నైకొనఁజేయుట దప్పటంచ్రనే

నేమాయు [illegible] ।

నానుషు [illegible] ।

[illegible]

[illegible] ।

స్వామిలు! [illegible]

[illegible] ॥

శ్రీ భాగవత రచయితః గ్రంథకర్త

శ్రీ మతే రామానుజాయనమః

ఉపోద్ఘాతము.

శ్రియఃపతియు, శ్రీవైకుంఠనికేతనుఁడును, అవాప్తసమస్తకాముఁడును నగు సర్వేశ్వరుఁడు. సంసారిచేతనుల నుజ్జీవింపఁజేయుటకై శాస్త్రప్రదానముజేసినను రామకృష్ణాద్యవతారముల నొసర్చినను కార్యము పూర్ణముగ ఫలించనందున, సజాతీయుని ద్వారముగ లోకము నుజ్జీవింపఁజేయవలయునని తలఁచి నిత్యసంసారిగనున్న యీ నమ్మాళ్వారులను తన నిర్హేతుక కృపకుఁ బాత్రులుగఁ జేసెను.

ఇట్లు భగవత్కటాక్షముచేత, దివ్యజ్ఞానభక్తులుగల యీ నమ్మాళ్వారులు దక్షిణదేశములో తామ్రపర్ణీనదీతీరమందుండు తిరునగరియను గ్రామములో, ఆదినాథస్వామికోవెలయందొక చింతమానితొఱ్ఱలోఁజేరి, భగవత్స్వరూపరూప గుణ విభూతుల ననుభవించుచుండగా, మధురకవుల నెడువారు తీర్థయాత్ర యొనర్చుచు గంగాతీరమునుండ నొకనాఁటి రాత్రి దక్షిణ దిక్కులో సూర్యోదయము వలెనున్న తేజస్సునుఁజూచి యాశ్చర్యమొందిరి. మరునాఁడును నట్లేకనుపించెను. అంత నాదిక్కుబట్టుకొని రాత్రివేళ దినదినము ప్రయాణముచేసి తిరునగరివఱకుఁజేరిరి. అప్పటనుండి వెలుగు కనుపించనందున ఈ మహిమ యీ యూరిలోనే జరిగి

యుండనోపునని యెంచి ఈ యూరనేమైన క్రొత్తవిశేషము
లున్నవా? యనియడుగ అచ్చటివృద్ధులు కొంతకాలము క్రిం
దట నొకరవతరించిరి, వారికి మలమూత్రాదులు లేమియే
చింతమ్రానితొఱ్ఱలో తపస్సుచేసికొనుచున్నారనిరి. ఈ మధుర
కవులచ్చటికేగి యెంతసేపున్నను భగవదనుభవములో మునిఁ
గియున్న యీయాళ్వారులు చూచినవారుగాని, మాటాడిన
వారుగానికారు. అంతటపిదప, వినికి, చూపు; మనసును యు
న్నవా? లేవాయని పరీక్షించుటకై [illegible] రాయినొక [illegible]
కోవెల ప్రాకారమునకు వేసికొట్టగా నాళ్వారులు కనులను తెఱ
చూచిరి. వీరుసర్వజ్ఞులు వీరి శ్రీసూక్తి వినవలెనని (శెత్త
వయిత్తిల్ శిఱియదు పిఱన్దాల్ ఎత్తైత్తిన్ఱు ఎఙ్గే కిడక్కుం) ప్రకృతి
యందుబుట్టిన జీవుఁడు దేనిఁదిని యెక్కడఁబడియుండును? అని
యడుగగా నాళ్వారులు దానిఁదిని అక్కడనే పడియుం
డునని బదులుచెప్పిరి. మధురకవులాయుత్తరమును విని సంతో
షించి దండముసమర్పించి నన్ననుగ్రహించుమని ప్రార్థింపఁగ
ఆళ్వారులట్లే విశేషకటాక్షమునఁబ్బ పంచసంస్కారములఁ
గృపఁజేసి మేము భగవదనుభవముచేతఁ బాడుపాశురములను
మీరు వ్రాసియుంచుడని నియమించిరి. సర్వేశ్వరుఁడు మరల
లక్ష్మీదేవితోఁగూడ గరుడవాహనము మీఁద వేంచేసి సేవ
సాదించి స్వరూపరూపగుణవిభూతుల సన్నివేశముఁ జక్కఁగఁ దెలిసి
కొనునట్లను గ్రహించగా, నాయానందానుభవముచేఁబల్కు
మాటలన్నియు పాశురములైనవి. అవియె తిరువిరుత్తము.

(100 పాశురములు) తిరువాశిరియము. (7 పాశురములు) తిరు వన్దాది. (87 పాశురములు) తిరువాయ్మొళి. ఫలశ్రుతితోఁగూడ 1102 పాశురములు) అను నాలుగు ప్రబంధములుగ నేర్పడినవి. ప్రకృతము నేనాంధ్రీకరించ బూనిన సామవేదసారమగునీతిరు వాయిమొళియను ప్రబంధమునకు 1102 పాశురముల సంఖ్యా విభాగ మెట్లనగా? పది పాశురములును నొకఫలశ్రుతి పాశురమును చేరి యొక తిరువాయిమొళియగును, దీనినే దశకము అని చెప్పుదురు. ఇట్టిదశకములు పదియైన నొకపత్తు అనఁగా ఫలశ్రుతి పాశురములు గాక నూఱుపాశురములుగలది. దీనినే యొకశతకమనుచున్నారు. ఇట్టిశతకములు పది గలవు. కావుననే ఆయిరము అనఁగా వెయ్యిపాశురములు గలదియని యర్థము. కేశవాదిద్వాదశ నామములు దలుపు నొక్క తిరువాయిమొళియందుమాత్రము పదమూడు పాశురములుండుటచే ఫలశ్రుతి పాశురములతోఁగూడి మొత్తమునకు 1102 పాశుర సంఖ్య యేర్పడినది.

తిరు=సంపత్కరమగు, వాయ్ = నోటియందలి మొళి=శ్రీసూక్తియని యర్థము. అనగా భగవత్ప్రాప్తిజనకమగువాగ్ధోరణి యని భావము. ఈ నమ్మాళ్వారులకు, శఠకోపులు, వకుళాభరణులు, కురుకేశులు మొదలగు ననేకనామధేయములుగలవు. శఠ, అనఁగా సజ్ఞానమును బుట్టించువాయువు. దానిని కోపించి, నిరసించినవారు గావున శఠకోపులను పేరు

సార్థకమగుచున్నది. [illegible] శ్రీ [illegible] [illegible]
గావున శఠకోపముహూర్తి [illegible] నామము [illegible]
యున్నవి.

అస్మద్గురు [illegible] .



అందు తిరువాయిమొళి ప్రబంధమునకు గల

వ్యాఖ్యానములు [illegible] సంఖ్య.

(1) తిరుక్కురుగైప్పిరాన్ పిళ్ళాన్ అనువారు సాధించిన ఆరాయిరప్పడి (6000 వేల గ్రంథము) గ్రంథకర్త [illegible] ముల యొక్క కూర్పు.

(2) నంజియ్యర్ అనువారు సాధించిన ఒన్బదినాయిరప్పడి (9000 వేల గ్రంథము)

(3) పెరియవాచ్చాన్‌పిళ్ళై అనువారు సాధించిన ఇరుపత్తునాలాయిరప్పడి (24000 వేల గ్రంథము)

(4) నంబిళ్ళగారి యుపన్యాసమును విని వడక్కుత్తిరువీధిపిళ్ళైభట్టరు సాధించిన ఈడు ముప్పత్తారాయిరప్పడి (36000 వేల గ్రంథము)

(5) అళగియ మణవాళజియ్యరు సాధించిన పన్నీరాయిరప్పడి (12000 వేల గ్రంథము) అను నైదు వ్యాఖ్యానములు గలవు.

(6) మఱియు ఈడు వ్యాఖ్యానములోని ప్రమాణముల విషయముగ మణవాళమహామునులు సాధించిన ప్రమాణతిరట్టు (ప్రమాణసంగ్రహము)

(7) ఈడులో నుదాహరింపబడిన మూడువేల పాశురములకు పెరియవాచ్చాంబిళ్ళె, అళగియ మణవాళజీయ్యరు, అప్పుపిళ్ళె, అళగియ మణవాళప్పెరుమాళ్ నాయనార్ మణవాళమామునులు [illegible]వారు సాధించిన వ్యాఖ్యానములు.

(8) ఈడుకు వ్యాఖ్యానముగా ఉత్తూర్జీయ్యరు చేర్చిన [illegible] అరుమ్బదవిళక్కము.

(9) [illegible] రామానుజజీయ్యరు చేర్చిన అరుమ్బదవిళక్కము.

(10) వేదాంతాచార్యులు సాధించిన ద్రమిడోపనిషత్తాత్పర్యరత్నావళి, దీనివ్యాఖ్యానము.

(11) ఈ ద్రమిడోపనిషత్తాత్పర్యరత్నావళికి వేంకటాచార్యులుసాధించిన వ్యాఖ్యానము.

(12) మణవాళమామునులు సాధించిన తిరువాయిమొళి నూఱ్ఱందాది.

(13) ఈనూఱ్ఱందాదికి పిళ్ళలోకంజీయ్యరు సాధించిన వ్యాఖ్యానము.

(14) వాదికేసరి అళగియమణవాళజీయ్యరు సాధించిన ద్రమిడోపనిషత్సంగతి.

(15) శ్రీభాష్య ద్రవిడాగమసామ్యదర్శనం, ప్రకరణ గాంభీర్యము, అనుసరిత గ్రంథములు పెరిగెను. ఇట్టి పెక్కు సు గ్రంథములచేత తెనుగునాయి మొదటి వైభవము వెల్లడింపబడుచున్నది.

ఈ వ్యాఖ్యానములలో నను ముప్పత్తారాయిరప్పడి యను మిక్కిలి గొప్పవ్యాఖ్యానము. ఆ వ్యాఖ్యానమునకు చేర్చబడిన యుపోద్ఘాతమునకే మహాప్రవేశమని పేరు. అగాధమగు సముద్రములో దిగుటకై యనుకూలమగు రేవు కావలసినవిధముగా నీ ద్రావిడామ్నాయ సముద్రములో దిగుటకే మహాప్రవేశమను నుపోద్ఘాతమావశ్యకమైనది.

ఇట్టి మహోపకారములగు గ్రంథములు ద్రావిడభాషలో నుండుటచే నాంధ్రలోకమునకు సులభముగా ననుభవయోగ్యములుగానందున మహీశూరులో వేంచేసియుండు ఉ॥ వే॥ శ్రీమాన్ ఆళ్ కొండపిల్లి గోవిందాచార్యస్వామిచేత, ఉదయగిర్యాశ్రమమున వేంచేసియుండు ఉ॥ వే॥ శ్రీమాన్ స్వామి వెంకటాచార్యులవారిచేతను ప్రోత్సాహితుండనై యీ వ్యాఖ్యానమును ఇతర వ్యాఖ్యానములలోని కొన్నిముఖ్యాంశములను, యథాశక్తి నాంధ్రీకరించుటకును, పాశురములకు ప్రతిపదార్థ తాత్పర్యముల వ్రాయుటకును గడంగితి. ఇది యసాధ్యమగు కార్యమైనను విజ్ఞానమునకును, ధనమునకును, భగవదనుగ్రహమే చేయూతయని నమ్మితి.

ఇట్లు భాగవతవిధేయుడు,

కాండూరు కృష్ణమాచార్యుడు.

శ్రీమతే రామానుజాయనమః

ఈడు అను వ్యాఖ్యానము నొనర్చిన, నంబిళ్ళవడక్కు-త్తిరువీధిప్పిళ్ళ అనువారి, సంగ్రహచరిత్రము.

పూర్వము నంజియ్యారు, తిరువాయిమొళికి తొమ్మిది వేలవ్యాఖ్యానమొకటి రచియొనర్చి దీనిఁజక్కఁగఁజూచి వ్రాయువారెవరాయని శిష్యులనడుగ వారు కావేరీనది దక్షిణపు గట్టుననున్న నంబూరు వరదరాజులను వారిందులకు సమర్థులని చెప్పగా, నంజియ్యారువారినిఁబిలిపించి ఒక పుస్తకము వ్రాయ నలయును. మీ యక్షరములను జూపుడనెను. వారట్లే వ్రాసిచూపగా నంజియ్యారు, అక్షరములు ముత్యములవలె గుండ్రముగనున్నవి, కాని మీరు సామాన్య వైష్ణవులుగ నున్నారు! ఈ మహాగ్రంథమును వ్రాయుటకెవ్వరైన విశేషజ్ఞులు దొరకిన బాగుగా నుండునని సెలవిచ్చుచుండ, వరదరాజులుస్వామి! నన్ను కటాక్షించి యట్టియోగ్యత నాకుఁగలిగించుడని ప్రార్థించగా, నంజియ్యారు వారికి ప్రపన్నుని యనుష్ఠానములు పూర్తముగఁ గటాక్షించి, వ్యాఖ్యానమునంతయు నొకమాటువినిపించి గ్రంథమిచ్చి పంపిరి. వారు వారియూరికిఁ బోవునపుడు కావేరీప్రవాహ మధికమైనందున గ్రంథమును తలపైనిడుకొని యీదుచుండ ప్రవాహముదెబ్బకు గ్రంథముకొట్టుకొని పోయినది. వారుగట్టుఁజేరి చింతాక్రాంతులై విన్నవిషయములను మనసులోఁబెట్టుకొని గ్రంథమునువ్రాసి నంజియ్యారుకుఁ దెచ్చి

యియ్యగా, నందుకొన్ని విశేషాంశములుండుటంబట్టి, ఈ వ్య
త్యాసమునకుఁ గారణమేమనిరి? వరదరాజులు భయపడుచు
జరిగినవృత్తాంతమును చెప్పిరి. అంతటవారి ప్రతిభావిశేషము
నకు సంతోషించి, నంబిళ్ళ! (నాకుమారా) యని వారినిఁజేర
దీసి కౌగిలించుకొని, నీవిందుచెప్పినవిషయము శ్రీగ్రంథమునకు
వన్నెఁదెచ్చుచున్నదనిరి. అది మొదలు నంబిళ్ళ యని పేరు
వారికేర్పడినది. వారిశిష్యప్రముఖులైన తిరువాయిమొళివ్యా
ఖ్యానము లనేకభాగవతులకు సాధించుచుండగా పెరియవా
చ్చాంబిళ్ళ, వడక్కుత్తిరువీధిప్పిళ్ళ, మొదలగువారు వారినాశ్ర
యించి తిరువాయిమొళివ్యాఖ్యానములువినుచుండిరి. శిష్యులలో
వడక్కుత్తిరువీధిప్పిళ్ళ భట్టరు ఆయాదినమున వినినయర్థవిశేష
ముల రాత్రివేళల నొకగ్రంథముగ వ్రాసి, నంబిళ్ళగారికిఁ జూపక
గా వారాగ్రంథమునుజూచి యిదిమహాభాష్యమువలె సవ్యాద
లక్షగ్రంథముగనున్నది యింతగొప్పగ్రంథము జనోపయో
గముగ నుండదని దానిఁబ్రచురపఱచుటయ్యలేదు, అదియును
యంతరించినది. కొంతకాలమునకు మరల తిరువాయిమొళి
కాలక్షేపముజరుగునపుడు,వడక్కుత్తిరువీధిపిళ్ళ భట్టరాయాదిన
మున జరుగు విషయము నొకగ్రంథముగ వ్రాసితెచ్చినంబిళ్ళ
గారికిఁజూపి; స్వామీ! మీరీపర్యాయము సాధించినయర్థవిశే
షములు సుమారాయనివిజ్ఞాపించిరి. నంబిళ్ళగారాగ్రంథమును దీసి
చూడగా మిక్కిలి చిన్నదిగను, మిక్కిలిపెద్దదిగనుగాక, శ్రుత
ప్రకాశికరీతిగా బాగుగానున్నదని సంతోషించిరి. నంబిళ్ళగారి

యొక్క ఈడు, అనగా అనుభవమును, భట్టరు ముప్పదియా
రువేల గ్రంథసంఖ్యగ నొనర్చుటచేత దీనికి, ఈడుముప్పత్తా
రాయిరము అను పేరు సార్థకమైనది.

శ్లో॥ వేదాంతవేద్యామృతవారిరాశే ర్వేదార్థసారామృత
పూరమగ్ర్యం । ఆదాయ వర్షన్తమహం ప్రపద్యే కారుణ్య
పూర్ణం కలివైరిదాసం ॥

నంబిళ్ళై తిరువడిగళే శరణమ్.

శ్రీకృష్ణపాదపాదాబ్జే నమామి శిరసా సదా । యత్ప్ర
సాద ప్రభావేన సర్వసిద్ధిరభూన్మమ ॥

వడక్కుత్తిరువీధిప్పిళ్ళై తిరువడిగళే శరణమ్.

ప్రత్యేకశ్లోకములు (తనియన్గళ్)

శ్రీ రంగనాథుడు ప్రసాదించినది.

శ్రీశైలేశదయాపాత్రం । ధీభక్త్యాదిగుణార్ణవం । యతీంద్ర
ప్రవణం వన్దే । రమ్యజామాతరం మునిం ॥

(ప్రతిపదార్థము) శ్రీశైల + ఈశ, దయాపాత్రం = శ్రీశైలనాథు
లనదగు నామాంతరముగల తిరువాయిమొళిప్పిళ్ళగారికృపకుపా
త్రమైనవారును, ధీభక్త్యాదిగుణార్ణవం = జ్ఞానము భక్తి మొదలగు
గుణములకు సముద్రమువలెనున్నవారును, యతీంద్రప్రవణం =
శ్రీమద్రామానుజులవారియందు మిక్కిలి యాసక్తిగలవారును
నైన రమ్యజామాతరం, మునిం = మణవాళమామునులను, వం
దే = సేవించుచున్నాను.

(తాత్పర్యము) రంగనాథునకు అరవమునందు, అళగియ మణవాళన్ అని పేరు. అనఁగా, అళగియ=అందమైన, మణవాళన్=పెండ్లికుమారుఁడు లేక అల్లుఁడు, అని యర్థము. ఆ పేరే వీరికి నుండుటచేత వీరిని మణవాళమామునులని చెప్పుచుండిరి. వీరు రంగనాథుని సన్నిధిలో భగవద్విషయ కాలక్షేపము సల్పి ముగింపుచేయు దినమున, శ్రీరంగనాథుఁడొక ఐదు సంవత్సరముల బాలుఁడుగవచ్చి యీశ్లోకమును సెలవిచ్చుచుఁ జెప్పి యంతర్ధానమొందెను. అందుచే నిట్టిసుప్రసిద్ధముగ యీ శ్లోకము ప్రబంధములు మొదలగువాని ప్రారంభించునప్పుడు మొదటఁబఠించఁబడినదిగానున్నది. శ్రీశైలము తిరుపతి లేక వేంకటాద్రి దానికి, ఈశ=ప్రభువు వేంకటేశ్వరులు ఆ పేరుపిళ్ళె యాచార్యులకుఁగలదు. అట్టి శ్రీశైలేశులయొక్క దయానుగ్రహమునకుఁబాత్రులై జ్ఞానభక్తివైరాగ్యములుగలిగి, శ్రీ రామానుజులవారియందు మిక్కిలి ప్రావణ్యముగల మణవాళమామునులను సేవించుచున్నానని భావము.

శ్రీవత్సచిహ్నమిశ్రులు (కూరత్తాళ్వాన్) సాధించినది.

లక్ష్మీనాథసమారంభాం । నాథయామునమధ్యమాం । అస్మదాచార్యపర్యన్తాం । వందేగురు పరంపరాం ॥

ప్ర॥ లక్ష్మీనాథసమారంభాం=శ్రియఃపతి మొదలుగాఁగలదియు, నాథయామున మధ్యమాం=శ్రీమన్నాథమునులు శ్రీయాళవందారులు మధ్యమందుఁగలదియునై, అస్మదాచార్య

పర్యంతాం=మాయాచార్యుల నలకు(గల గురుపరంపరాం..అ
చార్యులయొక్క నమనము, వందే=సేవించుచున్నాను.

తా॥ తన యాచార్యులుమొదలు శ్రీయఃపతివఱకు నాచా
ర్యులను ధ్యానించెదనని భావము.

కూరత్తాళ్వానులు ప్రసాదించినది.

యోనిత్యమచ్యుత పదాంబుజయుగ్మరుక్మవ్యామోహత త
స్తదితరాణి తృణాయమేనే అస్మద్గురోర్భగవతోస్యదయైక
సింధోః రామానుజస్యచరణౌ శరణంప్రపద్యే ॥

ప్ర॥ యః=ఎవరు,నిత్యం=ఎల్లప్పుడు, అచ్యుత......వ్యా
మోహతః అచ్యుతః= శ్రీమన్నారాయణునియొక్క, పదాంబుజ
యుగ్మ=తామరపూలవంటి పాదద్వందమే యను రుక్మ=బంగారు
నందు, వ్యామోహాత్=విశేషమగు మోహముచేత, తదితరా
ణి=ఆభగవత్పాదములకంటె నితరములగువాని, తృణాయ
మేనే=గడ్డిపరకగా(దలచిరో! అస్మద్గురోః=మాకాచార్యులైన
వారును, భగవతః=ఐశ్వర్యము, సమగ్రత్వము, వీర్యము, య
శస్సు, సంపద, జ్ఞానవైరాగ్యములు, గలవారును, దయైకసిం
ధోః=కృపాగుణమునకు ముఖ్యముగా సముద్రమువంటివారును
నగు, అస్య=ఈ, రామానుజస్య=ఉడైయవరులయొక్క చర
ణౌ=పాదములను, శరణం=దిక్కుగా, ప్రపద్యే=పట్టుచున్నాను.

తా॥ ధనాశగలవా(డు, అన్నిభోగములను గడ్డిపరకగా(దల
చి వదలినట్లు భగవత్పాదముల యందలి మోహముచేత
నన్నిటినివదలి జీవకోట్ల దుఃఖమె స్వదుఃఖముగా(దల(చునట్టి

భూతదయగలవారై పూజ్యులునగు మా యజ్ఞానమును పోగొట్టిన, రామానుజాచార్యులవారియొక్క పాదములను నెత్తిగాం బట్టుచున్నాను.

శ్రీ యామునాచార్యులు (ఆళవందారులు) ప్రసాదించినది.

మాతా పితా యువతయ స్తనయా విభూతి స్సర్వం యదేవ నియమేన మదన్వయానాం । ఆద్యస్య నః కులపతే ర్వకుళాభిరామం శ్రీమత్తదంఘ్రియుగళం ప్రణమామి మూర్ధ్నా ॥

ప॥ మదన్వయానాం = మా వంశీయులకెల్లరకు, నియమేన = పట్టుదలచేత యత్ + ఏవ = ఏ నమ్మాళ్వారులయొక్క పాదద్వంద్వమే, మాతా = తల్లి, పితా = తండ్రి, యువతయః = స్త్రీలు, తనయాః = బిడ్డలు, విభూతిః = ఐశ్వర్యము, సర్వం = తక్కిన సద్గుణములన్నియుఁగా నుండెనో! ఆద్యస్య = మొదటివాఁడును, కులపతేః = కులగురువులైన నమ్మాళ్వారులయొక్క, వకుళాభిరామం = పొగడపూలచే మనోహరమైన, శ్రీమత్తదంఘ్రియుగళం = శ్రీ పాదములజంటను, మూర్ధ్నా = శిరస్సుచేత, ప్రణమామి = దండముసమర్పించుచున్నాను.

తా॥ తల్లివలెఁ ప్రియమును, తండ్రివలె హితమును, స్త్రీలవలె నానందమును, బిడ్డలవలె, పోషణను, ఐశ్వర్యమువలె భోగమును మఱియు సమస్తపురుషార్థములను గలిగించు, ప్రపన్న జనకూటస్థులును మా గురువులును నగు నమ్మాళ్వారులయొక్క పాదములను తలతో మ్రొక్కుచున్నాను.

శ్రీ భట్టరు ప్రసాదించినది.

భూతం, సరస్యమహదాహ్వయ భట్టనాథ శ్రీ భక్తిసారకుల శేఖర యోగివాహాన్, భక్తాంఘ్రిరేణు పరకాలయతీంద్ర మిశ్రాన్, శ్రీమత్పరాంకుశమునిం, ప్రణతోస్మినిత్యం ॥

ప్ర॥ భూతం=పూదత్తాళ్వారులను సరస్య=పొయ్‌గైయాళ్వారులను, మహదాహ్వయ=పేయాళ్వారులను, భట్టనాథ=పెరియాళ్వారులను, శ్రీభక్తిసార=తిరుమళిశైయాళ్వార్లను, కులశేఖర=కులశేఖరాళ్వారులను, యోగివాహాన్=తిరుప్పాణాళ్వారులను, భక్తాంఘ్రిరేణు=తొండరడిప్పొడియాళ్వారులను, పరకాల=తిరుమంగయాళ్వారులను, యతీంద్రమిశ్రాన్=భగవద్రామానుజాచార్యులను, శ్రీమత్పరాంకుశమునిం=కైంకర్య లక్ష్మిగల నమ్మాళ్వారులను, నిత్యం=ఎల్లప్పుడును, ప్రణతః+అస్మి, సేవించుచుంటిని.

తా॥ పదుగురాళ్వారులను ఉడైయవరులను, సేవించుచున్నానని భావము.

తిరువాయ్‌మొళిప్పిళ్ళైగారు ఆచార్యులెల్లర విషయముగా సాదించినది.

నాథంపంకజనేత్ర రామయమునా వాస్తవ్యమాలాధరాన్
యోగీంద్రాంకుశకేశ చంద్రజలధిం గోవిందకూరాధిపౌ ।
భట్టార్యంనిగమాంతయోగి జగదాచార్యౌ సకృష్ణద్వయౌ।
వందేమాధవపద్మనాభసుమనఃకోలేశదేవాధిపాన్ ॥

తిరువాయ్ మొழி విషయమును, ప్రత్యేకశ్లోకములు.

శ్రీమన్నాథమునులు ప్రసాదించినది.

భక్తామృతంవిశ్వజనానుమోదనం । సర్వార్థదం శ్రీశఠకోప వాఙ్మయం । సహస్రశాఖోపనిషత్సమాగమం । నమామ్యహం ద్రావిడవేదసాగరం ॥

ప్ర॥ భక్తామృతం=భక్తులకమృతమువలెభోగ్యమైనదియు, విశ్వ...మోదనం, విశ్వజన=సమస్తజనులకు, అనుమోదనం=సంతోషముగలిగించునదియు, సర్వార్థదం సకలపురుషార్థముల నిచ్చునదియు, సహస్రశాఖోపనిషత్సమాగమం వేయిశాఖలుగల సామవేదముయొక్క సారమగు ఛాందోగ్యోపనిషత్తుయొక్క యర్థమును ప్రతిపాదించునదియునైన, శ్రీశఠకోపవాఙ్మయం=నమ్మాళ్వారులయొక్క శ్రీసూక్తిరూపమును, ద్రావిడవేదసాగరం=ద్రావిడవేదమనుసముద్రమును, అహం నేను, నమామి=నమస్కరించుచున్నాను.

తా॥ నమ్మాళ్వారులుసాధించిన ద్రవిడవేదము సముద్రమువంటిది. ఎట్లనఁగా, దేవతలకాసముద్రమమృతము నిచ్చినట్లు ద్రవిడవేదమైన యీతిరువాయిమొழியు భక్తులకమృతము నిచ్చుచున్నది. సముద్రమువలెనదియు సర్వజనులకానందము గలిగించుచున్నది. అదిరత్నములు మొదలగు సకలద్రవ్యముల నిచ్చునట్లు నిదియు సకల పురుషార్థముల నిచ్చుచున్నది. అది, వెయ్యికొమ్మలసారమని చెప్పఁబడిన చందనవృక్షపు కొమ్మలతోఁగూడినటుల సర్వవేదసారములగు నుపనిషత్తుల న

మూహాముతో గూడియున్నది, కావుననట్టి నమ్మాళ్వారుల శ్రీ
సూక్తిమైన ప్రబంధసేవనేయను సముద్రమును, నేను నమస్క-
రించుచున్నాను.

ఉత్సవములు సాదించినది.

తిరువழுదినాడెన్ఱుమ్, తెన్గురుకూరెన్ఱుమ్ | మరువినియవ
ణ్పొరునలెన్ఱుమ్ | అరుమఱైకళన్దాది శెయ్దానడియిణైయే యెప్
పొழுదుమ్ | శిన్దియాయ్ నెఞ్జే తెళిన్దు ||

ప్ర॥ తిరువழுదినాడెన్ఱుమ్ = సంపన్నమైన, వழுతి, యను దేశమనియు, తెన్కురుకూరెన్ఱుమ్ = దక్షిణ తిరునగరియనియు, మరువినియ - ఆశపడునట్టి భాగ్యమైన, వణ్ పొరునల్ ఎన్ఱుమ్ = ఉదారమైన తామ్రపర్ణీనదియనియును అరుమఱైకళ్ = దుర్లభములైన వేదార్థములను, అన్దాది = పద్యాంతశబ్దమే పద్యము మొదలైవచ్చునట్టి గ్రంథముగా, శెయ్దాన్ = చేసిన నమ్మాళ్వారులయొక్క, అడియిణైయే = (శ్రీ)పాదములజంటనే, ఎప్పొழுదుమ్ = ఎప్పుడుగూడ, నెఞ్జే = ఓమానసమా! తెళిన్దు = నిర్మలమై యుండి, శిన్దియాయ్ = ధ్యానముచేయుము.

తా॥ వழுతినాడు, అను దేశములో తామ్రపర్ణీతీరమున తిరునగరియనెడు నూరిలో నమ్మాళ్వారులవతరించిరి. కావున, వారిసంబంధముగల దేశము నచ్చినదియు, ఊరునుగూడ న ద్దేశ్యములై, వీనిని సన్నిధిని గీర్తించుచు శ్రీ శఠకోపులయొక్క రెండుపాదములె గతియని, ఓమానసమా! కలతలేనిదానవై సర్వకాలములయందును ధ్యానించుము... అన్దాదియనగా అ

_న్త + ఆది, అ_న్త = పద్యముయొక్క చివరనుండు పదమే, అదే = పద్యముయొక్క మొదటగలది యనియర్థము. ఈ విధముగు పాశురములతో వేదమును ప్రబంధముగ మార్చిన వారిని భాగవము. ఇట్లు అంతాదిగా మార్చుటచే పఠించువారికి పద్యముల వెదకుకొనవలసిన శ్రమలేకుండ, అన్ని పద్యములు సులభముగా జ్ఞాపకముండునని యెంచంగునది.

శ్రీ [illegible]నంబి అనువారు ప్రసాదించినది.

మనత్తాలుమ్ వాయాలుమ్ వణ్కురుకూర్ [illegible] | [illegible] యల్లాతిలై [illegible] | సనత్తాలు | [illegible] | పాతఙ్గళ్ యాముడైయపత్తు ||

ప్ర॥ మనత్తాలుమ్ = మనస్సుచేతను, వాయాలుమ్ = వాక్కుచేతను, వణ్ + కురుకూర్ = అందమైన తిరునగరిని, [illegible] చున్న, ఇనత్తారైయల్లాదు = గుంపులోనుండు వారిని వప్ప, [illegible] ఇకే = ఆశ్రయించను. సనత్తాలుమ్ - సంపదచేతను ఏతుమ్ అవు = ఏవిధమైనలోపము, ఇలేక = లేనివాడను [illegible] = నాస్వామియైన, శఠకోపన్ = నమ్మాళ్వారుల యొక్క, పాదంగళ్ = పాదములు, యాముడైయ = మాయొక్క, పఱ్ఱు = ఆశ్రయము.

తా॥ మనోవాక్కులచేత, ఆళ్వారు తిరునగరినిగొను భాగవతులను దప్ప నితరుల నెవ్వరిను, ఆశ్రయించను. ఏవిధమైన సంపదచేతను నాకులోపములేదు. నాస్వామియగు నమ్మాళ్వారులయొక్క పాదములే నాకుదిక్కు.

—♦ అనన్తాళ్వానులు సాదించినది. ♦—

ఏయ్న్ద పెరుఙ్గీర్త్తియిరామానుశమునితన్ వాయ్న్దమల
ర్ప్పాతమ్ పణిఙ్గుకిన్ఱేన్ । ఆయ్న్ద పెరుఞ్జీరార్ శడకోపన్ శెన్దమిழ்
వేతన్దరిక్కుమ్ పేరాతవుళ్ళమ్బెఱ ॥

ప్ర॥ ఆయ్న్ద...వేతమ్. ఆయ్న్ద=నిర్దోషమైన, పెరుంశీర్=గొప్పకల్యాణగుణసంపదచే, ఆర్=ఒప్పియున్న, శడకోపన్=నమ్మాళ్వారులయొక్క, శెన్+తమిழ் వేదమ్=మనోహరమగు ద్రావిడవేదమును, తరిక్కుమ్=ధరించుటకుగా, పేరాతవుళ్ళమ్+పెఱ=స్థిరమయినమనస్సుగలిగియుండుటకొఱకు, ఏయ్న్ద...పాదమ్. ఏయ్న్ద=తగిన, పెరుంకీర్త్తి=గొప్పయశస్సుగల, ఇరామానుశమునితన్=ఉడైయవరులయొక్క, వాయ్న్ద=ఒప్పియున్న, మలర్ పాదమ్=పుష్పములవంటి పాదములను, పణిఙ్గుకిన్ఱేన్=ఆశ్రయించుచున్నాను.

తా॥ సమస్తకళ్యాణగుణాకరులగు నమ్మాళ్వారులు సాదించిన ద్రావిడవేదమును, దానియర్థమును, గ్రహించదగినబుద్ధిబలము గలుగుటకుగా, చెడుసంకల్పములఁబోగొట్టి నమ్ముల్లరకు భగవద్భక్తినివృద్ధిపఱచునట్టి యాచార్యులైన శ్రీభగవద్రామానుజాచార్యులవారియొక్క పుష్పములవంటి పాదములను, ఆశ్రయించుచున్నాను, ఏలయనగా యతిరాజులవారు నమ్మాళ్వారులకు పాదస్థానాపన్నులుగానున్నారు వీరికృప పరిపూర్ణముగనుండినగాని నమ్మాళ్వారుల ప్రబంధమునందు మిక్కుటమగు భక్తిగలుగదు. అట్టిభక్తిగలిగినగాని, ఇతర గ్రంథ

పఠనము చేతవలె మనస్సు దృఢముగాను స్థిరముగానుండును. కావున కలంకములేని భక్తిగలుగుటకు, ఈ స్తోత్ర ప్రబంధము ముఖ్యమైనది. ఆయా స్తోత్ర ప్రబంధములలో గలవానిలో శ్రీరామానుజానుగ్రహము ముఖ్యమైనదగును.

భట్టరు అనువారు ప్రసాదించినది.

వాన్తిగళుమ్ శోలై మదిళరఙ్గర్ వణ్పుగళ్ మేల్ | ఆన్ఱ తమిళ్ మఱైకళాయిరముమ్ ఈన్ఱ ముతల్ తాయ్ శఠకోపన్ మొయ్మ్బాల్ వళర్త్త | ఇతత్తాయ్ ఇరామానుశన్ ||

ప్ర॥ వాన్ = ఆకాశమునంటు, తిగళుమ్ = ప్రకాశించుచున్న, శోలై = తోటలు, మదిళ్ = ప్రాకారములుగల, అరఙ్గర్ = శ్రీరంగమునందు వేంచేసియుండు రంగనాయకులయొక్క, వణ్ పుగళ్ మేల్ = చక్కని కళ్యాణగుణములమీద, ఆన్ఱ = వ్యాపించియున్న, తమిళ్ మఱైకళ్ = ద్రావిడ వేదములైన, ఆయిరముమ్ = వెయ్యి పాశురములను (తిరువాయ్మొళిని) ఈన్ఱ = కనిన, ముతల్ తాయ్ = మొదటితల్లి, శఠకోపన్ = నమ్మాళ్వారులు, మొయ్మ్బాల్ = సామర్థ్యముచేత, వళర్త్త = వృద్ధిచేసిన, ఇతత్తాయ్ = హితమైనతల్లి అనగా పెంపుడుతల్లి, ఇరామానుశన్ = యతిరాజులవారు.

తా॥ సమస్తవేదములు సర్వదా సంస్తవ్యమనుచుండెడు శ్రీమన్నారాయణుండే పరాత్పరుండనియు, సమస్తకళ్యాణగుణాకరుండనియు, సర్వదేవతాంతర్యామియనియు, సృష్టిస్థితిసంహారంబులను లీలాంతరంబుగ దానొక్కండే చేయువాడని

యు, స్పష్టముగఁ దెలియఁజేయునట్టి యీ ద్రావిడభాషారూప
ములైన దివ్యపద్యముల వెల్లడించినవారు, అనఁగా నీప్ర
బంధముననుఁగన్న తల్లివంటివారు, నమ్మాళ్వారులనియు, దా
నినిఁబోషించినవారు, ఉడయవరులనియు, భాష్యము అనగా
శ్రీభాష్యములచే వేదవిరుద్ధభావములఁబోఁగొట్టి యత్యంతభ
క్తిని స్థిరముగ గలిగించి తమ శిష్యులను జ్ఞానపుత్రులనునగు
తిరుక్కురుకైప్పిరాన్ పిళ్లాన్ (కురుకేశులు) అనువారిచేత, ఆ
రాయిరప్పడి (ఆరువేల గ్రంథసంఖ్యవ్యాఖ్యానమును) చేయిం
చి యీ ద్రావిడవేదమును నుద్ధరించినవారు శ్రీరామానుజా
చార్యులవారని తాత్పర్యము.

మిక్క విఱైనిలై యుమెయ్యామ వుయిర్నిలై యుమ్ । త
క్కనెఱియుమ్ తడైయాకిత్తొక్కియలు । మూళ్వినై యుమ్వాళ్వి
నై యు మోతుఙ్గురుకై యర్కోన్ । యాళినిశై వేదత్తియల్ ॥


ప్ర॥ మిక్క=అధికమగు, ఇఱై=ఈశ్వరునియొక్క, నిలై
యుమ్ స్థితిని మెయ్యామ్=నాశనములేని, ఉయిర్=జీవునియొ
క్క, నిలైయుమ్ స్థితిని, తక్కనెఱియుమ్=తగినయుపాయ
మును, తడైయాకి=అడ్డమై, తొక్కు=చేరి, ఇయలుమ్=వర్తిం
చుచున్న, ఊళ్=అనాదియైన, వినైయుమ్=పాపమును, వాళ్
వినైయుమ్=బ్రహ్మానందమునున్ను, కురుకైయర్కోన్=న
మ్మాళ్వారులయొక్క, యాళ్=వీణయొక్క, ఇశై=గాన
మువంటిగానముగల, వేదత్తు=సామవేదముయొక్క ఇయ

లో. స్వభావము గల తిరువాయిమొళ్ళి, [illegible] ప్రతిపా
దించుచున్నది.

తా॥ సామవేదసారముగాను సమాశ్ర[illegible]గానుండిన తిరు
వాయిమొళ్ళియను ప్రబంధము, మనుష్యులకు దేవతలు వారికి దేవ
తలకును నాదిదేవుండై సర్వాంతర్యామియు సర్వరక్షకుండు నైన
యీశ్వరుని యొక్క పరత్వమును, నిత్యులుగను [illegible]
తత్త్వమును, ఇట్టి జీవులా సర్వేశ్వరుని నాశ్రయించు నుపా
యమును, అనగా వాని [illegible] యుపాయమును,
అట్టి యుద్దేశ్యమును గలుగజేయుటకై ప్రతిబంధకములుగానున్న యా
నాటి యజ్ఞానమును, ఆ యవిద్యను నశింపజేసి ప్రాప్తి గలుగు పర
మపురుషార్థ లక్షణమైన మోక్షమును, [illegible] ప్రతి
పాదించుచున్నది. దీనికే పరస్వరూపమనియు, స్వస్వరూప
మనియు ఉపాయస్వరూపమనియు, విరోధిస్వరూపమనియు,
పురుషార్థస్వరూపమనియు, నామాంతరములు.

శ్రీశైలోకన జీయర్ [illegible] శరణమ్.





శ్రీమతే రామానుజాయ నమః

ఈడు అను వ్యాఖ్యానము.

మహాప్రవేశము మొదటి శ్రియఃపతి.



శ్రియఃపతియు, అవాప్తసమస్తకాముండును, సమస్త కల్యాణగుణాత్మకుండున్నునగు సర్వేశ్వరుండు. ౧ (మాట్టిమాట్టి ప్పల్పిఱప్పుమ్బిఱన్దు) మాట్టిమాట్టియనేక జన్మలెత్తియనుసటుల జన్మపరంపరలయందు బుజములమార్చుకొనిమార్చుకొని ప్రకృతి భారమును మోయుచు నిత్యసంసారియై పోవుచున్న యీనమ్మాళ్వారిని ౨ (అడియైయడైన్దుళ్ళన్దేఱ్ఱి, యీట్రలిన్ఱిరువెళ్ళమ్ యాన్ మూళ్గినన్) "దాస్యమును బొంది నిర్మలమైన మనస్సు గలవాఁడనై నాశనములేని మహానంద ప్రవాహములో నేను మునిఁగితిని" అని మొట్టమొదట తమవాక్కుచే తామే చెప్పుకొనునటులఁ బరిపూర్ణముగ గటాక్షించెను.

౩. "బృందావనంభగవతా, కృష్ణేనాక్లిష్టకర్మణా, శుభేన మనసా ధ్యాతం, గవాంవృద్ధిమభీప్సతా" ౪ "ఉత్పన్నవవ

౧॥౧౮-౨. ౨॥౧౮-౫. ౩॥౭-పు-౯౪-౨౭.

తస్యాపత్యమ్” యనుసూత్రముల భగవంతుఁడగు శ్రీకృష్ణపరమాత్మ గోవులయభివృద్ధికొఱకు, శ్రీబృందావనమును మించి పచ్చికబీళ్లు గలదై యుండుగాక యని మంచిమనస్సుతోఁ గటాక్షించిన విధముగా, తత్త్వముల సిద్ధముగ నుండఁగ సముద్భులగునట్టి శతకోవులను గటాక్షించెను. ఇతరదర్శనములయందలి వారలు తత్త్వములు పదునారని, యిరువదియనియు, బహువిధములుగా విప్రతిపత్తి గొనుచున్నారు. ఎట్లనఁగా?

(1) లోకాయతికులు, వక్క యాకును సున్నమును జేర్చినచో నెఱుపురంగు పుట్టునట్లు పృథివ్యప్తేజోవాయువుల కూడికచేతఁ జైతన్యమను నొకధర్మము పుట్టును. ఆచైతన్యమునకుఁగల సుఖదుఃఖములే స్వర్గనరకములు. ఆనాలుగు భూతములు, విడిపోవునపుడు చైతన్యము నశించును. ఆత్మయను నొకటియు లేదనుచున్నారు. ఇదియే ప్రత్యక్షవాదుల సిద్ధాంతము.

(2) ఆర్హతులు, జగత్తు, స్యాద్వాదాదిభావముచే, నిత్యానిత్యముగను, భిన్నాభిన్నముగను, సత్యాసత్యముగను, నుండును. ఆత్మలు కర్మానుసారముగు శరీరములు ధరించునపుడు గజదేహమున గజప్రమాణముగను పిపీలికా దేహమునఁ బిపీలికా ప్రమాణముగను, మారుచుండును. సంసారము అనాదిమైనది. మలధారణాదులచేతను, ఆత్మజ్ఞానముచేతను జీవుఁడు ప్రకృతి వినిర్ముక్తుఁడై యూర్ధ్వగతి నొందుటయే మోక్షమనుచున్నారు. ఇదిజైనసిద్ధాంతము.

(3.) బౌద్ధమతమున, వైభాషికుఁడు, సౌత్రాంతికుఁడు, యోగాచారుఁడు, మాధ్యమికుఁడు, అనినాలుగుతెగలవారుగలరు, అందువైభాషికుఁడు, జగత్తుపరమాణు సంఘాతమై ప్రత్యక్ష సిద్ధమైయుండును. ఆజగద్విషయకమైన జ్ఞానమున్ను, క్షణికము, ఆత్మయనునదివేరేలేదు. దీనియందు క్షణికబుద్ధి మోక్షమని చెప్పుచున్నాఁడు, సౌత్రాంతికునకు నిదియేసిద్ధాంతమైననుజగత్తుఅను మానసిద్ధమనిచెప్పును. ఇదియేవిశేషము. యోగాచారుఁడు జ్ఞాతృజ్ఞేయములు రెండునుభ్రమము, జ్ఞానమేయున్నది. ఆజ్ఞానమున్ను క్షణికమనికనుఁగొనుటయే మోక్షమనిచెప్పును. మాధ్యమికుఁడు, ప్రమాణము, ప్రమేయము ప్రమాత, యనునివియున్నవని తెలిసికొనుటయే భ్రమము శూన్యముచేత శూన్యమని తెలిసికొనుట మోక్షమని చెప్పెను,

(4.) నైయాయికుఁడు, వైశేషికుడును, జగత్తునకు పాదానకారణము పరమాణువులు, అనుమాన ప్రమాణముచే నీశ్వరుని నిరూపించవలయును. అట్టియీశ్వరుఁడు నిమిత్తకారణము. సంసారమనాది, ఈశ్వరోపాసనచేత సుఖదుఃఖములు నశించుటయె మోక్షమని చెప్పిరి.

(5.) పాశుపతుఁడు పరమాణువులు జగత్తునకు పాదానకారణము. ఆగమసిద్ధేశ్వరుఁడు నిమిత్తకారణము. సంసారమనాది. ఆగమోక్తములగు కర్మలననుష్ఠించుటచేతఁ బశుపతి సారూప్యమును బొందుటయె మోక్షమని చెప్పెను.

(6.) సేశ్వరసాంఖ్యులు, నిరీశ్వరసాంఖ్యులు, పాతంజలి మతనిష్ఠులగు యోగులు, హిరణ్యగర్భమతనిష్ఠులగు యోగులును, ప్రకృతియే స్వతంత్రముగా జగత్కారణమగుననియు, ప్రకృతికిని యాత్మలకుఁగల యనాదిసంబంధము సంసారమనియు, ప్రకృతిపురుషవివేకము మోక్షమనియుఁ జెప్పిరి.

(7.) భాట్టప్రాభాకరమతానుసారులు జీవులు నిత్యులై యనేకులై, సర్వగతులై, యనాదికర్మచేత సంసారమునొందుచున్నారని జగత్తు ప్రవాహరూపముగా నిత్యమనిరి. కర్మమునందుఁ గల్గిన యపూర్వము, ఆత్మప్రాప్తి సాధనమగు మోక్షమునకుఁ గారణము. ఈశ్వరసద్భావము లేదనిచెప్పిరి.

(8.) మాయావాది. నిర్విశేషచిన్మాత్రమై ప్రత్యేకముగా జీవబ్రహ్మభేదమను సజాతీయభేదమును, అచిద్బ్రహ్మభేదమను విజాతీయభేదమును, బ్రహ్మమునకు గుణశక్త్యాదులగు ధర్మములకును గలభేదమను స్వగతభేదమును, ఈ మూడువిధములగు భేదములు లేక ముక్తముగ స్వయంప్రకాశమైనది బ్రహ్మము. "ఏకమేవాద్వితీయం బ్రహ్మ" యను శ్రుతి యీయర్థమును దెల్పుచున్నది. అట్టి బ్రహ్మము మాయామిశ్రమై భ్రమించుటయే సంసారము. మాయయనఁగా అవిద్య. ఈయవిద్య, ఆచ్ఛాదికావిద్యయనియు, విక్షేపికావిద్యయనియు, రెండువిధములనున్నది. ఆచ్ఛాదికావిద్య బ్రహ్మతిరోధానమునిచ్చుచున్నది. విక్షేపికావిద్య, కప్పఁబడిన బ్రహ్మకు దేవాదినానారూపములఁ గల్పించుచున్నది.

ు. తత్త్వమసీత్యాది, వాక్యములవలనఁ గలిగిన జ్ఞానముచేత నాభ్రమపోవుటయే మోక్షమని చెప్పెను.

(౯.) భాస్కరీయుఁడు, ఆబ్రహ్మకుపాధిసత్యమనియు, దేహేంద్రియాదికముగనున్న యీ యుపాధితో మిశ్రమమై భ్రమించుట సంసారమనియు, వర్ణాశ్రమధర్మోపేతమగు "తత్త్వమసీత్యాది వాక్యజన్యజ్ఞాన పూర్వకమైన యుపాసనాత్మకజ్ఞానముచేత నుపాధినశించుటయే మోక్షము. అనఁగా సవిద్యమౌ సాలగినుపాధినశించి ఘటముపోయినపిదప ఘటాకాశము మహాకాశములో నేకీభవించినట్లుబ్రహ్మతో నేకీభవించుటయని చెప్పెను. ఈభాస్కరీయుఁడుబ్రహ్మము నిర్విశేషమని చెప్పఁడు. బ్రహ్మము సగుణమనియే యంగీకరించెను.

(౧౦.) యాదవప్రకాశుఁడు, బ్రహ్మము సత్యమైన చిదచిదీశ్వరరూపముగాఁ బరిణమించుచున్నదనియు, బ్రహ్మముకంటెనభిన్నులగు చిదచిదీశ్వరులను భిన్నులని తెలిసికొనుట సంసారమనియు, జ్ఞానకర్మ సముచ్చయముచేత భేదజ్ఞానము పోవుట మోక్షమనియుఁ జెప్పెను. కర్మచేతఁ బ్రతిబంధకనివృత్తియు, జ్ఞానముచేత బ్రహ్మప్రాప్తియు గలుగునని యీ యాదవుని యభిప్రాయము. మరియు భాస్కరుని మతమందువలె యాదవుని మతమందును బ్రహ్మము సవిశేషమనియే తాత్పర్యము.

---

(11) ఏకాయనులు అనఁగా లక్ష్మీవిశిష్టుఁడుగాని నారాయణుఁడే ప్రాప్యమని చెప్పెద, నారాయణుఁడు మాత్రమే ప్రాప్యమని చెప్పుచు లక్ష్మీవిశిష్టుఁడు, బ్రహ్మ, శివుఁడును గల్పితత్వమునదని చెప్పుదు. బ్రహ్మ, జగత్పరిణామమని చెప్పుదు. వైదిక సిద్ధాంతమునకంటె నేకాయనుల సిద్ధాంతమునకు నింతియే భేదము.

ఇట్టి యన్యసిద్ధాంతములందు తత్త్వముల సంఖ్యాభేదము గలదు. ఇందు లోకాయతులు, బౌద్ధులు, జైనులు, నైయాయికులు, పాశుపతులు, సాంఖ్యులు, అను సిద్ధాంతములు వేదబాహ్యములనియు, భాస్కర ప్రభాకర, మాయావాద, భాస్కర, యాదవులు, ఏకాయనులు, అను వీరల సిద్ధాంతములు వేదానుసారములయ్యును, వేదార్థమును యథార్థముగ గ్రహింపనివి కావనియు, నందుచే "యా వేదబాహ్యాః స్మృతయో యాశ్చ కాశ్చ కుదృష్టయః సర్వాస్తా నిష్ఫలాః ప్రేత్య తమోనిష్ఠా హి తాః స్మృతాః" అని మనుస్మృతియందు, వేదబాహ్యములుగను కుదృష్టులు గనున్న స్మృతులు నిష్ఫలములని చెప్పినట్టివి సిద్ధాంతములు గావనియుఁ దెలియుచున్నది.

వైదికసిద్ధాంతమునందు తత్త్వములు మూఁడు. అవి యేవనఁగా? (1) చిత్తు (2) అచిత్తు (3) ఈశ్వరుఁడు. "భోక్తా భోగ్యం ప్రేరితారం" అను శ్రుతియిందులకుఁ బ్రమాణము. భోక్త యనగా జీవుఁడు, భోగ్యమనఁగా ప్రకృతి, ప్రేరిత యనఁగా

౧॥ శ్వే-అ-౧.

సిశ్వరుఁడనియర్థము. ప్రకారప్రకారులు, అనగా విశేషణవిశే
ష్యములు. ఈవిశేషణ విశేష్యములు, ఐక్యముచే నొకటియే
యని చెప్పఁదగియున్నను విమర్శించినయెడల స్వరూపభేద
ముచే ననేకములని చెప్పఁదగియున్నవి. (సర్వంఖల్విదం
బ్రహ్మ) ఇవియంతయు బ్రహ్మగదా! (ఏకమేవాద్వితీయం బ్ర
హ్మ) బ్రహ్మగాక రెండవది లేదు. అని బోధించుశ్రుతులు
అపృథక్సిద్ధ విశేషణముగనున్న ప్రపంచమును, విశేష్యమగు
బ్రహ్మతో సమానాధికరణమునఁ జేర్చి, అనఁగా నంతయు నొకటి
గాఁ జేర్చి యొకటియని చెప్పుచున్నవి. అట్లొకటిగాఁ జెప్పబ
డిన బ్రహ్మతత్త్వమును విచారించినయెడల జీవులయొక్కయు
ప్రకృతియొక్కయు స్వరూపములు భిన్నములుగాఁ గానవచ్చు
చున్నవి. ఇంతియేకాని జీవప్రకృతి విశిష్టమైన తత్త్వ మొకటియే.
ఇదియే బ్రహ్మము. ఇదియే యద్వైతమగు తత్త్వమని భావము.

అచిత్తత్త్వమనదగు ప్రకృతియు జ్ఞానశూన్యమై నిత్యమై విభువై, ఎల్లప్పుడు
ను పరిణామము నొందుచున్నదై, హేయముగఁ దెలిసికొనఁదగినదై
యున్నది. ఇట్టి యచిత్తునందు భోగ్యతాబుద్ధియొనర్చి
సంసారమును దృఢముగాఁ జేసికొనవలయునను తలంపుగలవాని
కిని సర్వేశ్వరుని నాశ్రయించవలసియున్నది. ఈప్రకృతి విడు
వఁదగినదియని యభిసంధిగలిగి దీనినొల్లనను తొలఁగించఁబ్రయ
త్నపడు వానికిని సర్వేశ్వరుని నాశ్రయించ వలసియున్నది.
౧ (సంసారబంధస్థితి మోక్షహేతుః) ఈశ్వరుఁడు సంసారబంధ

౧॥ శ్వే-ఉ-

మును గలిగించుచుండునను, సంసారబంధమును విడిపించుచుండునను గాని లభూతుఁడనియు; చెప్పియున్నది. [1] శ్రీకృష్ణుఁడు (దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా, మామేవ యే ప్రపద్యన్తే మాయామేతాం తరన్తి తే) ఈమాయ, అనఁగా విచిత్రసృష్టిచే యునది, ఇది క్రీడాప్రవృత్తుఁడనైన నాచే నిర్మింపఁబడినది, సత్త్వ రజస్తమోగుణ ప్రచురమైనది. దీనా సంబంధము మాయా దాట నశక్యముగానిది. అయినను నన్నే యెవరు శరణుచొచ్చినా రో వారు దీనిదాఁటఁగలరు. నేచేసినదే విష్ణులవారికిని వల నుపడదు. నాపాదములనే పట్టుకొని విడిపించుకొనవలయునని చెప్పి యున్నాఁడుగదా? దానినే [illegible] [2] ([illegible] [illegible] [illegible] అనిత్యమును [illegible] గట్టిముడి [illegible] టకును వలనుపడదు. ఇక నేను నిన్నుఁ [illegible] ముక్తదాని సిచేచెప్పము, అనిచెప్పియున్నాఁడుగదా! ఈవిషయమున్న, పిళ్ళై తిరువాయ్మొరిగైయర్ అనువారు, గిరిగాఁడను [illegible] వేటి నముడి, యెవరివలనను విప్పుటకు వలనుపడనిగానున్నది. ఇకసర్వశక్తి కర్మానుగుణముగా చేసినముడిని, దానిచే [illegible] యుంచి వానికాళ్ళుపట్టుకొని విప్పించుకొనవలయునుసుమా! అనిపాదించియున్నారు

చేతనుఁడు, నిత్యుఁడై, అణువై, జ్ఞానానందలక్షణుఁడై, జ్ఞానగుణకుఁడై, ఏకరూపుఁడై, భగవచ్ఛేష భూతుఁడై

౧॥ భ-గీ-౭-౧౪. ౨॥ ౨-౭-౩

యున్నాఁడు, ఇట్లున్న యాత్మయొక్క వైలక్షణ్యము ననుసంధించి ౧ (జరామరణమోక్షాయ) ముసలితనము చావు మొదలగునవి లేకుండుటకై, నన్నాశ్రయించుచున్నాఁడు, అనునట్లు ఆత్మానుభవమైనను గలిగినఁ జాలునను వానికిని, సర్వేశ్వరోపాసనయు అస్తి మనస్మృతియుఁ గావలసియున్నది. ఆత్మావలోకనమును విడిచి సర్వేశ్వరుని గుణానుభవముఁ జేయవలయునను నపేక్షగల వానికిని వానినే యుపాయముగాఁ బట్టవలసియున్నది. వీనిలో నొకటి దలిసికొన్నను ౨ (బ్రహ్మైయాంశ్ కేత్ర్వనోరువనయో నాస్కృమునర్వ) లక్ష్మీపతి నొక్కనినే, జ్ఞానము, చేరుననిసాధించినట్లు ఏదియును సర్వేశ్వరుని వశముఁ బర్యవసింపక నిలువదు. జ్ఞానమైతే క్రియాపుటినిఁ బట్టక నిలువదు.

భగవద్వ్యతిరిక్త విషయములఁ గుఱించి పుట్టు జ్ఞానమంతయు నజ్ఞానముతో సమానము ౩ (తద్జ్ఞానమజ్ఞానమతోన్య దుక్తం) దోషరహితము, శుద్ధము, నిత్యము నిర్మలమగు నావరబ్రహ్మము నెఱుఁగునదే జ్ఞానము. అట్లుగానిదియజ్ఞానము మఱియు ౪ (తత్కర్మ యన్నబంధాయ, సావిద్యాయావిముక్తయే। ఆయాసాయాపరం కర్మవిద్యాన్యాశిల్పనైపుణం) ఏది బంధమునకుఁ గాదో! అదియే కర్మ. ఏది మోక్షమునకు సాధనమో! అదియే విద్య. తక్కిన కర్మలు వృథాశ్రమజనకములు, తక్కిన విద్యలును శిల్పవిద్యలవంటివి. అని చెప్పినట్లు భగవద్విషయము వదలి నేర్చిన దంతయును చెప్పులు కుట్ట నేర్చిన దానితోఁ బోటిది.

౧॥ శ్వే-ద్వి-౬-౨౯. ౨॥ ౧-౨-౭ ౩॥ శ్వే-పు-ఉ-౨-౬-౭ ౪॥ వి౧-౧౯-౪౧.

[illegible] విచిత్రములగు [illegible]
లను తెలిసికొనవలెను [illegible]. [illegible] తె [illegible]
జక్కగ నెఱిగిన వారిలో [illegible] మూర్ఖ [illegible].

[illegible] [illegible] సంసారులయందును
లేరు. నిత్యసూరులయందును లేరు. [illegible] భవము [illegible]
తెలియదు, సంసారులును నెఱింగినవారు కారు. నిత్యులును
నెఱింగిన వారు కారు. [illegible] సాధనములనన్నింటి
[illegible] మేలుమనకు గలుగునని [illegible] ప్ర
వముకాదు గనుక శ్రీశఠకోపులును [illegible]
లియంగరు. [illegible] నున్న వారిని [illegible] సంసారమునందు
జూడక పోవుటచేత సంసారులు [illegible].
గములు పూర్ణ [illegible] తా
ను చూడక పోవుటచేత, [illegible] సమూర్ఖ [illegible]
ను నెఱిగిన వాఁడుగాఁడు, [illegible] గా
నున్నట్టి నిత్యసూరులయందును [illegible].

౧ ([illegible]) [illegible]
[illegible] యిడెను) మీవాసస్థానము [illegible]
తమా? భూమి [illegible]? యనునట్లు ఉభయవిభూతులయందును
నణఁగినవారుకారు. ౨ ([illegible]) [illegible]
శయనుని సేవించునారలు, నిత్యసూరులు [illegible]
అన్నవిధముగనున్నది [illegible]. భగవాను భవమునకు

౧॥౭-౬-౬౫. ౨॥౭-౬-౬౬.

గ... ము కా... న్న ... ... యనుభవించు వారివలె కాదు
గదా! భగవద్భాగవతులు ... నీకభుంబుగనున్న సంసారమం
దు... భవించువారు ... (... తో జగత్ప్రతింబిష్యుం సర్వ
... ... (... యిష్యంతి ... ... భాగవతోత్తమః
...) ... ... సకలజీవములయందు ... భగవత్త్వముగల
వారై, ... జగత్త్రయమునకు విష్ణువును పూజించు
ననుచున్న ... ... భాగవతులను భగవద్గురుని యొక్క ... బుద్ధితో.
చే... ... "... దేహి దేహాంతరాభావంగురః |
... ... | ... ప్రియుదర్శనం" అనువాదముల
... ... వచ్చినను అదితుణాభంగుర
... ... సర్వేశ్వరుడు ప్రాప్యుడు,
... ... యమును గ్రహించవ
లయు, ... గలుగను. ఈ భగవచ్ఛేషత్వము
... గలుగవచ్చును కాని, భాగవత శేషత్వము కలుగదను
... ... చెప్పబడి, ... దుగదా! ౩ (మనుష్యాణాం సహస్రే
షు కశ్చిద్యతతి సిద్ధయే | యతతామపిసిద్ధానాం | కశ్చిన్మాం
వేత్తి తత్త్వతః) ... మనుష్యులలో ... సిద్ధికై ప్రయత్న
... చున్నారు. అట్టి సిద్ధులలో ... యొకడు
యథార్థముగా ... ఎరుగుచున్నాడని, సర్వేశ్వరుడు తానె
యనుగ్రహించియున్నాడు.

౧॥వి-పు-౬-౧-౭౮. ౨॥భా-పు-౧౧-౧-౨.౨౯. ౩॥భ-గీ-౭-౩.

ఇట్లున్న సంసారములో ఆళ్వారులువచ్చి యవతరించు
ట, చేతనులొనర్చినట్టి సుకృతముయొక్క ఫలముగానున్నది.
౧ (తతో౽ఖిలజగత్పద్మ బోధాయాచ్యుతభానునా । దేవకీ
పూర్వసంధ్యాయా మావిర్భూతం మహాత్మనా) జగత్తను
తామరపుష్పము వికసించుటకై దేవకీదేవియనెడు తూర్పుస
న్ధ్యనఁగృష్ణుఁడను సూర్యుఁడుదయించెనని చెప్పినట్లుగానే
యాళ్వారులును వచ్చియవతరించిరి. సూర్యుఁడు బాహ్యాంధ
కారమును బోగొట్టును. ఈకృష్ణుఁడులోపలనున్న యంధకార
మునుబోగొట్టును. అట్టియాళ్వారులును ౨ (సోమనాథు
లకముద్దన్నెపోప్పిల్) గ్రామస్థులు, దేశస్థులు లోకములును లోమ
వలె భగవద్జ్ఞాన ప్రేమాంధులగునట్లుగను ౩ (మరద్గళి సుర
జుమ్వర్గై) చెట్లుగూడ మొత్తబడునట్లుగను, ౪ (పాటేతన్ఱుదు
శై శారఙ్ వర్త్తర్ వరపున్చడియాయుమ్) గ్రవిహంగములు,
సంగీతవిద్వాంసులు, భక్తులు, పాటనువినఁ గ్రాఁగునట్లుగనని
సాధించినవిధముగను, మఱియు ౫ (కేట్టారార్ వానవర్కళ్)
విన్నవారలు నిత్యసూరులనియు, ౬. (పణ్ణార్ పాడలిన్ కవికళ్
యానాయ్ తన్నైత్తాన్ పాడిత్తెన్నా వెన్నుమెన్నమ్మాన్)
నాస్వామియగుసర్వేశ్వరుఁడునాద్వారముగా స్వరపూర్ణములై
మనోహరములైనపాటలచే, తనను తానేస్తోత్రముగాఁ జేసు
కొనినాఁడని చెప్పినట్లుగా శ్రీశఠకోపుల వైభవము దేశమం

౧॥వి-పు-౫-౩-౨.　　౨॥౫-౭-౨.　　౩॥౫-౫-౯.
౪॥౫-౧౧.　　౫॥౯-౬-౧౧.　　౬॥౯-౭-౫.

దెల్ల వారికిని గాని చూపించగినదిగా నేర్పడినది. ౧ (హసితం భాషితం చైవ గతిర్యాయచ్చ చేష్టితం । తత్సర్వం ధర్మవీర్యేణ యథావత్సం ప్రపశ్యతి) నవ్వు, మాటలు, నడక, చేష్ట మొదలుగ రామ నకులు శ్రీ వాల్మీకి భగవానులు, చతుర్ముఖసంకల్పము గృహీత మగు తపోబలముచేతఁ బ్రత్యక్షముగఁ జూచినట్లు ఈయాళ్వా రులును, భగవత్కటాక్షముచేత భగవత్స్వరూపరూపగుణ విభూతులు నన్నియు ప్రత్యక్షముగ సేవించి యనుభవించినవా రైరి. ౨ (జ్ఞానీ త్వాత్మైవ మే మతం) ఐశ్వర్యమును, ఆత్మలాభ మును, ముక్తిదనైన నేకపురుషార్థమును నాశించువారలు నలుగురు, జ్ఞానియనువాఁడు నా కాత్మభూతుఁడని సర్వేశ్వరుఁడే, జ్ఞానులను గురించి చెప్పెను! జ్ఞానులలో శిరోగ్రేసరులు గానుండిరి. ౩ (బాల్యాత్ప్రభృతి సుస్నిగ్ధో లక్ష్మణో లక్ష్మివర్ధనః) చిన్నతనమునుండియు శ్రీరామసేవయందును కైంకర్యమందు ను మిక్కిలి ప్రీతిగలిగి శ్రీరాములవారి యయ్యలతోఁ బ్రక్క నడచినయట్టి గట్టిగానుండి నిలిచిన లక్ష్మణస్వామివ లెనే యాళ్వారులును పసితనమునుండియు ముందుగనే భగవద్గు ణకథానుభవముగలవారై యుండిరి. ౪ (అఱియాక్కాలత్తుళ్ళే యడిమైక్కణ్ణన్పువైత్త విష్ణు) పసియైనప్పుడే చిన్నతనమునందే శేషత్వమును [illegible] యనుగ్రహించి, యనినట్లుగ ౫ (ములైయోముగులు [illegible] [illegible] తిరువేంగడముడైయ [illegible]

కష్ట) [illegible] స్తనములను [illegible]
[illegible] లేదు. ఇట్టి బాల్యమునందే [illegible]
శ్రీవేంకటాద్రి యని చెప్పినసిద్ధముగను, మరియు [illegible]
[illegible] । [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
పోవును. [illegible]
[illegible]
[illegible]
[illegible] లేదుసుమా! [illegible]
[illegible] । [illegible] । [illegible]
[illegible] (స్వానుభవ నాకు) [illegible]

౧॥ రా-అ-౫౩-౩౧. ౨॥ ర-౯-౩౨. ౩॥ ౧౪-౨. ౪॥ ౦-అ-౫౩-౫

లోకమని చెప్పఁబడిన పరమపదమును, దేవత్వమును లోకై
శ్వర్యమును, నేనాశపడను. నిన్ను వదలియున్నప్పుడు భోగములన్ని
యుదుఃఖములే యని చెప్పిన లక్ష్మణస్వామివలెనే నమ్మాళ్వారు
లును, ౧ (తిరుమాలిమ్మగుడియ వియక్కైమూయాప్పెఱు విజ
లుఁగ మూర్త్తినోడు నల్వీడు పెఱినుం కోళ్వదెణ్ణుమో) ఐశ్వర్యము
తోఁగూడిన మంచిస్వభావమును, నిత్యమగు కైవల్యమును,
మూఁడులోకములతోఁగూడ పరమపదమును ఇచ్చినను నిన్ను
వినాగా వానిని గ్రహించుటకుఁ దలిసినవారికిష్టమగునా? అని
యు, ౨ (ఎమ్మాన్ పిట్టుప్పెఱుమనై శెప్పనే) ఎటువంటి మోక్ష
మును గుఱించియు నేను చెప్పను అనియు, ౩ (పావియేనై
ప్పలని కాట్టిప్పడుప్పయో) స్వల్పానందములగు ననేకవిష
యములఁజూపి వేసివైచి నన్నుఁజంపుదువా? అనియు, ఇతర
పురుషార్థముల యందసహ్యము దోఁచుస్వభావము గలవారై
యున్నారు. ౪ (అహంతావన్మహారాజస్య పితృత్వం నోపలక్ష
యే। భ్రాతా భర్తా చ బన్ధుశ్చ పితా చ మమ రాఘవః) నేను మహా
రాజగు దశరథునియందు తండ్రి యని లక్ష్యముపెట్టను. నాకు
అన్నయు యజమానుఁడును బంధువును తండ్రియు శ్రీరాముఁడే
యని లక్ష్మణస్వామి చెప్పినట్లు ఆళ్వారులును, ౫ (శేలేకణ్ణి
యరుమ్బెరుఞ్జెల్వమున్నక్కళు మేలాత్తాయ్ తన్దైయుమ్
అవరే) మీనాథులగు స్త్రీలును, మంచి యైశ్వర్యమును మంచి

౧॥ తిరు-వా-౨. ౨॥ ౧౯-౧. ౩॥ ౬౯-౯.
౪॥ రా-అ౫౮-౩౧. ౫॥ ౪౧-౮.

పుత్త్రులును, [illegible] తల్లిదండ్రులును, [illegible] నేయుని భగవద్దాస్యమునకు [illegible] యున్నారు. ౧ (అహం సర్వం కరిష్యామి జాగ్రతస్స్వపతశ్చ తే। భవాంస్తు సహ వైదేహ్యా గిరిసానుషు రంస్యతే) [illegible]! దేవర [illegible] చరియలయందు సీతాదేవితో [illegible] గాని, [illegible] నప్పుడుగాని, నిద్రించునప్పుడుగాని, నేను సకలవిధ కైంకర్యము లను చేయగలవాడను, [illegible] కైంకర్యము [illegible] లక్ష్మణస్వామి [illegible], ౨ ([illegible]) [illegible] మున్నవ్యక్తులు [illegible]) [illegible] క్షణమైనను తెలుపులేక సర్వదేశ సర్వకాల సర్వావస్థలయందును కైంకర్యము చేయువాడయినవాడు, [illegible] స్వభావముగలవాడయెను. ౩ ([illegible]) [illegible] గం విభూతించ [illegible]) [illegible] వమునగా చెల్పుము, [illegible], ౪ ([illegible]) మానోన్నాధిపః। శ్రీరాముడు [illegible] లేనియు, [illegible] స్వము ప్నంతవరకు ననుభవించుచున్నారు ౫ ([illegible]) నారాయణుడు। [illegible] అప్పుడు [illegible] త్తృప్తిగనియున్నారము. అనుసర [illegible] చున్నయూరరి మోహము [illegible] యున్నారు.

౧॥రా-యు-౩౧-౨౫. ౨॥౨౩-౧. ౩॥భ-గీ-౧౨.
౪॥రా-అ-౩. ౫॥౧౫-౪.

౧ (ధర్మాత్మా సత్యశౌచాది గుణానామాకర స్తథా। ఉపమానమశేషాణాం సాధూనాం యస్సదాభవత్) ధర్మాత్ముఁడును, సత్యశౌచాదిసుగుణములకాకరుఁడునునగు శ్రీప్రహ్లాదాళ్వానుఁడు లోకములోని సాధువులకెల్లరకును ఉపమానభూతుఁడైనట్లుగా వీరును నాకొక్క ప్రకారముగా నెల్లరకును ఉపమానభూములైయున్నారు.

౨ (అహమస్యావరో భ్రాతా గుణైర్దాస్యముపాగతః) నేను శ్రీరాములకు తమ్ముఁడను, అయినప్పటికిని రామకల్యాణగుణములకులోఁబడి దాసుఁడనైతిని, అని చెప్పిన లక్ష్మణస్వామివలె వీరును భగవద్గుణములకులోఁబడి, ౩ (ఉయర్వఱవుయర్నలముడై యవన్ తుయరఱు శుడరడితొళుదెళెన్ మననే) ఓమనసా! సర్వాతిశయమగు ఆనందముగల వానియొక్క పరమపవిత్రమగు పాదము సేవించి బ్రతుకుమా! యనిపాడించిరి.

ఇట్లు భగవత్స్వరూపరూపగుణవిభూతులను విశదముగ, విశదతరముగ, విశదతమముగ, ననుభవించుటచేఁగల్గినయానందము లోపలనిమడసందునఁ బ్రవాహమువలెఁ బైకిపొంగుచున్న యానందము వాగ్రూపములై యీ ప్రబంధములుగా బయలువెడలినది.

ఇట్లు ప్రయత్నముగానుద్గతములగు భక్తిభావము లీప్రబంధములుగా మారినవి, అని చెప్పునపుడు ఈప్రబంధములకు

౧॥వి-పు-౧-౧౫. ౨॥రా-కి-౪-౧౨. ౩॥౧-౧.

పాటలు (పద్యములు,) సంఖ్యయు, ఒకపద్యము నాలుగుపాద-
ములు గలిగియుండుటయు, పాదములు సమముగానుండుట-
యు, మొదలగు ప్రబంధములు కల్పించిన ఛందశ్శాస్త్రలక్ష-
ణము లెట్లు చేరియున్నవనఁగా? వాల్మీకి మహర్షి, శోకవేగము
చేతను "మానిషాద" యను శ్లోకము పలికియుండిన సమయమును
గూర్చి ఓయీ! నీవు శ్లోకమును పలికితివని చెప్పుచున్నమా-
టలు కొంత యోచింపఁగా శ్లోకముగనే యున్నవని మనస్సునఁ ఆ-
శ్చర్యమొందుచుండ బ్రహ్మప్రత్యక్షమై (మచ్ఛందా దేవ
తే బ్రహ్మన్ ప్రవృత్తేయం సరస్వతీ) ఓ వాల్మీకీ! నాసంకల్పము
చేతనే యీ వాక్యము బయలు వెడలినది. ఇక నీవు రామచరిత
ములన్నియు నీపద్యములలో రామాయణ మొనర్పుమని సెలవి-
చ్చెను. ఆ శ్లోకాదులలోని దోషములను ధనికవ్యాఖ్యాతలుగ
దేశస్థుడగుచు విమర్శకు బ్రహ్మాదులచే సుగ్రహముగా చేసి నిర్ణ
లక్షణ లక్షితమగు రామాయణమును వాల్మీకి మహర్షి రచించి యుం
చియుండఁగా, ఆ కాలాంతరమున కొక శ్లోకమైనా కలిగినట్టి మూ
లముగఁ గలిగిన యీ ప్రబంధములకు ప్రసిద్ధిఁ జెప్పిన కవిత్వలక్ష-
ణములు గలిగియుండుట వింతగాదుగదా!

ఇవి యేకోటిలోఁ జేరిన ప్రబంధములు! ప్రపంచపద్ధతి ఎ
ట్లు? వీనికిమూలము మీద? ఏదేని యొక దాని మూలమని చెప్పిన
యెడల, అదిమూలమని తెలిసికొను టెట్లు? ఈ గ్రంథము లెట్లు
ప్రమాణములు? వీనికిఁ బ్రతిపాద్యపదము? ఈ ప్రబంధములనర్థ్య

౧॥ రా-బా-౨-౧౫. ౨॥ రా-బా-౨-౩౦.

యన మొనర్చుట కధికారులెవరు? వీని ననుభవించువారెవరు? ఇవి యెందులకుగా రచింపబడినవి? అని కొందఱు పృచ్ఛన్నుల నడుగఁగా? ఇవిపురుషార్థ ప్రకాశకములగు ప్రబంధములలోఁ బ్రధాన ప్రబంధములు. భగవద్గుణానుభవముచేతఁ గలిగినసంతోషాతిశయము బలాత్కరింపఁగాఁ బుట్టబడినవి. భగవత్ప్రసాదలబ్ధమగు దివ్యదృష్టిమూలకముగఁ బుట్టినవనువిషయము స్వరవచన వ్యక్తులచేతనే తెలిసికొనవచ్చును. అనఁగానాళ్వారుల శ్రీసూక్తులచేతనే యెఱుఁగవచ్చుననిభావము. వేదార్థవేత్తలగు సర్వశిష్టులును పరిగ్రహించుటచేతను, సంసారమునందు సహ్యముదోఁచినవారికిఁ దెలిసికొనఁదగిన వేదార్థము శ్రీప్రబంధములయందుండుటచేతను, ఇవియుత్కృష్టతమములగు ప్రమాణములని తెలిసికొనవచ్చును. అందఱకును పరమప్రాప్యభూతుఁడగు శ్రియఃపతి, యీప్రబంధములకు ప్రతిపాద్యుఁడు. సంసారమందు రుచిపోయి సర్వేశ్వరుని పాదములయందు సకలవిధ కైంకర్యములను చేయవలయునని యాశగలవాఁడు వీనిఁజదువుటకధికారి. ముముక్షువులు, ముక్తులు, నిత్యులు, భగవంతుఁడనుగూడ శ్రీప్రబంధముల ననుభవింపఁదగినవారు, భగవత్కైంకర్యమనెడు నిరతిశయపురుషార్థము ఈవిధముగా నుండుననని తెలుపుటకుగాఁబుట్టిన ప్రబంధములు. అని బహుకాలము పెద్దల సేవఁజేసినవారు ప్రశ్నలకు సమాధానముచెప్పి పరిహరించిరి.

మఱియు, నిషిద్ధభాషయగుటచేతను, ఈప్రబంధములను వేదాధ్యయనమున కధికారములేని వారభ్యసించుటచేతను,

కలికాలములో, జ్ఞానమున కనుకూలములేని శూద్రవర్గములోఁ
బుట్టినవారొకరు రచించుటచేతను, ఇతరదేశములయందు వ్యా
ప్తిగలవిగాక, ఏకదేశమునం బఠించఁదగినవిగ నుండుటచేతను,
అవైదికులు పరిగ్రహించుటచేతను, శ్రుతిస్మృతివిరుద్ధమైన కా
మపురుషార్థమును అనేక ప్రదేశములయందును చెప్పుటచేతను,
శ్రుతిస్మృతులయందు పురుషార్థములుగాఁ జెప్పఁబడిన స్వర్గైశ్వర్య
కైవల్యములను త్రోసిపెట్టుటచేతను, ఈ గ్రంథములు ప్రమా
ణములుగావు. అని వైదికగోష్ఠియందభ్యాసములేని కొంత
మంది మందబుద్ధులు నచ్చిపూర్వపక్షమొనర్పఁగా,

పూర్వము కైశికుఁడు మొదలగు కొంతమంది బ్రాహ్మ
ణులు, ఇతరభాషలతోఁ బాడుచుండగా నాదేశపురాజువిని
మీరు బ్రాహ్మణులు సంస్కృతమునఁదక్క యితరభాషల
యందు గానమొనర్పరాదు. ఇట్టితప్పుచేయుటచే నాదేశమం
దుమీరుండరాదని వెళ్లఁగొట్టెను. ఆవిషయమై యమధర్మ
రాజు, రాజుతో నిట్లు మందలించినట్లుగా మాత్స్యపురాణము
నందుఁ జెప్పబడియున్నది. ఎట్లన? (హరికీర్తిం వినైవాన్యద్బ్రా
హ్మణేన నరోత్తమః భాషాగానం నగాతవ్యం తస్మాత్పాపం త్వ
యాకృతం) ఓరాజా! బ్రాహ్మణుఁడైనను భగవన్నామసం
కీర్తనమే భాషయందైనను జేయునచ్చును. భగవద్విషయము
గానియెడల నితరభాషలలో బ్రాహ్మణుఁడు పాడరాదు.
ఈమర్మమెఱుంగక బ్రాహ్మణుని శిక్షించితివిగాన, నీవుపాప
మొనర్చినవాఁడవని చెప్పెను. అందుచే భగవద్విషయమైన

యెడల నిషిద్ధభాషయను దోషముపోయినది యనిసమాధా
నము చెప్పిరి. అట్లుగాక భాషయే ముఖ్యమను పక్షమున, సం
స్కృతమున వ్రాయఁబడిన బాహ్యశాస్త్రములుగూడ నుపా
దేయములు గావలసివచ్చును. మఱియు నాళ్వారులు మహా
కృపచేత వేదాధికారములేని స్త్రీ శూద్రులు సైతముజ్జీవించు
టకై వేదార్థమును నిబంధించి ద్రావిడభాషగాఁగృపఁజేసిరి.
భగవంతుఁడనేకావతారములనెత్తి ప్రయత్నముగానీ నమ్మా
ళ్వారులను తన కటాక్షమునకుఁ బాత్రులుగాఁజేసికొనెను.
ఇట్లు నిరంతర భగవత్కటాక్ష పాత్రులై, తత్త్వహితముల
యందు నిపుణులై, ఆతత్త్వహితముల నుపదేశించుటకును
బూనినవారై, విదురశబర్యాదులకన్న విలక్షణులైన యాళ్వా
రులీ ప్రబంధముల నాదరించుటచేతజాతిదోషములేదు. మఱియు
నీగ్రంథములు ప్రాదేశికములుగా నున్నను, ఈ ద్రావిడభాషా
వ్యాప్తిగల దేశమంతటను శిష్టులచే తపరిగ్రహింపబడినవియై
ఇతర దేశములయందుఁ బుట్టినవిలక్షణులు ఈ ప్రబంధవైలక్ష
ణ్యమునువిని దీనినభ్యసించుట కాశపడి, ఈ భాషావ్యాప్తిగల
దేశమందుఁ బుట్టకపోతిమేయనుకొనునట్లభిరుచి పుట్టించు
చున్నవి. అనఁగా నాళ్వారులు వేదార్థమును సకల స్త్రీ శూ
ద్రులకును వ్యక్తముగాఁ జేయఁదలచినను తామవతరించిన
దేశమందలి భాషలో వెల్లడించిరి. గొప్పవిషయమే భాషయం
దైన ననుభవించవలయునని భావము.

ఈ ప్రబంధముల భాగ్యతనుజూచి వేదార్థజ్ఞానమునకు సౌభాగ్యదశ వీనివలననే పరిగ్రహించుట ప్రత్యక్షాపేక్షితమై యున్నది.

ఉపనిషత్తులయందు, వేదనమని, ఉపాసనమని చెప్పఁబడిన భక్తియే ఈ ప్రబంధములయందు కామముగాఁ జెప్పఁబడినది. కామమనగా? ఆశ, అనగా భక్తి. ఇది భగవత్కామము. ఇతరకామము గూడనిదిగాని, భగవత్కామము శ్రేష్ఠము గదా! ఐశ్వర్య కైవల్యములు, అస్థిరములు నల్పములునగా నెంచుటచేత వానిదూషించి, నిరవధికమగు భగవత్ప్రాప్తి రూపపురుషార్థమును గౌరవించిరి. ఈ ప్రబంధములందుఁ బ్రతిపాద్య విషయము భగవంతుని మాహాత్మ్యము. ఈ ప్రబంధములు సర్వేశ్వరుని సుస్పష్టముగ నిరూపించుచున్నవి. మఱియు భక్తిని గలిగించుచున్నవి. కలిగినభక్తిని వృద్ధిపఱచుచున్నవి. వినునపుడుగాని, పాడునపుడుగాని, తత్క్షణమే నిరతిశయప్రీతినిఁ గలిగించుచున్నవి. వీనియందుఁ బ్రతిపాదింపఁబడునర్థములకు వేదము సాక్షిగనున్నది. బ్రహ్మకారణవాదము ప్రతిపాదింపఁబడియున్నది. మఱియు నివిబ్రహ్మజ్ఞానమువలన మోక్షమని చెప్పుచున్నవి. కావునఁ బురుషార్థ విషయములగు ప్రబంధము లన్నిటికంటె నీ ప్రబంధములు దృఢతర ప్రమాణములని వైదికగోష్ఠియందభియుక్తులగు పెద్దలుపైఁ జెప్పిన దోషములఁ బరిహరించిరి.

భగవత్ప్రసాదముచేత వానిననుభవించి పరిపూర్ణులై యున్నవీరికి, భగవంతుని నెడబాయుటయు, ఆయెడబాయుటచే బాధపడువానిఁ బిలుచుటయు నెట్లుజరుగుననగా?

ఒక్కొక్కగుణమునను భవించఁగా అనుభవించిన గుణములయందలి ప్రేమాతిశయము క్షుద్రవిషయముల యందు వైరాగ్యమును బుట్టించి, యితరములగు భగవద్గుణములయం దాశబుట్టించును. ౧ (పరమాత్మని యోరక్తః। విరక్తో పరమాత్మని) భగవ తునియందాశగలవాఁడు భగవది తరమునందా శలేనివాఁడు అనియు, ౨ (మాశిగ్గాన్మనత్తుప్పుగున్దాయ్ ఓశీక్కెవిట్టు) సర్వేశ్వరుని విషయమై మనస్సుతిరిగినతోడనే మగువలను చేవదలి, అనియు చెప్పినట్లు, అనఁగా భగవద్గుణానుభవము భోగ్యములగు స్త్రీలయందుఁగూడ విరక్తినిఁబుట్టించును. భగవన్మహిమముప్పత్తిగాఁగా నొక్కొక్కగుణమును క్రమముగాననుభవించవచ్చునని మనస్సునిలువదు. ఎప్పుడాశమించినదో! అప్పుడాశపడినపదార్థముదొరకకపోవుటచేతనున్న భగవదనుభవవిరోధియైన ప్రకృతిసంబంధముస్మరణకువచ్చి, దెబ్బమీఁద దెబ్బదగిలినట్లు, ధనముపోయినవానికి లి హెచ్చినట్లు ఈ శతకోపులకు కష్టములపైఁగష్టములుదోఁచి, భగవద్విషయమునఁదామనుభవించిన యంశమును వదలి వీరు ౩ (ఎన్నాళ్ యానున్నై యినివన్దుకూడువనే) ఇక నేనెప్పుడునిన్నుఁజేరఁగలను? అనియు, ౪ (పల

౧॥ బా-స౯-౭. ౨॥ మూస్తాంతివుద్దాది-౧౪. ౩॥ ౨-౨-౧. ౪॥ ౫౯-౯.

నీకిట్టిప్పుడు వచ్చెనో? సంసారవిషయముల నీకు ముఖము చూపి పం
పెదవా? ౧ (పోన్దేన్ పుణ్ణియనే) నన్ను పూర్ణముగ గైకొంటి
వి. అనియు, ౨ (కూవికొళ్ళుంకాలమ్ ఇన్నమ్ కుఱుగాదో)
నన్ను బిలుచుకొను కాలమింకను సమీపించలేదా? అనియు
ప్రలాపించుచుందురు. దానిననుభవించుటకు మొదలిడినప్పుడు
౩ (అడియేనుళ్ళాన్ ఉడమ్బుళ్ళాన్) శేషభూతుఁడనగు నేను
మొట్టమొదట నిన్ను బొందితిని అనియు, ౪ (పరుగికళి
త్తేనే) నిండుగ ననుభవించి నిరతిశయానంద మొందితిని, అని
యు, ౫ (ఉణ్డుకళిత్తేఱ్కుమ్బరుమ్బెన్ కరుత్తే) నిత్యానుభవముచే
నానందించునాకు లోకాంతరానుభవమున కేమి కొదువ? అని
యు, ౬ (తొణ్డరోర్ క్కరుళ్ సోదిత్ తొగుదిపోవిన్నూ తోరాం)
భాగవతులారా! యెల్లరు రండి సేవించి సేవించి సంతోషకోలాహ
లమొనర్చెదము అనియు, ౭ (ఎమర్ కెళ్ మేలెత్తుమిడియాన్)
నావారలు ఇరువదియొక్క జన్మలకును కేశవదాసులైనారు.
(మాశత్తిరుత్తు పిఱప్పువమ్మొళ్ళేయుమ్ వాళ్వు వాదే ఇక్కన్నవా) ఈను
పోసంపదను బొందినమున శ్రీవైష్ణవ శ్రీ అభివృద్ధిగొందుచున్న
ది. అనియు, తాముతమ సంబంధసంబంధులు గూడ సంతోషిం
తురు. ఇట్లు సమస్తకల్యాణగుణాకరుఁడగు సర్వేశ్వరుని విష
యములో నిరతిశయభక్తిగలవారలై తత్సంశ్లేషసుఖము
తద్విశ్లేషదుఃఖముగాఁగలవారలై వాఁడుతప్ప వేఱువిషయము

౧॥౪ ౧-౫. ౨॥౪ ౯-౯. ౩॥౧౩-౭. ౪॥౩-౯. ౫॥౯౬-౬.
౬॥౪౨-౨. ౯॥౧౬-౧.

తెలియకుండుటచేత, భగవదనుభవసుఖమతిశయించినపుడు, ఇతరపదార్థములన్నియు తమవలెనే భగవంతునిఁబొంది సుఖించుచున్నవిగను, విశ్లేషమనునది యొకటియున్నదనికూడ నెఱుగక లోకయాత్రతోఁగూడ మఱచియు, విశ్లేషవ్యసనమతిశయించినపుడు సంశ్లేషరసమున్నదనియు నెఱుగక యితర పదార్థములన్నియు తమవలెనే భగవంతునెడఁబాసి బాధపడుచున్నవిగాఁదలఁచి ౧ (నీయుమ్ తిరుమాలాల్ నెఞ్జమ్ కోట్పట్టాయే) ఓనారపక్షీ! నీవునుఁబ్రవాదు శరీరముఁతెయుఁబెల్లఁబారినది, నావలె నీవును శ్రియఃపతివలన నపహరింపఁబడితివా? అనఁగా శ్రియఃపతి నీమనస్సును గూడ నపహరించెనా? యనుచునిట్టివాక్యములచే ఆళ్వార్లు మొదలగువారు కీర్తించి తాము దుఃఖించెదరు. వీరికిని ప్రియాప్రియములు ఒకపర్యాయము ముగిసిపోక మరల మరలఁ గలిగియుండుటబట్టి చింతయంతియను గోపికయొక్క స్థితి వీరికి సత్యముగా సంఘటించుటచే వీరిని దీర్ఘచింతయంతి యని మనవాళమామునులు వాదించుచుండిరి.

చేతనునకు స్త్రీ అన్నపానాదులే ధారకపోషకభోగ్యములుగానుండ, వీరిని భగవద్గుణైకధారకులని చెప్పుటెట్లు? అని సత్యమే, శ్రీఅయోధ్యానగరమునందును, కోసలదేశమందునున్న స్థావరజంగమములన్నియు రామగుణైకధారకములుగానున్న విధముదలఁచుకొని యట్లే వీరునునని తెలియఁగునది.

౧॥౧౧-౧ చింతయంతీవృత్తాంతముఁ "తచ్చిత్త విమలాహ్లాదక్షీణపుణ్యచయా తదా। తదప్రాప్తిమహాదుఃఖవిలీనాశేషపాతకా" వి-పు-౫-౧౩.

ఇట్లున్న వీరికి భగవంతునితోడి సంశ్లేషమనఁగా; ప్రత్యక్ష సమానాకారజ్ఞాన సాక్షాత్కారము. అనఁగా, కనులతోఁజూచినట్లు మనస్సులోననుభవించుట. విశ్లేషమనఁగా, మానసికమాత్రమేగాక, బాహ్యసంశ్లేషముగూడఁ గలుగవలయునని కోరి, అది లభించనందున, మానసానుభవమునకుఁ గలిగిన కలఁక. అనఁగా తానుమనస్సులో ననుభవించినదంతయు, బాహ్యములగు శ్రోత్రాదీంద్రియములచే నాలింగనాదిసుఖముల ననుభవింపవలయునని ప్రయత్నించుటయు నది లభించనందున మనస్సునకు చింతగలుగుటయు, నని భావము.

సర్వజ్ఞుఁడు సర్వశక్తి సర్వనియంత నిరవధికకృపావంతుఁడు నగు సర్వేశ్వరుఁడు, వీరికి, యీయనుభవమును సంపూర్ణముగా జరుగనియ్యక, యీ యనుభవమును విచ్ఛేదించుటకు ప్రయోజనమేమనఁగా? అయోధ్యయందును, రాసక్రీడయందును గలిగించిన యెడబాటువలె, వీరు భగవద్గుణములను కమించి కమించి, (ఆర్చుకొని యార్చుకొని) యనుభవించుటయును, భగవదనుభవమునందు వెంటవెంటమిక్కుటమగు నాశపుట్టుటయు నిందులకే యెడబాటుగలిగించెను.

భగవద్విషయములోఁ గలిగిన యాశముదిరి యుబ్బుచు వచ్చినట్లనుభవించుటకనుకూలమేర్పడనందున వీరికి శోకస్వాపహారములు పుట్టును. ఇట్టి సంయోగవియోగములచేత నాళ్వారులకుఁ గలిగినదశ, అన్యాపదేశపుపలుకులను బలికించును.

ఈ ప్రబంధములయందుఁ గొన్ని సూక్తులు ప్రాప్యుఁడగు సర్వేశ్వరుని యొక్క స్వరూప ప్రతిపాదన పరములుగానున్నవి. కొన్ని ప్రాప్తయగు ప్రత్యగాత్మవిషయములై యున్నవి. కొన్ని భగవంతునిఁ బొందుటకుపాయమును జెప్పుచున్నవి. కొన్ని ఫలమును జెప్పుచున్నవి. కొన్ని భగవత్ప్రాప్తి విరోధినిఁ జెప్పుచున్నవి. తక్కినవి, వీనికి నుపపాదకములుగానున్నవి, స్వస్వరూపము, పరస్వరూపము, ఉపాయస్వరూపము, ఉపేయస్వరూపము, విరోధిస్వరూపము, అనునీ యైదర్థములలో నుద్దేశ్యమైనది యుపేయము. (ఫలము) ఆ ఫలమునకుఁగానే తక్కిన నాలుగర్థములును జెప్పవలసివచ్చినవి.

ఈనమ్మాళ్వార్లు తమ ప్రబంధములలోఁ బ్రథమ ప్రబంధమగు తిరువిరుత్తమునందు భగవదనుభవవిరోధియగు సంసారముయొక్క సంబంధమును కోసివేయవలయునని పెరుమాళ్లను ప్రార్థించుచున్నారు.

రెండవ ప్రబంధమగు తిరువాశిరియమునందు, నివృత్తసంసారులకు భోగ్యమైన తనదివ్యమంగళవిగ్రహము యొక్క సౌందర్యమును, నానావర్ణ పుష్పహారము నెత్తి చూపినట్లుగా భగవంతుఁడు భోగ్యముగా సేవింపఁజేయఁబూర్ణముగఁ బెరుమాళ్లను సేవించి యనుభవించినారు. మూడవ ప్రబంధమగు తిరువన్దాదియందు నిరతిశయభోగ్యుఁడైన భగవంతుని ననుభవించుటయు, ఆయనుభవమునకుఁదగినట్లాశ గలుగుటయు,

ఆయాకాలములకుఁ దగినట్లు సంకీర్తన మొనరించి, మనస్సులోఁ దలంచి, ధరించుచున్నారు.

నాల్గవప్రబంధమగు సిరియతిరుమడలునందు, సర్వేశ్వరుఁడు వీరికొక్క-యాకాలమునకుఁదగినట్లుగా శ్రియఃపతియై సమస్తకల్యాణాత్మకుఁడై తనకుఁదగినదివ్యమంగళవిగ్రహమునుగల వాఁడై, దివ్యభూషణభూషితుఁడై శంఖచక్రాదిదివ్యాయుధములనుధరించినవాఁడై, పరమపదమునందు, ఆనందమయమైనదివ్య స్థానరత్న మంటపములో నగ్రమహిషియగు శ్రీదేవియు, భూమినీళలు మొదలగు మహిషీవర్గముతోఁ గూడ, దివ్య సింహాసనమునందు, సమస్తలోకములకు సామ్రాజ్యాధిపత్యముగ వేంచేసియుండి, భయము లేనిచోటఁగూడ భయశంక గలిగించుప్రేమగలవారగు నిత్యసూరులచేత ననవరతము పరిచర్యనొందుపాదపద్మములుగలవాఁడై, ఇట్లుండఁగా, తనసంకల్పమునకు లోఁబడినస్వరూపస్థితి ప్రవృత్తినివృత్తులుగల చేతనాచేతనము లన్నియు తనకు శరీరముగ నుండుటచే స్వేతరసమస్తమును శేష ముగాఁగలవాఁడై, చేతనాచేతనము లన్నిటియందు వ్యాపించి యు, ఆచేతనాచేతనములయందలి దోషములస్పర్శయు లేని వాఁడై నారాయణాదినామములు వాచకములు గాఁగలవాఁడై మఱియు, ౧ (ఉళన్ శుడర్మిగు శురుదియుళ్) వేదాంతములగు శ్రుతులయందుఁ బ్రతిపాదింపఁబడువాఁడు అనిపాడినట్లు ఉపనిషత్ప్రసిద్ధుఁడై, ఇట్లువిసజాతీయుఁడుగాఁ దానుండియు, ఆశ్రితవా

౧॥౧-౬.

త్సల్యముచేత, దేవతలు మనుష్యులు మొదలగువారితో సజా
తీయుఁడుగావచ్చి తనపరమకృపచేత నవతారముల నొనర్చు
స్వభావముగలవాఁడై, తనయవతారములయందును నుపయో
గపడని (అనుభవించఁజాలని) గర్భనిర్భాగ్యులకును, తప్పిపో
కుండ, సర్వాపరాధముల సహించువాఁడై, పత్రపుష్పాదులచే
త సులభముగనారాధింపఁబడువాఁడై, ఆశ్రితులకు మిక్కిలి
పరతంత్రుఁడై, ఆయాశ్రితులయిష్టానుసారముగ భోజనశయ
నాద్యుపచారములుగలవాఁడై, సమస్తకల్యాణగుణపరిపూర్ణుఁ
డగు తానే, యాశ్రితులకు సులభుఁడగుటకుఁగా కోవెలలయం
దువచ్చివేంచేసియు, ఇట్లున్నటువంటి తనసర్వేశ్వరత్వమునకు,
ఆశ్రితానుగ్రహమునకు నేకాంతములగు పద్ధతులతోటి పరి
పూర్ణుఁడై, తనను, సర్వస్వదానమొనర్చినట్లు నిర్హేతుకముగా
సేవింపఁజేయఁగా, తాము, (నమ్మాళ్వారులు) పూర్ణముగ
సేవించి యనుభవించి, తమప్రకృతి సంబంధమను ప్రతిబంధక
మునశించగా, తాముపెరుమాళ్లను పూర్ణముగననుభవించి
ముగింపుచేసినారు. ఇక చెప్పవలసిన విషయములనన్నిఁటియు
నాయాతిరువాయి మొళులలోఁ జెప్పునప్పుడు గమనించ
వలయును.

మొదటి తిరువాయిమొళిలోఁ జెప్పినవిషయమేమ
నఁగా? నానారత్నపరిపూర్ణమై యపరిచ్ఛేద్యమైన సముద్రము
ను మొదలు నడుమాయముగాఁజూచినట్లు, స్వరూపరూపగుణ

విభూతులతోఁ బరిపూర్ణుఁడై సకలవిధములచేతను సర్వాధికుఁ
డై, సర్వేశ్వరుఁడై, శ్రియఃపతియై, ఇతిహాసపురాణములును,
సుదృఢప్రమాణములు నగు, శ్రుతులచేతఁ బ్రతిపాదింపఁబడు
వాఁడగు భగవంతుని బాహ్యకుదృష్టుల వాదములచేఁ జలింపఁ
బడకుండునట్లు, నాయనుగ్రహముచేత ప్రత్యక్షముగ సేవించి,
యనుభవించి, అట్లనుభవించుటచేఁ గలిగిన ప్రీతి, నామనస్సులో
నిమడనివిధమున, తాననుభవించినట్లుగ నీయుభయవిభూతివి
శిష్టుఁడగు భగవంతునిగూర్చి చెప్పి, శ్రీమన్నారాయణుని
శ్రీపాదములయందు కైంకర్యమొనరించి [illegible]! యని
తమ మనస్సు నుద్దేశించి నొడువుచున్నారు.

ఒకఁడు, సముద్రమును సముద్రాకారముగాఁ జూచి పిదప.
నాసముద్రమునందలి మత్స్యములు రత్నములు మొదలగువా
నిని ప్రత్యేకముగా గ్రహించునట్లుగా, ఈయాళ్వారులును,
మొదటితిరువాయిమొళిలో సామాన్యముగ ననుభవిం
చిన భగవంతునియొక్క గుణములను ప్రత్యేకించి యొక్కొక్క
విధముగ ననుభవించిరి. ఆయనుభవమే రెండవతిరువాయి
మొళి మొదలు వేయి తిరువాయిమొళులుగ నేర్పడినవి.
వీరొక్కరు మాత్రమే యిట్లు చేయలేదు. భారతరామాయణా
దులరచించిన వ్యాసాదులుగూడా, తమప్రబంధములను సం
క్షేపవిస్తరములుగా రచించిరి.

పరస్వరూపము, అఖిలహేయప్రత్యనీకత్వముచేతను
కల్యాణగుణైకతానత్వముచేతను తనకంటె నితరములగువస్తు

వస్తువులకన్న విలక్షణమైనదియై విభుత్వముగలది యగుట వలన ఈ ప్రదేశమందు మాత్రమున్నదని చెప్పుటకువలను పడనదియై, నిత్యమగుటవలన ఈకాలమందు మాత్రమున్న దనుటకు వలనుపడనదియై, సర్వము తనకు ప్రకారము (విశేషణము) గానుండుటవలన తాను ప్రకారి (విశేష్యము) యై తాను తప్ప తనవంటిది మఱియొకటి లేకుండుటచే, వస్తుపరిచ్ఛేదరహితమై అనఁగా తాను వ్యాపించనివస్తువు మఱియొకటియున్న దనుమాటయే లేనిదియై; జ్ఞానానందమయమై జ్ఞానము, బలము ఐశ్వర్యము, శీలము, మొదలగు సమస్తకళ్యాణగుణగణములకు సముద్రమై శ్రియఃపతిత్వముగలదియై యున్నది. మఱియు స్వేచ్ఛచే సమస్తమును వ్యాపించునపుడు అప్రాకృతమై శుద్ధసత్వమయమై, స్వాసాధారణమై అనగా ఇటువంటి విగ్రహము మరియొకరికున్నదన్న స్థితి లేనిదియై, పుష్పహాసనుకుమారమై పుణ్యగంధముచేత పరిమళింపఁబడిన సమస్తదిగంతరాళములుగలదియై, ఎల్లరకు నాధారమైయున్న దివ్యమంగళవిగ్రహమునందు వ్యాపించినవిధముగా నంతయు వ్యాపించి, ధరించి, నియమించి ఈ ప్రకారము సర్వవిధములచేతను రక్షకమైనదియై శేషియైయుండును.

ప్రకృతి స్వరూపము, మహదాది వికారములుగలదియై, నిత్యమై, సత్వరజస్తమస్సులనెడు మూఁడుగుణములుగలదియై, తెలుపు, ఎరుపు, నలుపు, వర్ణములుగలదియై అనేకప్రజలను బుట్టించునదియై, సర్వేశ్వరునకు శరీరముగా శేషమై

చేతనులు దేవమనుష్యాది శరీరములనపేక్షించి యెనక్కిపోవకాత్మ కుందగినట్లుగా భగవత్సంకల్పముచేత నిరుసదినాలుగు తత్త్వములుగ మారుటకుందగినదియై, భగవంతున క్రీడోపకరణమైయుండును.

ఆత్మస్వరూపము అణుపరిమాణమై, చేతనద్రవ్యమై, జ్ఞాతయై, జ్ఞానానందగుణములుగలదియై, నిత్యముగుటచేత కాలపరిచ్ఛేదములేనిదియై, జ్ఞానద్రవ్యమగుటచేత, వస్తుపరిచ్ఛేదరహితమై, సర్వేశ్వరునినుండి విడదీయుటకును విడదీయవచ్చునని చెప్పుటకును వలనుపడనట్లు శేషమైనదియై, పరునకు లోబడి యుండుటయే ముఖ్యస్వభావముగాగలదియై భగవంతునకు మిక్కిలి పరతంత్రమునునై యుండును. ఈశ్వరుఁడు, ప్రకృతి, ఆత్మ, అను నీమూడు తత్త్వములు నెఱింగినవారిలో మొదటి వారీనమ్మాళ్వారులు.

ఈ యాళ్వారులు తిరువాయిమొఴియను ప్రబంధము వలనఁ బ్రతిపాదించి తెల్పినయర్థమేమనగా? మొదటి తిరువాయిమొఴిలో ౧ (ఉయర్వఱవుయర్నలముడైయవన్) నిరతిశయానందముగలవాఁడు, అని మొదలుపెట్టి ౨ (ఉణర్ముఴునలం మిళనరైయిలన్) అంతయు జ్ఞానానందమయముగనున్నవాఁడు, తనకుసమానుఁడు అధికుఁడునులేనివాఁడు, ౩ (నిలనిడై విశుమ్బిడై యురువినన్ అరువినన్) భూమియందును, ఊర్ధ్వలోకములయందును, రూపముగలయచిత్తును, రూపములేనియ చిత్తును

౧॥౧-౧. ౨॥౧-౨. ౩॥౧-౩.

గలవాఁడు, ౧ (అనువైయాయినై యాయ్ నిన్ఱవర్) అగా
మికాతీతవస్తువులుగా నున్నవాఁడు. అని యిట్లు చెప్పుకొనుచు
బోయి, ౨ (కరవిశుమ్బెరివళినీర్నిల మిసై మిశై వరనవిల్ తిఱ
ల్వలియళిప్పొళిర్నాయ్ నిన్ఱవర్) ఆకాశము, అగ్ని, వాయు
వు, భూమి, అనునీభూతములపై నుండి, యీ భూతములకు
స్వభావముగు, దాహకత్వము, బలము, చల్లదనము, ధారక
త్వము, అను గుణములతోటిగుణితోటి భేదములేక యున్న
పరాత్పరుఁడు అని ముగింపుచేయుటచేత, నారాయణుఁడే పర
తత్త్వమని నిర్ణయించుటకై నారాయణశబ్దార్థమునే ప్రతి
పాదించిరి.

నారాయణశబ్దమునకర్థము సర్వాధికత్వము, సమస్త
కల్యాణగుణాత్మకుఁడై యుండుట, ఉభయవిభూతులకు నాథుఁ
డై యుండుట యేగదా! ౧ (దేవన్ అనుతిరువాయిమొళియు,
ఈశ్వరుఁడు, అనుతిరువాయిమొళియును, ఈ యర్థపరయును
తిరువాయిమొళియొక్క వివరములేగదా! ఈ యర్థమునకు
వాచకమైన తిరునామమునే (వణ్బుకళ్ నారణన్) సుందరగుణ
ములుగల నారాయణుఁడు, అనిసాధించినారు. వ్యాపకాంతర
ములగు వాసుదేవవిష్ణుశబ్దములయందుగూడ నీయర్థముతోఁచ
వచ్చును. అయినను ఈయర్థమునారాయణ శబ్దమునందే పూ
ర్ణముగనున్నదని తమయభిప్రాయము వెల్లడించుటకై ౩ (శెల్వ
నారణన్) సంపత్కరుఁడగు నారాయణుఁడు (తిరునారణన్) లక్ష్మీ

౧॥౧-౪. ౨॥౧-౧౧. ౩॥౧౧-౫. ౪॥౩౧-౧.

నారాయణుఁడు ౧ (నారణన్ మువ్వులు వేర్ఱులకుమ్-నాతన్) మూ
డులోకములకు ప్రభువునారాయణుఁడు ౨ (కారాయిన కాళ్ఞ
న్మేనియ నారాయణన్) కాలమేఘమువంటి దివ్యమంగళవిగ్ర
హముగల నారాయణుఁడు ౩ (తిర్మన్నారణన్) [illegible]
నామము నారాయణశబ్దమే. అని నారాయణశబ్దమునే యనుసం
దరించుకొనిపోవుచు, ౪ (వాళ్ఱ్ పుకళ్ఱ్ నారణన్) అనంతానవ
ములగు గుణములుగలనారాయణుఁడు, అని [illegible]
మున జెప్పునపుడుగూడ నీనారాయణశబ్దమునే యనుసంధానిం
చు గ్రంథమును సమాప్తిచేసిరి. అందుచేత నిది ముఖ్యా
మమని నిర్బంధముగసాధించిరి.

మఱియు, ౫ (మలర్ మకళ్ విరుమ్బు [illegible]
కళ్) పుష్పపుత్రికయగు లక్ష్మీదేవియాదరించువాఁడని అని
మొదలుపెట్టి, ౬ (తిరువుడై యడిగళ్) శ్రీమంతుఁడగువాఁడని
అనియు, ౭ (మైయకణ్ణాళ్ మలర్మేల్ [illegible] వాళుమ్ మార్బి
నన్) కాటుకకన్నులుగలదియు పుష్పపుత్రికయునగు లక్ష్మీదేవి
నివసించు వక్షస్థలముగలవాఁడనియు, ౮ (నమ్ కణ్ణన్ పూవిన్మి
శై నఙ్గైక్కు-ఇన్బన్) సంసారులకు మనకును, పద్మాలయుఁడగు
లక్ష్మికిని నానందముగలిగించువాఁడు, అనియు, ౯ (కోలత్తిరు
మామకళోడు ఉన్నైక్కూడాతే) లక్ష్మీసహితుఁడవగునిన్నుఁ జేరక
అని చెప్పుకొనిపోవుచు, ౧౦ (తిరువాణై) లక్ష్మీదేవి మీఁదనాన

౧॥౧౭-౨. ౨॥౮౩-౧. ౩॥౯౫-౧. ౪॥౯౯-౧. ౫॥౩-౧.
౬॥౩-౯. ౭॥౩౫-౨. ౮॥౩౫-౮. ౯॥౫౯-౬. ౧౦॥౧౦౭-౨.

అనఁగా, ౧ [కోలములద్వైకు-నాథ్బికమ వెన్నస్బే] పద్మ
వాసినియగు లక్ష్మీదేవికి ప్రియమైనవాఁడవగుటచే నాయందు
ప్రీతిగలవాఁడా? అని గ్రంథమును ముగింపుచేయుటచేత లక్ష్మీ
విశిష్టుఁడగు నారాయణుఁడే పరతత్త్వమని నిరూపించిరి.

ఇందువలన మనవాళమహాముని రహస్యమునందు (స్వ
యమున్ప్రమంచు) రెండుపదములచేఁ బ్రతిపాదించుకొని పో
స్పర్థమునకు కారణము ఈయాళ్వారులేయయియున్నారు.
ఆశ్రయణవేళయందు ౨ (మలర్ మకళ్ విరుమ్బునమరుమ్బిఅ
లడికళ్) పుష్పపత్రికయగు లక్ష్మీదేవి యాదరించునాస్వా
మి అని మొదలిడి, భోగవేళయందు ౩ (కోలములద్వైకు-
నాథ్బికయ వెన్నస్బే) లక్ష్మీదేవికిఁ బ్రియుడనగుటచే నాయందు
ప్రీతిగలవాఁడా! అని చెప్పుటచేత, ఆశ్రయణవేళయందుగాని
భోగవేళయందుఁగాని హెచ్చుతగ్గులులేక, ఒకమిథునమే
[లక్ష్మీనారాయణదాంపత్యమే] యుద్దేశ్యమను విషయము ప్ర
తిపాదింపబడినది. ఈప్రకారము పరస్వరూపము నిర్ణయింపబ
డినది. పరస్వరూపమునకుఁజేరిన స్వస్వరూపముయొక్క స్థితి
యెట్లనఁగా? ౪ (ఉడన్మిశైయుయిరెనక్కరన్దు, ఎఙ్గుమ్బరన్దు)
శరీరమునందాత్మ ధర్మభూతజ్ఞానముచే వ్యాపించినట్లంతటను
వ్యాపించి అని శరీరాత్మభావమును తామనుసంధించుకొని,
యితరుల కుపదేశించునపుడు, ౫ [ఉమ్మయిర్వీడుడై] మీయా
త్మను నిల్లుగాఁజేసికొనినవానిని, అని ఆశరీరాత్మభావమునే,

౧॥౧౦౦-౨. ౨॥౯-౧. ౩॥౧౦౦-౭. ౪॥౧-౬, ౫॥౨-౧.

అనఁగా ప్రపంచమంతయు శరీరము. వాఁడు శరీరి. అను భావము నే యుపదేశించి ఈ శరీరాత్మభావము వలన ఫలించునది యన న్యార్హ శేషత్వమను విషయమును ౧ (తనక్కేయాక వెనైక్కొళ్ళుమీతే) తనకుఁగా నేర్పడిన వాఁడనని నన్ను గ్రహించుటకే నా ప్రార్థన అనియు, ౨ (అడియేనుళ్ళాన్ ఉడలుళ్ళాన్) శేషత్వమే స్వరూపముగాఁ గల నా యాత్మలోపల నుండియు నా శరీరములోపల నున్నవాఁడు అని చెప్పి, మఱియు వానికి నేమాత్రము శేషభూతుఁడనని చెప్పుటమాత్రముగాదు, వాని దాసులకుఁగూడ శేషభూతుఁడనను భావము గలిగినప్పుడే తచ్ఛేషత్వము సిద్ధించు నను విషయమును ౩ "పయిలుం శుడరొళి" ౪ "నెడుమాఱ్కడిమై" అను తిరువాయిమొళులయందు విశేషముగా ప్రతిపాదించి ౫ (అడియార్ కళ్ కుళాంగళై యుడన్గూడువదెన్ఱుకొలో) నను భాగవతుల గోష్ఠిలోఁ జేరుట యెప్పుడో" అని ప్రార్థించి ప్రార్థించిన ప్రకారముగా ౬. (అడియరోడిరున్దమై) భాగవతులతోఁ గూడియుండుట' అని ముగింపు చేయుటచేత భాగవత శేషత్వపర్యన్తముగ భగవచ్ఛేషత్వమే స్వరూపమను విషయమును సాధించిరి.

మఱియు స్వరూపమున కనుకూలమగు పురుషార్థముండ వలసిన విధ మెట్లనఁగా? ౭ (తనక్కేయాగ వెనైక్కొళ్ళుమీతే) తనకుఁగానే నన్ను గ్రహించవలయును. అని తెలిపి ౮ (వ

౧॥ ౧౯-౪ ౨॥ ౮౮-౨ ౩॥ ౩౭ ౪॥ ౮౧౦. ౫॥ ౧౦-౧, ౬॥ ౯౯-౧౧
౭॥ ౮౩-౧.

ప్రవిలావడిమై శెయ్యవేణ్డునాం) తెంపులేక భగవత్కైం
కర్యమును చేయవలయును. అనియు ౧ (వణిమానమ్బిళ్లైయా
మేయడియేన్నై ప్పణికొణ్డ) క్రమముతప్పకుండ దాసుని కైంకర్య
మును గ్రహించినవాడనియు, ౨ (ముకప్పేకూవిప్పణికొళ్లా
య్) ఎదుటకుంబిలిచి కైంకర్యమును జేయించుకొనుము అని
యు, ఇటువంటి శ్రీసూక్తులచేత కైంకర్యమే పురుషార్థమను
విషయమును నిర్ణయించిరి.

మఱియు, నీ కైంకర్యమును కూడ శాస్త్రముచేతం జెప్ప
బడినదని చేయుటగాదు. తనకు భగవచ్ఛేవ చేయందగినదనియు
జేయుటగాదు ప్రీతిపూర్వకముగాం జేయందగినది, యని చెప్పుట
కుంగానే మొదట ౩ (ఉయర్వఅవుయర్నల ముడైయవన్) నిర
తిశయమగు నానందముగలవాండు, అని ప్రాప్యములగు గుణ
ములను జెప్పి ౪(శువైయన్తిరువిన్ మణాళన్) రసికుండగులక్ష్మీ
పతిఅనియు ౫(తూయవముతైప్పరుకిప్పరుకి) పరిశుద్ధామృతము
వంటివానిని త్రాగిత్రాగి, అనియు, కళ్యాణగుణములతోంగూ
డినవస్తువుయొక్క భోగ్యతనుచెప్పి ౬(అప్పొళుతైక్కప్పొళుతె
న్నారావముతమ్) అప్పటికప్పటికి నాయాశతీరనియమృతము,
అనియు, ౭ (ఆరావముతమే) ఆశతీరనియమృతమా అనియు,
౮ (ఆరావముతానాయే) తృప్తిబుట్టించని యమృతమైతివే!

౧॥౩౯-౭. ౨॥౭౫-౭. ౩॥. ౪॥౯-౧. ౫॥౭-౩. ౬॥౧౫-౪
౭॥౪౯-౧.

అని, యీభోగము యొక్క నిత్యాపూర్వతను, అనఁగా నంతకాలమనుభవించినను క్షణక్షణము క్రొత్తగాఁదోఁచువిధమును జెప్పి ౧ [ఉకన్దుపణిశెయ్తున పాదమ్పొరుళ్ సేర్] ప్రీతివన్నపుటికొల్ప గాకైంకర్య మొనర్చినీపాదము నాశ్రయించితిని అని, భగవంతుని కల్యాణగుణముల ననుభవించగా నిట్టివైభవముగల వానికే కైంకర్యము చేయవలయునని, తనంతటతానుగా గలిగిన యాశతోఁ జేయు కైంకర్యమే నిజమైన పురుషార్థమను విషయమునుఁ జెప్పి, ఇదియే ఆత్మతత్త్వమునకుఁ దనంతటఁ [ఎప్పుటికిని] నుండవలసిన పురుషార్థమని తెలుపుటకుగా ౨ [ఈతేము న్నన్ వేణ్డువతెన్దాయ్] నాస్వామి! యీకైంకర్యము నుంకను గూడఁగావలయును, అని ముగింపుచేసి, భగవద్గుణానుభవమువలనఁగలిగిన ప్రీతిచేఁ జేయఁబడిన కైంకర్యము పురుషార్థముగ సాధించిరి. ఈ పురుషార్థమునకు నడిమిగోడగానున్న విరోధివేషమును, అనఁగా ప్రతిబంధకమును, ౩ (పిఱుమిన్మైగళ్ గ్రవున్) ప్రకృతినివదలుడు అనుసూక్తిచేఁ బరిపూర్ణముగ సాధించియు, మరల నావిషయమునే మూఁడుతిరువాయిమొళులచేత విస్తరముగా కృపజేసిరి. అవియేవనగా? ౪ "శొన్నాల్ విరోదమ్" అను తిరువాయిమొళిలో, అసేవ్యసేవవిడువఁదగినదనియు, ౫ "ఒరునాయక" మనుతిరువాయిమొళిలో, ఐశ్వర్యకైవల్యములు త్యాజ్యములనియు, ౬. "కొణ్డపెణ్డిర్" అనుతిరువాయిమొళిలో శరీరసంబంధమూలముగవచ్చు పరిగ్రహములు అనఁ

౧॥౧౦౧౫. ౨॥౯౭-౧౦. ౪॥౨. ౫॥౨-. ౬॥౩౧. ౯॥౯౧

గా భార్యాపుత్త్రధనాదులు త్యాజ్యములనియు సాధించిరి, ఇట్లు చెప్పవచ్చునా? శాస్త్రప్రసిద్ధములగు నైశ్వర్యకైవల్యము లేల పురుషార్థములుగావు? అనినయెడల, పరమపురుషార్థమగు మోక్షమందన్వయము గలవాని కైశ్వర్యము ౧ (విజ్ఞరువిక్షావిన్చం) పంచేంద్రియములచేత ననుభవించునైహికవిషయ మగుటచేతను, కైవల్యము, జ్ఞానమయమై యపరిచ్ఛిన్నమైన దైనప్పటికిని, భగవదనుభవమును బట్టిచూడఁగ స్వల్పానంద ముగనుండుటచేతను, మోక్షమునందాశగలవానికి ఈ యైశ్వర్యకైవల్యములు విడువఁదగినవని సాధించిరి.

ఇప్పటికి, విడువఁదగినవానిని సాధించిరి. వానిని విడుచు క్రమమెట్లనిన? త్యాజ్యములని చెప్పినఁజాలదా? త్యాగప్రకారమును గూడ జెప్పవలయునా? ఔను విషయములనుండి తొలఁగి తాను దూరముగా నుండుటయా! లేక విషయముల నసింపఁజేయుటయా అనియడిగినట్లైన, రెండునుసరిపడవు, విషయములకు దూరముగనుండవలయునని తలఁచినయెడల లీలావిభూతి కావలఁ బోవలయును. నసింపఁజేయవలయుననిన, భగవద్విభూతిని నశింపఁజేసినట్లగును. ఈ రెండునుగాక విషయములసామీప్యమువదలి నిర్మానుష్యమైన యడవిలోపోయియున్నట్లైతేనో? అనిన, సర్వమునువదలి, అడవిలోఁబోయిచేరిన యాదిభరతునకు లేడియందు ప్రీతిగలుగుటచేత జ్ఞానభ్రంశమైనది. సౌభరి; నీటిలో

మునిగియున్నప్పటికిని? అనీటియందుఁగొన్నిచేపలు తిరుగుట చూచి, ఆహా యీచేపలకెంతబంధుకూటముగలదే! నాకేల లేకపోవలయునని తానువృద్ధుఁడైనను పెండ్లిఁజేసికొని, విషయములయందు చిక్కుకొనినాఁడు అందుచేత, విడువవలసిన పద్ధతులవిగావు. అట్లైనమఱియేవియనిన? ౧ (నీర్నుమతెన్ఱివై వేర్ముతల్మాయ్త్తిఱై శేర్మిన్) మీరు, మీది, యనునీయహంకారములను వేరుతోఁగూడ త్రెంపి వేసి ప్రభువగుభగవంతునిఁజేరుడి అని, దేహమునందాత్మబుద్ధిని, దేహమునకు సంబంధించిన పదార్థములయందు నాదియనుతలఁపును వదలిపెట్టుటయే సరియైనత్యాగముయొక్కపద్ధతి అని యితరులకుపదేశించిరి. ౨ (యానేయెన్నై యఱియకిలాతే యానే యెన్ఱనతే యెన్ఱిరున్దేన్) నేనేనన్నుఁదెలిసికొనఁజాలక నేను నాదియనియుంటిని అని తాముగూడననుసంధించినారు. ౩ (వనేపిదోషాః ప్రభవంతిరాగిణాం। గృహేషుపంచేంద్రియనిగ్రహస్తపః। అకుత్సితే కర్మణియః ప్రవర్తతే। నివృత్తరాగస్యగృహంతపోవనం) అను రాగబద్ధులకు నడవులయందును దోషములుగలుగుచున్నవి, యిండ్లయందైనను పంచేంద్రియములబిగఁబట్టియున్నయెడల నదియేతపస్సు. సత్కార్యమునందెవఁడు ప్రవర్తించుచున్నాఁడో, అట్టిరాగరహితునకుగృహమేతపోవనమునుమా! యనునట్లువైరాగ్యముగలవానికి తానున్నదేశమే తపస్సునకేకాంతమగుస్థలమనియేర్పడినది. ఈవిషయమును ౪ (మిథిలాయాం

౧॥౨-౩. ౨॥౯-౯ ౩॥ఇతి-సము-౧౩-౪ ౪॥భార-శాం-౧-౩-౪.

ప్రదీప్తామాం న మేకించి (త్ప్రదహ్యతి) మిథిలాపట్న ముదగులబడు చున్నను నా దేమియుఁదగులబడలేదని, చెప్పిన జనకమహా రాజువిషయమునందు, రాజ్యమునందుండియే యనురాగరహితులైన కులశేఖర పెరుమాళ్ళుల విషయమునందు గని పెట్టను వచ్చును. కనుక బుద్ధిత్యాగమే పరిశుద్ధమైన త్యాగమని తాత్పర్యము.

ఈవిరోధి పోవుటకును పురుషార్థము సిద్ధించుటకును నుపాయమేమనిన మూడువర్ణములవారి కధికారముగనున్న భక్తియు, అకించనులుఁ అనఁగానే కొంచెము, చేయుటకు చేత కానివారలు, ఇట్టి వారికధికారముగ నేర్పడిన ప్రపత్తియు, నను నీరెండేగదా! వేదాంత సిద్ధములగు నుపాయములు. ఈనమ్మాళ్వారులి రెండుపాయములలో నేమకిష్టమగు నుపాయము ప్రపత్తియే యనిసిద్ధాంతమగునటుల. ౧ (నోత్ర నోన్బిలేన్) నోమునోచిన వాఁడగాను అనియు మొదలిడి. ౨ (ఆతెనక్కు నిన్పాదమే శరణాక త్తన్దొఙ్థిన్దాయ్) నీపాదమేనాకు రక్షకోపాయముగఁ గృపచేసితివి అనియు ౩ (ఉఱ్ఱలై యెన్ని త్తెయ్చ్చినుములయూడవఞ్జియుయిరఙ్గాన్ఱల్కళ్వెయె శరణాక్కొణ్డు) పూతనయొక్క స్తనములద్వారముగా దానిప్రాణముల నవుడ్రమింగినో వానిపాదములే దిక్కని నమ్మిన శఠకోపులు, అనియు ౪ (నామఙ్గళాయిరముడై యనప్పెరుమానడి మేల్ శేమ ఙ్గొడెన్గురుకూర్చ్చడకోపన్) సహస్రనామములుగల పెరుమాళ్ళయొక్క పాదములయందు క్షేమకరమగు నమ్మికగలిగిన నమ్మాళ్వారులు. అనియు, ౫ (నాకన్నైమిక్కై నమ్బిరాన్

౧॥ ౬౩-౧. ౨॥౬౨-౧౦. ౩॥౯-౧౧. ౪॥౬౯-౧౧. ౫॥౫౦-౧౧.

శరణే శరణమక్కు) ఆదిశేషునిపైఁ బవ్వళించినవాని పాదమే మాకు శరణము. అనియు చెప్పుకొనిపోవుచు, ౧ (అవిక్కో ర్ పఱ్ఱుఱ్ఱుకొమ్బు నిన్నలాల ఱిక్కిన్ఱిలేన్) నాయాత్మకు పట్టు కొమ్మ నీవుతప్ప వేరేలేదు. అని గ్రంథ పరిసమాప్తిచేయుట చేత వానిపాదములే యుపాయమని సాధించిరి.

దీని నితరులకుపదేశించునప్పుడును ౨ (తిరునారణన్ఱా ళ్ కాలమ్బె అచ్చిన్ఱిత్తుయ్మినో) శ్రీమన్నారాయణుని పాదములను ఆలస్యముచేయక ధ్యానించి బ్రతుకుడు. అనిసాధించి రి. "ఆతెనక్కు నిన్పాదమే" అనియు, "కழల్కళ్ అవరే" అనియు "శరణే శరణమక్కు" అనునీ పాశురములయందు పాదములేతప్ప వేరేమియు పరిపూర్ణమగు నుపాయములేదని యుపాయపూర్తిని సాధించిరి. ఈయుపాయమున కధికారు లెవరెవరనఁగా? ౩ (మయర్వఱ మతినలమరుళినన్) నాకజ్ఞా నముపోవునట్లు భక్తిరూపాపన్నజ్ఞానమును కృపచేసినాఁడు. అని తాముచెప్పుకొనుటవలన, తమనుకటాక్షించుటకు తమ యోగ్యతారూపమగు హేతువేమియులేదని, తమ గత్యంతర శూన్యత్వమునేముందుఁబెట్టుకొని, ఉపాయనిర్ణయము మొదట్ఱి కాలమున, ౪ (నోన్ఱనోన్బిలేన్నుణ్ణఱివిలేన్) నాకు నోచిన నోమునులేదు, సూక్ష్మమగుజ్ఞానమునులేదుఅనఁగా త్రైవర్ణికా ధికారములును, నుపాయాంతరములునునగు కర్మజ్ఞానభక్తియో గములునాకులేవని గత్యంతరశూన్యతనుదెల్పి, ఆశ్రయణవేళ

౧॥౧౦౦-౩. ౨॥౩౧-౧. ౩॥-౧౧. ౪॥౪౭-౧.

యందు ౧ (పుకలొన్నిల్లావడియేన్) దాసుఁడను వేరెవ్వఁడును కాను, అని చెప్పి, భోగవేళయందు తనకుకలిగినదంతయు భగవత్ప్రసాదలబ్ధమనుటకుగా, ౨ (నీశనేన్ నిఱైయొన్ఱుమిలేన్) నేనత్యంతనీచుఁడను ఏవిధమైనగుణపూర్తిలేనివాఁడను, అని తనను పఱుపండనిభూమి (వ్యర్థము) గాచెప్పి ౩ (ఒప్పిలాత్తీవినైయేనై యుయ్యక్కొణ్డు) సాటిలేనిఘోరపాపములుచేసిన నన్ను జ్జీవింపఁజేయఁదలఁచి అనినాదించుటచేత, అపరాధములొనర్చిన జంతువులుకూడ భగవత్సన్నిధిఁ జేరవచ్చునని సర్వాధికారత్వమును వెల్లడించిరి.

మఱియు, అధికారిపొరసినను, ఉపాయము సిద్ధముగా నున్నను, స్వీకారములేనిమొదల, అనఁగాఁ జేతనుఁడు వానినాశ్రయించని యెడల ప్రయోజనము లేకపోవుటచే స్వీకారవేషమాన (ఆశ్రయించువస్తువిని) ౪ (కణ్ణన్ కళల్గళ్ వైయె శరణాకక్కొణ్డ) పాదములనేదిక్కుగాఁబట్టుకొనిన, అను సందర్భమును పాడంచిరి. దీనిని సంపూర్ణముగ ననుష్ఠించుసమయమున ౫ (అడిక్కీఴమర్న్దుపుగున్దేన్) పాదములక్రింద పొందికగాఁబ్రవేశించితిని. అనినాదించిరి.

అట్లు, వానినాశ్రయించవలయునను నిశ్చయమును, ఆభగవంతునివలన నేకలిగినదిగా, ౬ (నిన్పాదమే శరణాకత్తన్దొఴిన్దాయ్) నీపాదమేదిక్కుగాకృపచేసితివి అనియు ౭ (అత్తు,

---

౧॥౬౦-౧౦. ౨॥౫౩-౪. ౩॥౬౯-౪॥ ౪॥౪౮-౧౧. ౫॥౬౦-౧౦.
౬॥౪౮-౧

సంకల్పముకూడ వాని నిర్హేతుక కృపచేఁగలిగినదియే అనియు నీ రెండు పాశురములచే వెల్లడించిరి. భగవంతునాశ్రయించు నట్టి యీ చేతనునియధ్యవసాయమును, ౧ (కళవాయ్ తున్బం కళ యాతొన్ఱుమ్ వాయ్ కళకిల్ పుగ్ నాళ్) నాదుఃఖమునుఁబోఁ గొట్టినను పోఁగొట్టకున్నను, వేరేదిక్కుగలవాఁడనుకాను, అనియు, ౨ (నాడోఱుమ్ ఏకశిన్దైయనాయ్) ప్రతిదినమును నేకవిధమైన చింతగలవాఁడనై) అను పాశురములచే సాధించిరి. మరియు, ఈ యుపాయమును నితరులకుపదేశించునప్పుడు ౩ (శిఱ్ఱవేణ్డా శిన్దిప్పేయమైయుమ్) మిక్కిలి శ్రమపడవద్దు ధ్యానమే చాలును, అని, ఉపాయముయొక్క సౌకర్యమును దెలిపిరి. ఈ ప్రపత్తిని, సర్వాధికారత్వప్రకారముతోఁ గూడఁ జెప్పినపుడు ఇది భక్త్యంగముగాదు స్వతంత్రోపాయమని నిరూపించుటకుగాను ౪ (శరణమాకుం తన తాళడైన్దార్ క్కెల్లాం) వాని పాదము లాశ్రయించినవారి కెల్లరకును నుపాయమగును, అని ప్రారంభించి, ౫ (మరణమానాల్ వైకున్దమ్ కొడుక్కుమ్ పిరాన్) అట్లాశ్రయించినవారికిఁ గర్మానుసారముగ మరణము తటస్థించునప్పుడు పరమపదమునిచ్చును. అని మోక్షపర్యంత మీయుపాయము పూర్ణముగఁ గార్యమొనర్చునని ప్రసాదించిరి.

ఈ ప్రపత్త్యుపాయనిష్ఠగల భాగవతునకుఁ గాలక్షేప ప్రకారముండవలసిన దెట్లనగా? ౬ (తొణ్డర్ క్కముదుణ్ణచ్ చొన్మాలై

౧॥౭౯-౩. ౨॥౪౯-౫. ౩॥౫౦-౧౧. ౪॥౯౧-౨. ౫॥౯౦-౫. ౬॥౧౬-౫.

కళ్ శోన్నేన్) భగవద్దాసులకు నమృతమువలె ననుభవింపఁ దగిన పాశురములఁ జెప్పితివి, అని తిరువాయ్ మొళియే, ప్రపన్నులకుఁ బ్రొద్దుబుచ్చుకొను సాధనముగ ననుగ్రహ జేసిరి. ఇట్లీ యుపాయమునవలంబించి, యీ తిరువాయ్ మొళి ననుసంధించుచు నర్థవిచారమొనర్చుచుఁ గాలము గడుపుకొను నధికారికి, పరమపదప్రాప్తికి మధ్యఁగలుగు ఫలమేమనఁగా? జితేంద్రియత్వము ప్రథమఫలమై కైంకర్యసిద్ధి పరమఫలమై యుండును. ఇదియే యుపాయఫలమని సాధించిరి,

అట్లయిన, ఉపాసకునికంటె, నీప్రపన్నునకుఁగల విశేషమేమనఁగా మొట్టమొదటఁ బ్రవేశించునప్పుడే యుపాసకుఁడు జితేంద్రియుఁడై ప్రవేశింపవలయును ప్రపన్నుఁడీప్రపత్త్యుపాయమునఁ బ్రవేశించిన పిదప జితేంద్రియత్వమీయుపాయఫలముగ సిద్ధించును. అదెట్లనగా? ౧ (ఎన్నైన్ఱి మనత్తై తిరుత్తాయ్) నాదుష్టస్వభావమును బోగొట్టితివి. ౨ (మరువిత్తొళుమనమే తన్దాయ్) ఫలాపేక్షలేక కైంకర్యముఁ జేయు మనస్సునిచ్చితివి, అని జితేంద్రియత్వము వానివలననే గలుగునని సాధించిరి. అట్లు జితేంద్రియుఁడైనవాఁడనే, భగవదనుభవమునకు సాధనములు గనున్న భక్త్యాదులు తమంతటతామే గలుగునా? అనినట్లైన; ౩ (మయర్వఱ మదినలమరుళినన్) అజ్ఞానమును శమించునట్లు భక్తిరూపాపన్నజ్ఞానము నిచ్చినాఁడు, అని చెప్పుటచేత భక్తియు నాభగవంతునివలననే గలుగుచున్నదని దెలిపిరి. అట్లు,

౧॥ ౧౭-౫. ౨॥ ౧౭-౭. ౩॥ ౧-౧.

పుట్టినభక్తిని పెంపుఁజేయువారెవరనిన? ౧ (కాతల్ కడల్ పురై యవిళైవిత్తకారమర్ మేనిసజ్జిన్న) అనగనుసముద్రమువలె పెంపుచేసినకాలమేఘ శరీరుఁడగు మనకృష్ణుఁడు, అనుటచే భక్తిని వృద్ధిఁబొందించువాఁడునువాఁడేయనిరి. అట్టివృద్ధికిహద్దు ఏదనగా? ౨ (అతనిత్తెరియవెన్నవా) ప్రకృతి పురుషభగవత్తత్వ ములకంటె నాయాశచాలగొప్పది, యనిచెప్పిరి. ౩ (ఎన్నవా వఱచ్చూన్మ్రన్నాయ్,) అట్టినాయాశదీరునట్లు నాకుసేవయొసగితివి అని, తమవాక్కుచేతనే సాధించుటచేత, ఈ శరీరమువదలి పరమపదముఁజేరివానితో సంశ్లేషించుటయెల్లయని ప్రతిపాదించిరి. కావునతిరువాయిమొళివలన నీయైదర్థములె ప్రతిపాదింపఁబడుచున్నవి. ఇతరములగునర్థములానుషంగికములు ఆయైదర్థములేవియనగా? (1) శ్రీమన్నారాయణుఁడే పరతత్త్వము (2) అనన్యార్హశేషత్వమేస్వరూపము (ఇతరులకర్హము గాని దాస్యముగలిగియుండుటయే జీవునకు లక్షణము) (3) కల్యాణగుణముల ననుభవించుటచేత గలిగిన ప్రీతిచేఁజేయుకైంకర్యమే, పురుషార్థము (4) అహంకార మమకారములువానికి విరోధులు (5) విరోధులనశించుటకును కైంకర్యముసిద్ధించుటకును సర్వసులభుఁడైన సర్వేశ్వరుని పాదములే యుపాయము, జితేంద్రియత్వము మొదలు కైంకర్యపర్యంతము మాచేతనున్నను గలుగులాభము, ఉపాయమనిచెప్పుంగునని ౪ ((ప్రాప్యస్యబ్రహ్మణోరూపం ప్రాప్తుశ్చప్రత్యగాత్మనః। ప్రాప్త్యుపాయం

౧॥ ౭౩-౭. ౨॥ ౧౦౦-౧౦, ౩॥ ౧౦౧-౧౦, ౪॥ హారీ-కం- తులాజాజలి సంవాదే.

ఫలం ప్రాప్తేస్తథా ప్రాప్తివిరోధిచ ॥ వదంతిసకలావేదాస్సే తిహాసపురాణకాః । మునయశ్చమహాత్మానో వేదవేదార్థవేదినః) పొందఁదగిన పరబ్రహ్మయొక్క తత్త్వమును, పొందువాఁడగుచేతను నిస్వరూపమును, వానిఁబొందుటకు పాయమును, పొందుటవలనఁగలిగిన ఫలమును, భగవంతుని పొందకుండఁజేయు విరోధులను, ఇతిహాసపురాణములతోఁగూడిన సర్వవేదములును, వేదవేదార్థములెఱిగిన మునులును, చెప్పుచున్నారు. అనునట్లు, సకలవేదతాత్పర్యమగు నీయర్థపంచకమును తిరువాయిమొళికి వాక్యార్థముగా పెరియవంగిపురత్తునంబియును వారు సాధించిరి. శ్రీ శ్రీ శ్రీ

శ్రీ రామానుజాయనమః

ఇట్లు శ్రీమదష్టాక్షర మంత్రవివరణముగా మొదటి శ్రియఃపతి అను మహావాక్యార్థమును జెప్పి, మఱియు నీనమ్మాళ్వారుల శ్రీసూక్తియగు నీతిరువాయిమొళి ద్వయమంత్రార్థమునుగూడ వివరించునదియై యున్నదని రెండవ శ్రియఃపతియను మహావాక్యార్థమును సాధింపఁబోవుచున్నారు.

ఏడవ మహాప్రవేశము.

రెండవ శ్రియఃపతి.

శ్రియఃపతియై అవాప్తసమస్తకాముఁడై, సమస్తకల్యాణగుణాత్మకుఁడగు సర్వేశ్వరుఁడు ౧ (మాతిమాతిప్పలపిఱప్పు

౧॥౧-౧.

మ్బిఱన్దు) మాఱిమాఱి యనేక జన్మములనెత్తి యనిసాదించి
నట్లు భుజముల మార్చుకొని మార్చుకొని జన్మపరంపరాభార
మును మోయుచున్న యీ నమ్మాళ్వారులను, ఈయర్థపంచక
మును విశదతమముగఁ దెలిసికొనఁ శక్తులగువారినిగా మొదటనే
నిర్హేతుకముగా విశేషకటాక్షముతోఁ గరుణించెను. నమ్మా
ళ్వారులు, తిరువాయిమొళియను ప్రబంధముచేత ద్వయమం
త్రమును వివరించుచున్నారు. ఇందు మొదటినుండి మూఁడు
పత్తులచేత ద్వయమంత్రములో నుత్తరార్థమును తర్వాత
మూఁడుపత్తులచేతపూర్వార్థమును వివరించుచున్నారు తర్వాత
మూఁడుపత్తుల సిద్ధోపాయమునకుఁ దగిన గుణములను తాను,
తనవి, అనువీనియందు తమకాశనశించిన విధమును ఈశ్వ
రునితోటి తమకుఁగల నిరుపాధిక సంబంధమును, సాధించిరి.
కడపటిపత్తుచేత తాము ప్రార్థించినట్లుగనే పరమపురుషార్థలక్ష
ణమగు మోక్షమును బొందినవిధమును సాధించి గ్రంథపరిస
మాప్తి యొనరించుచున్నారు. మఱియు ఇందు మొదటి పత్తు
చేత (ఉయర్వఱవుయర్నలముడైయవన్ అయర్వఱుమమరర్గ
ళదిపతియవనవన్తుయరఱుశుడరడితొళుదెళ్న మననే) సమస్త
కళ్యాణగుణాత్మకుఁడును నిత్యసూరిభోగ్యుఁడునునగువానియొక్క
శ్రీపాదములయందు కైంకర్యమే పురుషార్థమని నిర్ణయించిరి.
ఇట్లు చెప్పినయర్థమునకును చెప్పఁబోవునర్థమునకును ప్రమా
ణము. ౨ (ఉళన్ శుడర్మిగుశ్శురుతియుళ్) తేజోవంతములగు

౧॥ ౧-౧. ౨॥ ౧-౭.

వేదములయందుఁ బ్రతిపాదింపబడువాఁడు అని నిర్ఘోషమగు వేదమే ప్రమాణమనిరి. ఇట్లు వేదములఁ బ్రతిపాదింపబడు వాఁడెవరనఁగా? ౧ (నణ్ణుకళ్ నారణ్) కళ్యాణగుణములుగల నారాయణుఁడు అనియు. ౨ (తిరువ్వుడైయడికళ్) శ్రీమంతుఁ డగుస్వామియొక్క అనియు ౩ (శెల్వనారాయణన్) సంపద గలనారాయణుఁడు, అనివిశేషించి, ౪ (తొళుదెళ్ళెన్మననే) ఓమానసమా కైంకర్యమునర్చి బ్రతుకుము. అని, యుపక్రమించి ౫ (అయర్వులనల్గ్ గుస్త్రువుర్ వణఙ్గునసమర్స్టే) ప్రయోజనాంతరములవదలి, మరుపులేక వానినామములను నోటికివచ్చినట్లు వదరెదను, ఆలింగనమొనర్చెదను, సేవించెదను, అని మనోవాక్కాయములచేత కైంకర్యముచేయుటచే భగవత్కైంకర్యమేపరమపురుషార్థమని, వెల్లడించిరి.

రెండవపత్తుచేత, ఈకైంకర్యమునకు విరోధియైన ప్రకృతిసంబంధమును నశింపఁజేసి ౬ (ఒళికొణ్డశోతియుమాయ్) ప్రకాశమానమై యప్రాకృతమగు దివ్యమంగళవిగ్రహముగల నాకై కైంకర్యమొనర్చుటకు సమర్థులుగనున్న (అడియార్కళ్ కుళాఙ్గళై యుడన్ కూడువదెన్ఱుకొలో) భాగవతోత్తములయొక్క గుంపులో క్షీరనీరన్యాయముగాఁ గలిసికొనియుండు భాగ్యమెన్నటికో? అని, తాముప్రార్థించి (నలమన్తమిల్లతోర్ నాడుపుగువీర్) అనన్తానందపరిపూర్ణమగు పరమపదమును ప్రవేశించుఁడీ, అని, యితరులకును నుపదేశించిరి. అంతటసర్వే

౧॥౨-౧౧. ౨॥౩-౮. ౩॥౧౦-౭. ౪॥౩-౧౦. ౫॥౧౩-౧౦. ౬॥౧౮-౫.

శ్వరుఁడు, ఈ నమ్మాళ్వారులకుఁబరమపదమునందు మిక్కిలి యాశగలిగినట్లున్నదని, పరమపదమునియ్యఁబోగా, ౧ (ఎమ్మా వీట్టు త్తిరముమ్ శెప్పుమ్) ఎటువంటిమహాపరమపదముసంగతిని గుఱించియుఁజెప్పము అనఁగా నేనాశపడితిననునొకనిర్బంధము గామీరు కృపజేయునెడలనాకక్కఱలేదు. దానునకటువంటి స్వాతంత్ర్యమువద్దనుచు, ౨ (తన్నక్కేయాక వెన్నైక్కొళ్ళుమీతె) మీయిష్టానుసారముమీకుగా నన్నుగ్రహించవలయుననియే నాప్రార్థనగాని, నాయిష్టానుసారము మీగు నాకుపరమపదము ను కృపఁజేయుమనిగాదు అని, భగవదిచ్ఛానుసారములభించి నదియే పురుషార్థమని పురుషార్థముయొక్క నిష్కర్షయొనర్చిరి.

మూడవపత్తుచేత, ఈనమ్మాళ్వారులకుఁగైంకర్యము నందుఁగలరుచిని, త్వరను, జూచియీశ్వరుఁడు కైంకర్యమునకు ముఖ్యమగు తిరుమల (వెంకటాద్రి) యందలి సన్నివేశమును సేవింపఁజేయఁగాతిరువేంగడముడైయానుని సేవించి, ౩ (వళువిలావడిమై శెయ్యవేణ్డునామ్) తుణమైననువ్యవధిలేక కైంకర్యమును చేయవలయుననిమిక్కిలియాశపడిరి. భగవచ్ఛేషత్వము మొదలు భాగవతశేషత్వము వఱకును తామాశపడినవిధము గనే వాచికకైంకర్యమొనర్చిరి.

నాలుగవపత్తుచేత, ఈ పురుషార్థమునకుపాయము ౪ (తిరునారణన్ తాళ్) శ్రీమన్నారాయణునియొక్క పాదము. ఇందులకు విరోధి ౫ (కుడిమన్నుమీణ్ శువర్కమ్)

౧॥౧౯-౧. ౨॥౧౯-౪॥ ౩॥౨౩-౧. ౪॥౩౧-౧. ౫॥౩౧-౯

భూలోకమునకన్న భోగవంతమగుస్వర్గము ౧ (పెల్లాంవిట్టువిలను కలిఅప్పా) ఆత్మోత్తరములగుసన్నియు వదలినకైవల్యము, అను నట్లు ఐశ్వర్యకైవల్యములతో విరోధులని యితరుల కుపదేశించు టయోగాక ౨(ఐజ్జకువికన్లావిన్బమ్ పోరివరియవళవిల్లాచ్చిగ్ గిన్బమ్) అయిందింద్రియములచేతననుభవించునైశ్వర్యభోగానందము, పంచేంద్రియములకు మీరినస్వయం ప్రకాశముగనున్న యాత్మానందముకూడ, భగవంతుని సేవించుటచేఁగలుగు పరమానందమునకంటెఁజిన్నదియని తాము అనుసంధించిరి. అనఁగా భూలోకసుఖముగాని స్వర్గలోకసుఖముగాని, తనకుతానేయానందానుభవమునగు కైవల్యలోకసుఖముగాని భగవంతుని దివ్యమంగళ విగ్రహానుభవమునలన నానందము గలిగించు పరమపదసుఖమునకు సమానములుగావని భావము.

అయిదవపత్తుచేత, ఈయిష్టప్రాప్తికిని, అనిష్టనివృత్తికిని, (ఆఱెనక్కు నిన్బాదమే శరణాక త్తన్దొళిన్దాయ్) నీపాదమే నాకుశరణమనువిధమును కృపఁజేసితివి, అని భగవంతుని పాదములేని జమ్మెనదిక్కని దెలిపిరి

ఆఱవపత్తుచేత, అట్లునర్వేశ్వరుఁడు కృపఁచేసినయుపాయమును ౩ (అలర్ మేల్ మంగైయుఱైమార్పా! ఉన్నడిక్కీప్పమర్న్దుపుకున్దేనే) అలర్మేల్మంగతాయారునువక్షస్థలమందు ధరించినస్వామీ! నీపాదములక్రింద సుఖముగప్రవేశించితినిఅని లక్ష్మీదేవియొక్క పురుషకారముతో నాశ్రయించవలయుననిరి.

౧॥-౧౧-౧౦, ౨॥౪-౨-౧౦. ౩॥౬-౧-౧౦.

ఏడవపత్తుచేత, ఇట్లుసిద్ధోపాయమును స్వీకరించియున్న ప్పటికిని, తటాలునకార్యము ఫలించనందున. మాఃఖితులై ౧ (కడల్ ఞాలఙ్గాక్కిన్ఱ మిన్నునేమియనాయ్) సముద్రముచేఁ జుట్టబడినభూమినంతయుగాపాడుచున్న ప్రకాశమగు చక్రాయుధమునుధరించినవాఁడా! యనిప్రారంభించి, యుపాయమునకుపయోగములగు కళ్యాణగుణములననుసంధించుచు, ౨ (కూరారాழி వెణ్ శఙ్గేన్దివారాయ్) వాఁడిగలిగిన చక్రమును తెల్లని శంఖమునుధరించి, రమ్మాయనిపిలువఁగా, ఆ నాశరథిసినిధముగనే, ౩ (వెళ్ళైచ్చురిశఙ్గొడాழிయేన్ది) తెల్లనిసుడిగలవక్రశంఖమును చక్రమునుధరించి అనిచెప్పినట్లు పంచాయుధదివ్యాయుధములతోఁటి సేవసాదించిరి. అప్పుడును మూర్ఖగ్రాహ్యగుణులు శౌరిలునవాలింగన మొనర్పకోనఁబోఁగా, ఆదిమానసానుభవమునుటచే బాహ్యసంశ్లేషమున కనుకూలపడనందున, ఆనుకూలభగవంతునితో నెడబాటుకలిగినదని, తనువిశ్లేషావస్థను సాదించిరి.

ఎనిమిదవపత్తుచేత, వెనుకతమకుఁగలిగిన మానసికసంశ్లేషము బాహ్యసంశ్లేషముగానందున ౪ (ఉమగుకన్దుకన్దపురువ నిన్నురువమాకియున్ఱ నకళ్వరానారవరుకన్దమర్న్న శెయ్ కైయునాన్ఱై) నీదాసులకోసిన రూపమే నీరూపముగుటచేనీకిష్టులగు భాగవతుల యిష్టానుసారమువతరించి యొనర్చిన నీయతిమానుషచేష్టలు, అనిసాదించినట్లు భక్తులకాధీనమగు స్వరూపస్థిత్యాదులుగల సర్వేశ్వరుఁడు నాకు

౧॥౬౧-౨, ౨॥౫౯-౧. ౩॥౬౬-౧. ౪॥౭౧-౪.

దివ్యమంగళ విగ్రహమును సేవింపఁజేసి మరల తోటాలున తెర వేసినట్లు మసుగు జేయుటకుఁగారణము. నాకహంకార మమ కారములలో నేనియందైన నాశయుండియుండవచ్చునని, అతి శంకతోనన్నీ వానియందాశనశించిన విధమును సాధించిరి.

తొమ్మిదవ పత్తుచేత, మీరింకొదులకిట్లతిశంక చేయుచు న్నారని, పెరుమాళ్లు తమనిరుపాధిక సంబంధమును జూపి, నేను నారాయణుఁడను, సర్వశక్తియుక్తుఁడను మీయొక్క సర్వాపేక్షితములను నెఱవేర్చెదను అనిసాధించఁగా ౧ (శీల మెత్తైయులోక) అపరిమితమగు శీలగుణముగలవాఁడని, సర్వే శ్వరునియొక్క సౌలభ్యసౌశీల్యాదిగుణములనుభవించి కరిగిన మనస్సుగలవారై తమయానందమును వెళిబుచ్చిరి.

పదియవపత్తుచేత, పెరుమాళ్లు ఆళ్వారులయొక్క మహా మోహమునుజూచి, తిరుమోకూరను దివ్యదేశములోనిలిచి వేటయాడుటకు వేంచేసినవిధముగ వేంచేసి, యీయాళ్వారుల కర్పూరాదిగతినంతయు సేవింపజేసి వీరుప్రార్థించినవిధముగనే ౨ (ఎన్నవావఅచ్చాళ్ప్ న్దాయే) నాయాశదీరునట్లుగా సర్వ పూర్తియుక్తమగు నీదివ్యమంగళ విగ్రహమును సేవింపఁజేసి నీలోనివాఁడనగునట్లు సాయుజ్యమోక్షమును కృపఁజేసితి చే యుని వీరివాక్కుతోనే సాధించునట్లు పురుషార్థమును కృపజే సిన విధమునుసాధించిరి.

౧॥౯౩-౧౧. ౨॥౧౦౦-౧౧.

కావున మొదటిపత్తుచే నుత్తరవాక్యమందలి ప్రథమ ద్వితీయపదములయొక్క యర్థమును, రెండవపత్తుచే నమశ్శబ్దార్థమును, మూడవపత్తుచే నీకైంకర్యము భాగవతశేషత్వపర్యన్తమైయుండవలయుననువిషయమును స్వానుష్ఠానరూపముగాఁబ్రసాదించి నాల్గవపత్తుచేఁబూర్వవాక్యమందలి రెండుపదములయొక్కయర్థమును, ఐదవపత్తుచేఁ బ్రియూపదార్థమును, ఆఱవపత్తుచేత నీయుపాయవిషయమైన స్వానుష్ఠానమును ప్రసాదించిరి. మరియు తక్కిననాల్గుపత్తులను దీనికి శేషములుగా గృహఁ జేసిరి. ఇట్లీ తిరువాయిమొళ్ద్వయమంత్రార్థవివరణమైనది.

శ్రీ శ్రీ శ్రీ
శ్రీమతేరామానుజాయనమః

శ్రీశఠకోపులు సాదించిననాల్గుప్రబంధములయందలి యర్థవిశేషములను, వీరు శ్రీభరతులను బోలినవారను విషయమును, వెల్లడించుటకై మూడవశ్రియఃపతియను మహావాక్యార్థమును సాదింపఁబోవుచున్నారు.

ఆఱవ మహాప్రవేశము.

మూడవ శ్రియఃపతి.

శ్రియఃపతియై, అవాప్తసమస్తకాముఁడై, సమస్తకల్యాణగుణాత్మకుఁడగు సర్వేశ్వరుఁడు ౧ (మాఱిమాఱిప్పలపిఱప్పుప్పిఱన్దు) మాఱిమాఱినానావిధములగు జన్మలనెత్తి, అని సాదించినట్లుగా జన్మపరంపరాభారమును భుజములపై మూర్చి

కొని మూర్ఛికొని నిత్యసంసారినైపోవు నీయాళ్వారులను
౧ (అడియేనుడైన్నుళనేటకె యూత్తిలిప్పు తిరువెళ్లన్ యాక్ మూ
ర్తినక్) స్వామిపాదములజేరిచి స్థిరమైన మనస్సుతోనంతము
లేనిమహానంద ప్రవాహములోనేను మునింగితిని. అని తమ
వాక్కుచేతనే సాధించునట్లు మొట్టమొదటనే విశేషముగాఁ
గటాక్షించెను. మొదట చిత్తునుగాని, అచిత్తునుగాని, ఈశ్వరు
నిగాని తెలియకయేయున్న యీ నమ్మాళ్వారులకు అచిదంశము
(ప్రకృతి) విడువందగినదనియు, చేతనుండు (జీవుడు) చక్కగా
నెఱుంగందగినవాడను విషయమును, తాను (ఈశ్వరుండు)
ముఖ్యముగ నాశ్రయింపందగినవాండను విషయమును, అనన్యే
శ్వరుండే కన్నులారంగనుపింపంజేయంగా జూచి, ఆభగవంతుని
నోలనుభవించుటకు ఈశరీరసంబంధము విరోధిగానుండుటచేత
నీయనుభవమునకు విరోధిగా నేర్పడిన యీదేహసంబంధమును
పోఁగొట్టుమని, తిరువిరుత్తమను ప్రబంధములోఁ బ్రార్థించిరి.

సంసారసంబంధమును వదలుకొని వేఱొక దేశమునకుఁ
బోయి యనుభవించదగిన తనయొక్క గొప్పతనమును, సౌల
భ్యమును, విగ్రహసౌందర్యమును, చక్కగనిక్కడనుండియే
యనుభవించునట్లు చాతుర్యముగ నొకదశావిశేషమును కృ
పంజేయంగా, నాభగవద్వైభవమునంతయు నేడుపాశురముల
చేత తిరువాశిరియమను ప్రబంధములోననుభవించిరి.

ఇట్లనుభవించిన భగవద్విషయములో మహోన్నతము
గునావిషయమునకుఁదగిన యాశాప్రవాహము, దరులు మీఱి

౧॥౧౬-౫.

ప్రవహించినసంగతిని తిరువందాదియను ప్రబంధములో సాధించిరి.

అజీర్ణమునుబోగొట్టి బాగుగానాకలిఁబుట్టించి యన్నము బెట్టువారివలె, భగవంతుఁడు తమకు రుచిపుట్టించినవిధమును ఆరుచి, పరభక్తిపరజ్ఞానపరమభక్తిరూపముగాఁ బక్వమైనవిధమును, అనఁగా భగవంతుని సేవించినవానికోఁ జేరియు, నిట్టి యానందమయునికినాకునే సమయమున నెడబాటుగలుగునో యని భయములేనిచోట భయముగలుగునట్లుగా పరిపక్వమైన భక్తివైభవమును, తర్వాతఁబ్రకృతి సంబంధమునశించినతాము పురుషార్థమునొందినవిధమును తిరువాయిమొళియను ప్రబంధములోసాధించిరి.

మఱియు నీనాలుగు ప్రబంధములయందు నమ్మాళ్వారులకుఁగలిగిన యవస్థావిశేషములు శ్రీభరతాళ్వారులకుఁగలిగిన నాలుగువిధములగు నవస్థలవలెనున్నవి.

ఎట్లనగా, దశరథమరణానంతరము మేనమామగారి యింటినుండి వేంచేసిన భరతునిజూచి కైకేయి (ఉత్తిష్ఠోత్తిష్ఠ కిం శేషే రాజపుత్ర మహాయశః। త్వద్విధా నహి శోచన్తి సన్తస్సదసి సత్తమాః॥) కుమారా! మహాకీర్తిగలవాఁడా! రాజా? లెమ్ము పితృమరణముగురించి వ్యసనమొందకుము నీవలె దెలిసినవారలు సభలోనిట్లుదుఃఖపడరు అనిచెప్పగా విని అయ్యో! శ్రీరామకైంకర్యముఁగోరి రాగా నన్ను రాజాయని

॥ రా-అ-౭౭-౨౪.

పిలుచుచున్నదే! మాతల్లియభిప్రాయము క్రూరముగనున్నది! నా శేషస్వామి బోయినదే! యని భరతాళ్వారులు పడినపాటు గనున్నది తిరువిరుత్తము సంగతిస్థితి.

మఱియు శ్రీరాములవారు చిత్రకూటములో వేంచేసి యున్నారని తెలిసికొని ౧ (ఏభిశ్చసచివైస్సార్ధం శిరసాయాచితోమయా। భ్రాతుశ్శిష్యస్యదాసస్య ప్రసాదంకర్తుమర్హసి।) నేనొక్కఁడనె బోయి ప్రార్థించినమాత్రముననే కంటనీరుఁబెట్టుకొని తాళఁజాలనివారు, ఇంతమందిమున్ గ్రమ్ముకొని కూడఁబోయి ప్రార్థించినయెడల తిరిగి రాకయుందురా? నాయిష్టమును తమ తలతోఁ జరవేర్చువారు నేనునాఁతలతో మ్రొక్కి ప్రార్థించఁగా ప్రార్థించిన కార్యమును మరతురా? మఱియు వారికూడఁబుట్టినవాఁడనుగానా! వారికనినాకును కూడ బుట్టుటమాత్రపు సంబంధమేనా? కూడఁబుట్టితినని భాగముపంచుకొనుటకుంటినా! నేను వారికి శిష్యుఁడను మంత్రసంబంధముగూఁడ వారికడ నేగదా? కేవల శిష్యుఁడను మాత్రమేనా? వారికి నేనుదాసుడనుగాబట్టి క్రయవిక్రయార్హుఁడనుగానా? ఇట్లగుటచేత నా విషయమై యనుగ్రహించక యుందురా? అని మనస్సులోఁదలచుకొని ధరించు భరతాళ్వానుల స్థితివలెనున్నది తిరువాశిరియము నందలిస్థితి.

౨ "స కామమనవాప్యైవ రామపాదావుపస్పృశన్। నందిగ్రామేకరోద్రాజ్యం రామాగమనకాంక్షయా" అనునట్లు

౧॥ రా-అ-౧౦౪-౧౨. ౨॥ సం-క్షే-౩౭-

భరతులు స్వాభిప్రాయము వ్యర్థముగ నెఱవేరనందున, శ్రీరా ములవారి పాదుకలను మాత్రము గొని తెచ్చి సింహాసనమునం దుంచి శ్రీనందిగ్రామములో పిఱుమాత్రాకక్కై దొరతనము చేయుచు పదునాలుగు సంవత్సరములు తమ యాశను పెంపుచేసి కొనుచున్నట్లున్నది తిరువన్దాదియందలి స్థితి.

రావణవధానంతరము తిరిగి నయోధ్యకు వేంచేసి పట్టాభిషిక్తులైన శ్రీరామునివారి సన్నిధిలో స్వామిసానుభావ నుగు కైంకర్యమును లభించిన భరతాళ్వానుస్థితివలెనున్నది. యాళ్వారులకి తిరువాయిమొళియందలి పురుషార్థ ప్రాప్తి.

తిరువాయిమొళి యంతకును సంగ్రహముగలదు. మొదటితిరువాయిమొళి, ఆ మొదటితిరువాయిమొళి యొక్క సంగ్రహము. మొదటిమూడుపాశురములు. ఆమూడు పాశురముల సంగ్రహము మొదటిపాశురము. మొదటిపాశు రముయొక్క సంగ్రహము మొదటిపాదము ఈసన్నివేశము. (ఋచోయజూంషిసామాని తథైవాథర్వణానిచ సర్వమష్టా క్షరాన్తస్స్థం యచ్చాన్యదపివాఙ్మయమ్) ఋగ్వేదము, య జుర్వేదము, సామవేదము, అథర్వణవేదము, మఱియు నేయే శబ్దజాతము గలదో, ఆ సమస్తమున కష్టాక్షరి మంత్రమునం

గ్రహమై. అయస్థాతుకిప్రణవముసంగ్రహమైతియోంకారము నకు, అకారము సంగ్రహమైనవిధముగనున్నది. ఇట్లే తక్కిన భారతరామాయణాదిగ్రంథములుగూడ సంక్షేపవిస్తరములుగ నేగదా యున్నవి.

తిరువాయిమొళి మహాప్రవేశము సంపూర్ణము.

ఇది

శ్రీమద్భారద్వాజ యజ్ఞమూర్తి కాండూరు వెంకటా
చార్య తనూభవ శ్రీమదాళ్ కొండవిల్లి
గోవిందాచార్యోపాత్తోభయవేదాంత
వైభవగీర్వాణాంధ్రద్రవిడవిజ్ఞాన
భాగధేయకృష్ణమాచార్య
నామధేయభాగవత
విధేయునిచే
నాంధ్రీకృతము

మంగళము



మొదటి పత్తు.

మొదటి తిరువాయిమొళి

మొదటి పాశురము

మూ॥ ఉయర్వఱ వుయర్నల ముడైయవ నెవనవన్ । మయర్వ
అఱ మదినలమరుళిన నెవనవన్ । అయర్వఱుమమరర్గళదిప
తియవనవన్ । తుయరఱుశుడరడితొళుదెళు ఎన్మననే

ప్రతిపదార్థము.

ఉయర్వఱ = అన్నియతిశయములు. అఱ = నశించునట్లుగా
ఉయర్ = గొప్పదియైన (అవాఙ్మానసగోచరమైన) నలం = ఆనం
దము. ఉడైయవన్ = కలవాఁడు. ఎవన్ = ఎవఁడో! మయర్వు =
అజ్ఞానము (దేవుడున్నాడా? లేడా యనుసందేహము) అఱ = న
శించునట్లు. మదినలం = భక్తిరూపముగనమరిన జ్ఞానమును. అరు
ళినన్ = అనుగ్రహించినవాఁడు. ఎవన్ = ఎవఁడో! అయర్వు = మఱు
పు. అఱుమ్ = లేని. అమరర్కళ్ = నిత్యసూరులకు. అధిపతి = ప్ర
భువు. ఎవన్ = ఎవఁడో! అవన్ = వానియొక్క, తుయరఱు = దుః
ఖనివారకమైన. శుడరడి = తేజోమయములగు పాదములను.
తొళుతు = సేవించి. ఎన్మననే = నా మానసమా! ఎళు = బ్రతుకుమా

తాత్పర్యము.

ఓ మనసా! ఎవఁడు, అవాఙ్మానసగోచరమైన యానం
దముగల వాఁడో! ఎవఁడు నాకు సందేహములన్నియుఁ

దీనినట్లు భక్తిజ్ఞానములఁ గటాక్షించెనో! ఎవఁడు అజ్ఞానగంధములేని నిత్యసూరులకు ప్రభువై యున్నాఁడో? దుఃఖములనుఁబోగొట్టునవియుఁ దేజోమయములైనవియునగు, వానిపాదములఁ బట్టి బ్రతుకుదుమా!

ఉయర్వఱ అను పాశురముయొక్క అవతారిక.

సర్వేశ్వరుఁడగు తాను సమస్తకల్యాణగుణాత్మకుఁడై యుండిన యునికిని సేవింపఁజేసి యుపకరించెను. మఱియు కల్యాణగుణములకుఁ బాదు వన్నఁబెట్టునదిగనున్న తనదివ్యాత్మస్వరూపమునుగూడ సేవింపఁజేసియు నుపకరించెను, ఇట్టి మహోపకారమునుబొందుటకై నాయందుఁజెప్పఁదగినయోగ్యత కొంచెముగూడలేకున్నను, నిర్హేతుకముగ అనఁగా నేకారణములేకయే తనంతటతానుగానే యుపకారమొనర్చెను. సనత్తోటి సమానభావమును బొందినముక్తులకుఁగూడ సనుభవింపమీఱి యున్న తనయునికినిఁజూపి, యుపకారమొనర్చెను. తన దివ్యవిగ్రహవైలక్షణ్యమును సేవింపఁజేసి యుపకరించినవాఁడు అని వాఁడొనర్చిన యుపకారములనన్నిఁటినిఁజెప్పి, ఇట్టియుపకారములఁజేసినవాని పాదములలో నేను నిత్యకైంకర్యముఁజేసి బ్రతుకుటకేరమ్మా! అని, నమ్మాళ్వారులు తమమనస్సును గూర్చి చెప్పుకొనుచున్నారు.

ఏటిలోవెల్లువ మిక్కుటముగావచ్చినప్పుడు, ఎదురుగనున్నచెట్లుపడిపోయి సముద్రమునకుఁజేరును. నీరుప్రబ్బలి

చెట్లు మొదలగునవి, శాఖగా బలిసి బ్రదుకును, అట్టివిధముగ పెరుమాళ్లగుణ ప్రభావమును సేవించి వంగిన మొడలుగల దాసభావము వహించియున్నవారు బ్రదుకఁగలరు. కావున వానియొక్క పాదములయందుఁ జేర్చి బ్రదుకుటకుఁ దరమా' సుగుణసమా' యనుచున్నారు. దుఃఖనివృత్తికములను దేహానుభవములును నగు నిరతిశయానందునియొక్క పాదములఁ బట్టికొని బ్రదుకఁజూచుచున్నారు ౧ (అహం వస్త్యావరో భ్రాతా గుణైర్దాస్యముపాగతః) నేను శ్రీరాములవారికిఁదమ్ముడను, వయస్సుచేతను, వీరిసద్గుణములకు లోబడి వీరికి సేవకుఁడనై తినని లక్ష్మణస్వామి, ఆంజనేయులతోఁ జెప్పినవిధముగా అనఁగా ఆంజనేయులు, లక్ష్మణస్వామిఁ జూచి "మీరు వీరి కేమగుదురు" అనఁగా, లక్ష్మణస్వామి పెరుమాళ్లు పలువిధములుగాఁ దలఁచియున్నారు. నేనొకవిధముగాఁ దలఁచియున్నాననిరి. "వారు" తలఁచియున్న విధమేమి, "మీరు దలఁచియున్న విధమేమి" అనఁగా, వారు తనకుఁ దోఁబుట్టిన వాఁడనియున్నారు. నేను వారిగుణములకు లోఁబడి దాసుఁడనై యున్నాను, అని గదా చెప్పినారు. అట్టి వీరుగూడ నో మానసమా! దాస్యమునుఁ బూని ముందర నా సర్వేశ్వరుని పాదములనాశ్రయించి బ్రదుకుమాయనుచున్నారు మొట్టమొదట గుణములలో ప్రవేశించుచున్నారేమి! అనిన యెడల తాము పరమాత్మకు దొరకిన రేవదిగనుక నట్లనాదించుచున్నారు. గుణమును (దారమును) గొని విల్లును వంచినట్లు

౧॥ రా-కి-౪-౧౧.

భగవంతుఁడనుగుణము చేతనే యీ నమ్మాళ్వారులనువంచుకొని
నట్టినది. (ఉయర్వఱయని) భగవంతుని యానందముయొక్క
ప్రమాణమును చెప్పుటకు ప్రారంభించిన వేదములు గూడ
యౌవనము చక్కని యారోగ్యభాగ్యము సకలైశ్వర్యరూప సం
పదలు, తనతో సమానులగువారలకు తానుగురువై పాఠము
చెప్పదగినవిద్య, సమస్తభూమండలాధిపత్యము, గలవాఁడైన
మనుష్యునకుఁ గలయానందమునకు, మనుష్యానందమని పేరు,
ఇంతకు నూఱురెట్లధికమైనదని, మనుష్యగంధర్వానందము,
అంతకు నూఱురెట్లధికమైన, దేవానందము అట్లెయనేకాంత
రములు, చెప్పి అట్టియానందము నూఱుగట్టిన చతుర్ముఖ
బ్రహ్మానందమని చెప్పి, అట్టియానందము నూఱుగట్టిన బ్రహ్మా
నందమని చెప్పియు, ఈయానందగుణమును, ఇట్లు పరిచ్ఛేదము
చేయుటకు వీలులేదయేగదా, ౧ (యతోవాచోనివర్తన్తే) ప
యానందగుణపరిమాణమును నిష్కర్షఁజేయఁజాలక వేదము
లును, వెనుకకుమరలి వచ్చుచున్నవో! యని చెప్పవలసినదిగా
నున్నది. ఒకయానందగుణమిట్లున్నది, తక్కినగుణములన్ని
యునిట్లేగదా! కావుననీయాళ్వారులిట్లే తక్కినగుణములన్ని
యునవాఙ్మనస గోచరములేయని సాధించుచున్నారు. ఉయ
ర్వఱ = శ్రమము, లోకములో నెవడుగాని శ్రమపడక గౌరవమును
సంపాదింపఁజాలఁడు. అట్లే నాభగవంతుని గౌరవము
న్న? అనినయెడల కాదు ఉయర్వఱవుయర్ = శ్రమపడకయే
స్వభావముగనే యతిశయించినగొప్పతనము, కావుననే శ్రీయా

౧॥ తై-ఉ-ఆ-౯.

తవందారులు ౧ (స్వాభావికానవధికాతిశయేశిత్వం) భగవం
తునకు స్వభావసిద్ధమైన నిరతిశయమాతిశయము గల ప్రభుత్వము
ననిపాదించిరి. ఉయర్వు + అఱ = ఉత్కర్షలు యతిశయము పోవు
నట్లు అనఁగా ఒక్కొక్కటిగా నశించుటగాదు భగవంతునియొక్క
యతిశయమును, ఇతరులయొక్క యతిశయమును గూడినక్తి
తేని, సూర్యునియొక్క నక్షత్రములవలె, మిణుగురుపురుగులవలె ము
మీఁదనెక్కిన వానికిఁ గ్రిందనున్న యోగ్యతలవలెను గాని
తెనుగామును పోకయున్నప్పటికిని, కనుపింపనంతగాఁ జేసినని చెప్పఁ
దగినట్లుగానుండుట. ఇట్లు సర్వాతిశయమైయున్నప్పటికిని యతి
శయమునకొక యవధియున్నదా? (సర్వమువలను ఉయర్వఱ = వా
క్కానసగోచరమైన అనఁగా కాలతత్త్వమున్నంతవఱకు ననుభవిం
చుచున్నప్పటికిని ముగియకుండునట్లు అనంతముగానుండునని యభి
ప్రాయము. అయితే (సర్వేక్షయాన్తానిచయాః | పతనాన్తాస్సము
చ్ఛ్రయాః సంయోగావిప్రయోగాన్తాః | మరణాన్తంచజీవితం)
పదార్థములన్నియు నాశనమేయంతముగాఁగలవి. కలయికలు
ఎడబాటులే యంతములుగాఁగలవి, బ్రతుకు చావే యంతముగాఁ
గలదిఅనునట్లున్నదో. అనిన అట్లుగాదు ఇంతపరిమితిగలదని చెప్పు
టకు వీలులేనిదనియేగాని, పెరిగిపెరిగి విఱుగఁబడునదిగాదని
భావము ఇట్లుదరిమీరి పెట్టు కావేరివలె వ్యాపించియున్నయె
డలనికంతయు ప్రయోజనమునకు రాక, యడవి గాకిగిపోవునో
యేమో? యని నర్కైతే, నలం=అనంద గుణము మ---కపడి

౨|| స్తో° ర.

నంతవఱకు పైరుపెట్టఁబడిన ప్రదేశమువలె నంతయుననుభవ
యోగ్యమైయుండును. నలమనఁగా నొకయానందగుణమని కాని
ఆనందగుణసమూహమని కాని, ఆనందావహమగువిభూతియని
కాని, చెప్పవచ్చును. ఉడైయవన్ - కలవాఁడు, అనఁగా నీయా
నందగుణము ఉన్నప్పుడుండి పోవునప్పుడు పోవునదిగాదు. భ
గవత్స్వరూపమునుండి విడఁదీయుటకు వీలుగలదిగాక, స్వరూప
ము ననుసరించియే యుండునదియని భావము, కూరత్తాళ్వానులు
పిళ్లైప్పిళ్లైయాళ్వానులను జూచి, నిర్గుణవాదులవారి కంఠముబట్టి
నట్టువలె భగవంతుని ఆనందముగలఁవాఁడని, యాళ్వారులు
చెప్పినవిధమును జూచితివాయని సాధించినారు. ౧ (సమస్త
కల్యాణగుణాత్మకోఽసౌ । స్వశక్తిలేశోద్ధృతభూతసర్గః । ఇచ్ఛా
గృహీతాభిమతోరుదేహస్సంసాధితాశేషజగద్ధితోఽయం॥) తన
శక్తిలేశముచేత భూతసృష్టియొనర్చి, ఇష్టానుసారములగు నవ
తారములనెత్తి జగదుపకారముఁ జేయునట్టి, సకలకళ్యాణగుణము
లతో నిండినవాఁడని భావము, ౨ (వర్షాయుతైర్యస్యగుణానశ
క్యాః) ఎవనిగుణములు పదివేలసంవత్సరములు చెప్పినను ముగి
యునవికావో! ౩ (ధాతూనామివ శైలేంద్రో గుణానామాకరో
మహాన్) ధాతువులకు పర్వతమువలె గుణములకుఁబుట్టినిల్లై
నవాఁడు ౪ (బహవో నృపకల్యాణగుణాః పుత్రస్యసంతి తే)
ఓ దశరథమహారాజ! నీ కుమారునకు కల్యాణగుణములనేక

౧॥ వి-పు-౬-౫. ౨॥ భార-శాం. ౩॥ రా-కి, ౧౫-౨౧. ౪॥ రా-అ-౨-౨౬.

ములుగలవు, అనియు, (స్వాభావికానవధికాతిశయ సంఖ్యేయకల్యాణగుణగణః) స్వాభావికములైన అనంతమహిమలుగల యనేకకల్యాణ గుణములయొక్క సమూహములుగలవాఁడవు, అని శ్రీ ఆళవందారుల శ్రీసూక్తియందుగలదు.

ఇట్టి గుణములనంతములుగానుండుటవలననే నేను కీర్తించిన మహిమవచ్చునట్లుగానుండునా? పరమాత్మయొక్క దివ్యాత్మస్వరూపము! అనిప్రశ్నిస్తే, ఆ గుణములవలన దివ్యాత్మస్వరూపమునకు మహిమరాదు, దివ్యాత్మస్వరూపమువలననే గుణములకు మహిమవచ్చునట్లున్నది.

ఏవమ్=ఏవంచ: ౧ (యథాసైంధవఘనః) ఉప్పుగడ్డ యెట్లో, అనఁగా నుప్పుగడ్డయందులోపల వెలుపటను భేదము లేక, అంతయునుప్పురుచియముగానున్నట్లు భగవంతుఁడు, జ్ఞానఘనుఁడు, (జ్ఞానమయుఁడు) గానున్నాఁడు, అనఁగా ఉప్పే యుప్పుగడ్డగను,ఉప్పురసముగనునున్నది. ఇటుగుణమునకు ద్రవ్యమునకు (గుణముగలదానికి) అభేదముగనున్నది. అట్లె మధురమే చక్కెరగను,చక్కెరగుణముగనున్నది. ఈ విధముగ (ప్రజ్ఞానఘనఏవ) జ్ఞానమేస్వరూపముగను గుణముగనునున్నది. ఇట్లే ఆనందమేస్వరూపము, ఆనందమే గుణము, ఇదిగలవాఁడు ఏవంచ! అనఁగాఏవమానందస్వరూపుఁడో యనియర్థము, అప్పుడుగుణములు లేక యేస్వభావసిద్ధమహిమగలవాఁడనియుఁ దెలియుచున్నది. ఇట్లుచెప్పుటచే గుణములేనిస్థితి యొకటియున్నదని యూహిం

౧॥ బృ-ఉ-మై-బ్రా.

ప రాదు, ఉప్పు అనునపుడు గుణములేనిస్థితియా? కాదు. ఉప్ప
దనముకలదని యే భావము, దీనికి గుణములు లేనిస్థితియనఁగా
నిరరుచులు చేని స్థితియని యర్థము. అట్లే భగవంతుని విషయ
మునను, అని తెలియునది. అవర్ణ = వాఁడు అనఁగా ఆయానం
దాది గుణములుగలవాఁడు, ఏయానందుఁడు ఆనందముగలవాఁ
డో! అని చెప్పుట. ఏయుప్పు ఉప్పదనముగలదియో! ఏచక్కెర
తీపిగలదియో ఏదీపము దీప్తిగలదియో! ఏరత్నము కాంతిగలది
యో! అని నట్లని భావము, ఇట్టిసర్వేశ్వరుఁడు తనకొనర్చిన
యొకయుపకారమును జెప్పుకొనఁబోవుచు వెనుకటిగుణములను
చే యా తెఁగొఁనుచున్నారు. ఆ యుపకారమేదియనఁగా?
(మయర్వ + అ = సంశయము తీరునట్లు అనఁగా జ్ఞానమునశిం
చునట్లు, ఈయజ్ఞానము మూఁడువిధములుగనున్నది. మొద
టిది దేహమేయాత్మయని తలచుట దీనికే జ్ఞానానుదయమని
పేరు (జ్ఞానముపుట్టకుండుట) రెండవది ఆత్మవేరు శరీరము వేరు
అను జ్ఞానముగలిగి ఈయాత్మ దైవమునకు లోఁబడియుండునది
యని తోఁచనప్పటికిని, మృత్యుమూఁలమును గనుఁగొనఁజాలక కొ
న్ని దేవతలనాశ్రయించినట్లు, భగవంతునకంగములుగనున్న యితర
దేవతల నాశ్రయించుట దీనికే అన్యథాజ్ఞానమని పేరు. (వేరువి
ధముగాఁబుట్టినజ్ఞానము) మూఁడవది స్వతంత్రముగ స్వభోగ్యము
గఁదలఁచుకొని, ఆత్మానందముతో మాత్రము తృప్తుఁడగు
కేవలునిజ్ఞానము. దీనికే విపరీతజ్ఞానమని పేరు. (ఒకవిధముగ
నున్నదానిని మఱియొకవిధముగ దలఁచుట) అనినంబిళ్ళగారు

సాధించుచుండిరి. నమ్మాళ్వారులు సొంతముగ తమకు మోక్షము నాసందేహముతీరినదని చెప్పుకొనునట్లే సర్వేశ్వరుఁడు వీరికి జ్ఞానమును వాసనతోఁ గూడఁ బోఁగొట్టెను.

(మతి, నలం) జ్ఞానమును, భక్తిని, ప్రపత్తిని కొంత నుచెప్పెదరు. భక్తిరూపమైన జ్ఞానమును కృపచేసినాఁడు ఎట్లనగా! పుట్టుకతోడనే చేవగల నల్లగుఱ్ఱము చెప్పినవలె, భక్తితోడనేకూడిన జ్ఞానమును కృపచేసినాఁడని భట్టరుసాధించువిధము. ఈయాళ్వారులకు భగవదనుగ్రహముచేతనే, కర్మజ్ఞానసాధ్యమగు భక్తికలిగినది. అట్టిభక్తియే కైంకర్యమును జేయించునది. లోకములో నొకని కొకఁడుపచారముచేయుట ప్రీతిచేతనేగదా! ఆళ్వారులు, భక్తులా? లేక ప్రపన్నులాయని యెంచవలెనని వారిని గొంతదలఁచఁగా, ఆళ్వారులుప్రపన్నులు. భక్తి వీరికి దేహయాత్రకుగా నేర్పడినది. అనఁగా నొకఁడుబ్రతుకులకు అన్నపానాదులవలె, వీరుబ్రతుకులకుప్రొద్దుఁబుచ్చుకొనుటకునుభక్తియుకైంకర్యమును అనిభావము. ఎట్లనఁగా? మనమందఱముప్రపన్నులముగా (స్వప్రవృత్తిలేనివారముగా)నున్నప్పటికిని, ఒకసంవత్సరముకో లేక ఆఱుమాసములకో జీవనోపాయమునుముందుగసిద్ధపఱచుకొనియుండునట్లు వీరికి ౧(ఉణ్ణుఞ్జోఱుపరుకునీరుంతిన్నుంవెత్త్రిలైయుమెల్లాఙ్గణ్ణనె) తినునన్నము త్రాగునీరు, నములుతాం

౧॥ ౫-౭-౧.

బూలము అంతయు కృష్ణుఁడేగదా! (అరుళినన్)=కృపచేసి నాడు. ఏకారణములేకయే యిట్టి భక్తిరూపమైన జ్ఞానమును భగవంతుఁడు కృపఁజేయఁగాఁ జూచితిని. అంతియేతప్ప అంతకుమునుపును నేనొక యచిత్పదార్థమువలెఁ బడియుంటిని. అనియొకయాభిప్రాయము. (అరుళినన్)=ఇచ్చినాడు పీరడుగ కయున్నప్పటికిని, స్తనములతీపు సహించఁజాలక పాలను క్రింద పిండివేయువారివలె, తనంతటతానే కటాక్షించెను. ౧ (త మక్రతుంపశ్యతి వీతశోకోధాతుః ప్రసాదాన్మహిమానమీశం) తానింతవఱకు నెన్నఁడును దైవమును క్రతువులచే నారాధింప కున్నను ఈశ్వరునియొక్క నిర్హేతుక కృపవలన మహిమావిశి ష్టమగు దైవమునుజూచి దుఃఖరహితుఁడగుచున్నాఁడు. అని చెప్పినట్లు నిర్హేతుకముగా వాఁడునన్ను కటాక్షించుచుండ నేను ను నూరక చూచుచుంటినని భావము. తీసికొనుటకభిప్రా యముఁ గూడలేనివాని కియ్యవచ్చినవాఁడని తెలియుచున్నది తన కృపను తీసికొనువాఁడు గూడలేనివాఁడేనా? అన్నట్లైతే (అయర్వఱుం మదురర్కళతిపతి) = నిత్యసూరులకు ప్రభువు. అనఁగా అట్లుపయోగపడనివాఁడు కాఁడు, వాఁడనుగ్రహించని యెడల మాకు గతియేలేదని చెప్పఁదగిన వారిని ఒకదేశముగనే పెట్టుకొని యున్నవాఁడు. అయర్వు=మఱుపు, అఱుం=లేని అనునపుడు మొదటనే యజ్ఞానములేదని యొకభావము. అజ్ఞా నముండి నశించినది. అనిచెప్పినయెడల, ఈభావముముక్త పురు

౧॥ యు-వె-౧-౬-౪-౨.

షుల కన్వయించుకొనునది (అమరర్ కళ్) = నిత్యసూరులు (స్మృతిలేనివారు) భగవదనుభవమున్నంతవఱకు స్మృతిలేనివారు. భగవదనుభవముతప్పినో ౧ (నచసీతాత్వయాహీనా నచాహ మపిరాఘవ!) ఓరామా! నిన్ను సేవించుచున్నంతవఱకు సీతకు ను నాకును భయములేదు. నీసేవతొలఁగనో! సీతలేదు. నేను లేను, అని లక్ష్మణస్వామిచెప్పినట్లుగా, మేమును స్మృతినొందు వారమే యనిచెప్పువారు. ఇట్టివారున్నట్టి త్రిపాద్విభూతికియజ మానుఁడని తాత్పర్యము. ఇట్లు భగవత్సామ్యమును బొం దినవారిగుంపులో పెరుమాళ్లనను, వీరికిని భేద మెఱుంగు కట్టి నిన లక్ష్మీదేవి కౌస్తుభరత్నము మొదలు కొన్ని గుర్తులచే వా డు శేషి, వీరు శేషభూతులు, అని యెఱుంగవచ్చును. ఇట్టి వారలనేకులుండి, తానొకఁడుగానున్నప్పుడు తనప్రభుత్వము, వీరిననుసరించుకొని పోవలసియుండునదిగదా? అనిన నది అట్లుకాదు. (అధిపతి)=ప్రభువు. అనఁగా నడకను పరీక్షించు టకై గుఱ్ఱమువెంట నేనుఁగును పరుగెత్తించునపుడు ఏనుఁగుఎంత పెద్దదైనను ఎంతపరుగెత్తినను గుఱ్ఱముతో కలిసికొనినట్లుండు నేగాని, దానిజతలోఁజేరఁజాలదు. అట్లే వీరును ఎంతసా మ్యము బొందినప్పటికిని, ఏవిషయమునను చేరియు చేరనట్లు గనే యుందురు. అట్టి సర్వశేషిత్వమును జెల్లించుకొనువాఁ డని భావము. దీనికిమీరున్నట్లు విగ్రహవైలక్షణ్యముఁ జెప్పఁ దలఁచుకొని, ధాన్యమును మఱికొంచెము హెచ్చుగాబోయు

౧॥ రా-అ-౫౩-౩౦.

టకు గోతమును కుదిలించినట్లు క్రిందివిషయమును కుదిలించి అవ౯ = వాఁడు! అని ముందుకుబోవుచున్నారు. అనఁగా నిత్యవిభూతి యోగమునందే విగ్రహవైలక్షణ్యమునుగూడఁ బ్రతిపాదించిరనిభావము. (తుయరఱు) దుఃఖమునుబోఁగొట్టు అనునర్థమును పూర్వకాలపుపెద్దలు సాధించుచుండిరి సకలాత్మ లయొక్క దుఃఖములనుబోఁగొట్టు పాదములని తాత్పర్యము. ఈ సందర్భమున, ఉడైయవరులు. (వ్యసనేషుమనుష్యాణాంభృ శంభవతిదుఃఖితః) మనుష్యులకుఁ గష్టములుగలిగినప్పుడు రాము డు తానుమిక్కిలి దుఃఖముగలవాఁడగుచున్నాఁడు. అనియుం డుటచేత, చేతనులదుఃఖమునకంటె, వారిదుఃఖమును జూచి నందున తనకుఁ గలిగినదుఃఖముగొప్పదియగుటఁబట్టి వారినికష్ట ములనుండితొలగించి తనదుఃఖమును తానుతీర్చికొనినాఁడు. అనఁగా వారలపనిగా, చేసినట్లుగాక తనసొంతపనిగా తానుచేసి కొనినాఁడనిభావము కావున, దుఃఖమునుబోఁగొట్టుపాదలనఁగా చేతనులదుఃఖమును బోఁగొట్టుపాదములని చెప్పుటకంటె, చేతను లదుఃఖముచేఁదనకుఁగలిగిన దుఃఖమును బోఁగొట్టు పాదములనిన బాగుగానుండునని సాధించిరి. వారియజ్ఞానమునశించినయెడల భ గవంతునిదుఃఖమున్ను బోవుననిభావము. (శుడరడి)= తేజో మయములగు పాదములు. ఇది, దివ్యమంగళవిగ్రహయోగమును దెలుపుచున్నది. అప్రాకృతమగు తేజమనిభావము పాలుత్రాగు బిడ్డ తల్లియొక్క సర్వావయవములు విడిచి స్తనములయందునోరుఁ

౧॥ రా-అ-౨-౪౦. ౨॥ ౬-౫.

బెట్టునట్లుగా, వీరును ౧ (ఉత్సేనేమలరుద్దిరుప్పాదం) ప్రశాశ
మానములై తేనెనుస్రవించు, మీపాదములను, అనిపాడించి
నట్లు శ్రీపాదములయందు నోరునుంచుచున్నారు, శేషభూతుఁ
డు శేషి నాశ్రయించుటకేర్పడినదే విధియేగదా! (తొళ్ళుదు)=
సేవించి, అనఁగా నీవునిత్యసంసారివై పడినకష్టమంతయు
దీరునట్లు స్వరూపానురూపమగు కైంకర్యములోనన్వయించి
(ఎழு)=బ్రతుకుమా, ౨ (అసన్నేవసభవతి) బ్రహ్మలేదని చె
ప్పువాఁడులేనివాఁడగుచున్నాఁడు. అనుస్థితిపోయి, ౨ (సన్తమేనం
తతోవిదుః) ఎవఁడు బ్రహ్మయున్నదని చెప్పుచున్నాఁడో, వానిని
ఉన్నవానిఁగా నందఱు తెలిసికొనుచున్నారు. అట్టివారలకోటి
లోఁ జేరునట్లుగాఁ జూచుమాయని తాత్పర్యము, మొదలనే నా
శ్రయించక పోతినేయను దుఃఖముదీరునట్లు కైంకర్యమునకు మొ
దటిదియగుపాదము నాశ్రయించియు జీవించుమాయనుచున్నా
రు. (ఎన్మననే)=నామానసమా! ఇప్పుడు తనమనస్సునిఁ లుప్పుకొ
ని చెప్పుకొనుచున్నారు. ఈభగవత్కైంకర్యముకలుగక మును
పు తానెవరో మనస్సేదియో అనునట్లున్నారు. అదెట్లనఁగా,
ఇద్దరొకపాఠశాలలోఁ జదువఁగా, వారిలోనొకరికి గౌరవముగ
లిగినట్లైతే తక్కినవాఁడు తనకు వానితో నొకసంబంధమును
చెప్పుకొని దగ్గరఁ జేరునట్లు. ౩ (మనఏవమనుష్యాణాం కారణం
బంధమోక్షయోః) మనుష్యులకు బంధమోక్షములఁ గురించి
మనస్సే కారణము, అనునట్లు బహుకాలము బంధమునకుఁ గారణ

౧॥౫-౫. ౨॥తై-ఆ-౬. ౩॥వి-పు-౬-౪౭-౩.

మైనది యిప్పుడు భగవద్విషయములో ముందుబడినిలుచుట చేత దానితో తమకొక సంబంధమునుగోరి, నా మానసమా యనిచెప్పుచున్నారు.

పాశురమును పూర్తిగాఁజెప్పి, (అవన్) వాఁడు అనిచెప్పఁగూడదా? ఒక్కొక్కపాదమునకు (అవన్) (అవన్) వాఁడు వాఁడు అనిచెప్పుటకు తాత్పర్యమేమనఁగా? వీరు ప్రతిపాదించఁదలఁచుకొనిన యీశ్వరత్వము ఒక్కొక్కగుణముచేతనే సిద్ధించుచున్నదని తెలుపుటకుగాను అనియొకయర్థము. లేనిచో నిరతిశయానందముగలవాఁడు ఎవఁడో! వాఁడు నాయజ్ఞానము పోవునట్లు భక్తిరూపజ్ఞానమును ప్రసాదించినాఁడు. భక్తిరూపాపన్నజ్ఞానమును ప్రసాదించినవాఁడు ఎవఁడో! వాఁడు నిత్యసూరులకధిపతి. నిత్యసూరులకధిపతియైనవాఁడు ఎవఁడో! వానియొక్క పాదముల నాశ్రయించుమా! అని ఒక్కొక్కవాక్యమునకు, చేరినట్లర్థము చెప్పవచ్చును. లేనిచో నిరతిశయానందముగలవాఁడెవఁడో వానియొక్కపాదముల నాశ్రయింపుమా! యని ఒక్కొక్కవాక్యమునకు వేరువేరుగాఁ జేర్చుకొనవచ్చును. ౧ (నమః పురస్తాదథపృష్ఠతస్తే) నీకు వెయ్యిపర్యాయములు నమస్కారము, తిరిగియునమస్కారము, ముందునునమస్కారము, వెనుకనునమస్కారము, అంతటనునమస్కారము, అనియర్జునుఁడు చెప్పినట్లని భావము. అయితే ఉయర్వఱవుయర్నలముడైయవన్ అయర్వఱుమమరరకళతిపతి మయర్వఱమతినలమరుళినన్ అనిపాశురము

౧॥ భ-గీ-౧౧-౩౯.

గౌక్కష్టాదములు మాఱవలసియుండఁగా, అట్లుండకుండుటకు కారణమేమనిన? నిరతిశయానందముగలవాఁడు, నిత్యసూరుల కధిపతియైనవాఁడు, నాకు అజ్ఞానముఁబోఁగొట్టి జ్ఞానమునిచ్చినా డు, అనియు ప్రకారస్మృతి అంతేదూరము పోనియ్యనందున, వెం టనే, నిరతిశయానందముగలవాఁడు, అజ్ఞానముఁబోఁగొట్టి సుజ్ఞా నముకృపచేసినాఁడనిసాధించిరి. భగవంతునకు, గుణములేదు, విగ్రహములేదు, విభూతిలేదు, అనువాంగములు నీపాసురముచే ని రసింపఁబడిరి. వారినెదిరించి యేలచెప్పవలయు స్వపక్షస్థాపనమే పరపక్షనిరసనముగదా! కళ్లములో వరిపనలను త్రొక్కించ త్రొక్కించ ముందు మొలిచియున్న గడ్డి తనంతటతానే పోయి నట్లు ప్రతిపక్షులు వెంటనేనిరసింపఁబడిరి. ఈ పాశురమునంద ర్థపంచకమును జూపుచున్నారు. ఎట్లనఁగా, నిరతిశయానంద ముగలవాఁడు, నిత్యసూరులకధిపతి యనుటచే ప్రాప్యవేషము (తనచేపొందబడువానియొక్కస్థితి) అజ్ఞానమునశించునట్లు, అ నుటచే, విరోధినశించినవిధమును, కృపచేసినాఁడు, అనుటచే వా డేసాధనమనియును, నమస్కరించి బ్రతుకుమాయనుటచే, వాని బొందుటచేఁ గలిగినలాభము కైంకర్యమును, నామానస మా! అనుటచేత పరిశుద్ధాంతఃకరణముగలవాఁడే యధికారి యనువిషయమును, ప్రకాశింపఁజేయబడినవి.



మూ॥ మననక మలమఱ మలర్మిశై యెళుతరు ।
మననుణ ర్వళవిలన్ పొఱియుణ ర్వవైయిల ।
నిననుణర్ ముళునల మెతిర్నికళ్ కళివిను ।
మిననిల నెననుయి ర్మికునరై యిలనే ॥ ౨.

ప్ర॥ మననకం=మనస్సునందలి, మలం=మురికియగు కామక్రోధాదులు, అఱ=నశించునట్లు, మలర్=వికసించి, మిశై=పైనైన, ఎళుతరుం=పుట్టుచున్న, మననుణర్వు=మానసికజ్ఞానముచేత, అళవిలన్=నిరూపింపఁబడువాఁడు కాఁడు పొఱియుణర్వవైయిలన్=ఇంద్రియములచే గమనింపఁబడు భౌతికపదార్థములవంటివాఁడునుగాఁడు, ఇనన్=ఇట్లుచేతనాచేతనములవంటివాఁడు కానివాఁడై, ఉణర్మ్ముళునలం=జ్ఞానానందమయుఁడై ఎతిర్=భవిష్యత్కాలమందును, నికళ్=వర్తమానకాలమందును, కళివినుమ్=భూతకాలమందును, ఇననిలన్=సమానుఁడులేనివాఁడు, మికునరై యిలన్=అధికులైనవారును లేనివాఁడు, ఎననుయిర్=నాయొక్కప్రాణము.

తా॥ మనోమలములగు కామక్రోధములు నశించగాఁగలిగినట్టి యోగజ్ఞానముచే నెఱుంగఁదగిన జీవాత్మవంటివాఁడుకాఁడు మఱియు నింద్రియగోచరములగు మన్నునీరుమొదలగు పదార్థములవంటి వాడునుకాడు జ్ఞానపుమయుఁడు, ఆనందమయుఁడు అనిచెప్పఁదగినవాడు వానికి మూఁడు

కాలములయందును సమానుఁడుగాని, అధికుఁడుగాని, ఎవరును లేరు, అట్టిజ్ఞానానందమయుఁడు నాకంతరాత్మగను నాకాధారుఁడుగనునున్నవాఁడు.

వ్యా॥ రెండవపాశురము, మొదటిపాశురములో ౧ (యతోవాఇమానిభూతానిజాయన్తే) ఈభూతములన్నియు నెవరివలనఁబుట్టుచున్నవో! అను శ్రుతిప్రకారముగా, కార్యమగునీగజత్తునుబట్టుకొని కారణమగుపరమాత్మ నుపాసించవలసినదియని చెప్పుటయుఁగాక. ౨(బ్రహ్మవిదాప్నోతిపరం) బ్రహ్మ నెఱింగినవాఁడు పరమునుబొందుచున్నాఁడు, అను శ్రుతిప్రకారము ముందుభగవత్స్వరూపమునుబట్టుకొని తర్వాత కార్యమగు నీజగత్తులోఁ బ్రవేశించుటయుఁగాక, అనఁగా కార్యమునుబట్టి కారణమునువిచారించుటయు, కారణమునుబట్టి కార్యమును విచారించుటయు నను నీ రెండుపక్షములనువదలి, మొట్టమొదట భగవద్గుణములలో నేల వీరు ప్రవేశించవలయుననినయెడల, సర్వేశ్వరుఁడు తనకల్యాణగుణములనుజూపియే తమనువశపఱచుకొనినందున తాముదొరకిన రేవులో ముందర ప్రవేశించి మాట్లాడుచున్నారు. ఆగుణములుగూడ రత్నమునువదలి కాంతివలె, భగవత్స్వరూపమును వదలియుండకుండలనుపడనందున, ఆగుణముల కాశ్రయమైన స్వరూపమును (అవన్) వాఁడు అని మొదటిపాశురములో ప్రసంగమునరిచినారు. అక్కడ ప్రస్తుతమైన దివ్యాత్మస్వరూపము హేయ

౧॥ తై-ఉ-భృ-౧. ౨॥ తై-ఉ-ఆ-౧.

గుణములకు నెదురుతట్టుగనుండుటచేతనేమి, కల్యాణగుణము లకు ముఖ్యస్థానముగనుండుటచేతనేమి, చేతనా చేతనముల కంటె (జీవాత్మలకంటె ప్రకృతికంటె) విలక్షణముగా నుండు నదియని, ఈపాశురముచే, ఆపరమాత్మస్వరూపము ననుభవించుచున్నారు.

(మననకమనిమొదలిడి), రావణాసురుని గొప్పతనమునుఁ జెప్పాలయంతయు శ్రీరాములవారి గొప్పతనమును చెప్పినట్లె నది. అట్లేపరిశుద్ధమగు మనస్సుచేఁగ్రహించఁదగినదియని మొదట జీవస్వరూపమునుజెప్పి, అట్టిజీవునకంటెమిక్కిలి విలక్షణమైనదియనిపరమాత్మస్వరూపమును జెప్పినయెడలబుద్ధికిసులభముగాఁదెలియునని మొదట జీవాత్మస్వరూపమును విచారించి పిదపదానికంటె భగవత్స్వరూపము విలక్షణమైనదనుచున్నారు. అదెట్లనఁగా? మననకం=మనస్సునకులోపల, మనస్సునకు లోభాగము వెలుపటిభాగము లేకుండుటచేమనస్సునందనియర్థము. లేక మనస్సుపరాగర్థవిషయము (పరమాత్మవిషయము) గను, ప్రత్యగర్థవిషయము (జీవాత్మవిషయము) గనువ్యాపించదగియుండుటచేత, నిప్పుడు, ప్రత్యగర్థవిషయమునుమాత్రము, (అకం) లోపల, అనిచెప్పుచున్నారనుకొనవచ్చును. మలం + అఱ=మనస్సులోని మలినములుపోవునట్లు ఆమలినములేవియనఁగా? (కామఃక్రోధోలోభ మోహహర్ష మానమదాగుణాః విషాదశ్చాప్యష్టమః (ప్రోక్తఇత్యేతేమనసోమలాః) కామము, క్రోధము, లోభము, మోహము, హర్షము, మానము, మదము,

విషాదము, అను నీయెనిమిది గుణములును, మనోమల ములు, వీనినిమనోమలములని చెప్పుటెట్లు? ఆత్మదోషములుగా నేలచెప్పఁగూడదు? అనినయెడల, ఆత్మస్వరూపమునిత్యము, ఆయాత్మయొక్క జ్ఞానమును నిత్యముగుటచేత, సంతోషము ఆత్మ నుబొందినదిగాదు, జ్ఞానమునుబొందినదికాదు. అట్లునిత్యమైన యెడల, నాకు జ్ఞానము కలిగినది. నాకు జ్ఞానముపోయినది. యనువ్యవహారము లెట్లువచ్చినవి? అనినయెడల ఆత్మ జ్ఞానస్వరూ పము, జ్ఞానగుణకముగనున్నది. ఆయాత్మయొక్క ధర్మభూత జ్ఞానము (ఆత్మయొక్క గుణమైనజ్ఞానము) వ్యాపించుటకు సాధ నమైనది మనస్సు. అట్టిమనస్సనెడు ద్వారమునుండి వికసించినప్పు డు, జ్ఞానముపుట్టినదనియు అది ముకుళించుకొనునప్పుడు జ్ఞాన ముపోయినదనియు, వ్యవహారముకేగాని, జ్ఞానము నిత్యము. పైజెప్పినదోషములుగూడమనస్సునందుండునవియేగాని ఆత్మనం టవు ఆమనోదోషములు యోగశాస్త్రమునఁ జెప్పఁబడిన యమ నియమాదులచే, అనఁగా బ్రహ్మచర్యము, అహింస, సత్యము పరద్రవ్యములనవహరించకుండుట, నిషిద్ధదానములం బట్టకుం డుట, స్వాధ్యాయము, శౌచము, సంతోషము, తపస్సు, భగవ త్ప్రణిధానము, మొదలగువానిచే నశింపఁగలవు. అఱ= ఇట్లు నశించఁగా నశించగా మలర్=వికసించినదియై. మిక్కై=పైకి పైకి, ఎళుందరుం=చిగిర్చి పెరుగుచున్న మనన్యార్=మానసజ్ఞానము. ఆమానసజ్ఞానముచేత జీవాత్మను గనవచ్చును. అఱివిలన్=అ టు మానసికజ్ఞానముచేతను దెలిసికొనుటకు వలనుపడనివాఁడు

భగవత్స్వరూపము జీవాత్మస్వరూపమువంటిది కాదనుటకు తాత్పర్య మేమనఁగా? ఒకయింద్రియము చేతఁ దెలిసికొనఁదగిన వాఁడుఅని చెప్పుటకు వీలులేదనుట. బంగారునకు బొగ్గునకు తారతమ్యమున్నప్పటికిని, రెంటిని కండ్లతోనే చూడవచ్చును గదా! అప్పుడు ఏకప్రమాణ సామ్యమున్నది. అనఁగా కాంతి, వెల, మొదలగువానిలో బంగారునకు బొగ్గునకు హెచ్చుతక్కువలున్నప్పటికిని చూడఁబడు విషయములో రెంటికి సామ్యము చెప్పవచ్చును. ఎట్లన, బంగారున్ను కంటిచేతనే చూడబడుచున్నది. బొగ్గునుకంటిచేతనే చూడబడుచున్నది. పరమాత్మకును జీవాత్మకును అంతమాత్రపు సామ్యముగూడ చెప్పుటకు వీలులేదనిభావము. అట్లైన, ౧ (మనసాతు విశుద్ధేన) పరిశుద్ధమైన మనస్సుతో పరమాత్మను జూడవచ్చును. అను శ్రుతికి విరోధముకాదా? అనిన యెడల ౨ (నేతినేతి) కాదు కాదు అనఁగా పరమాత్మ ఈవస్తువువంటిదికాదు. ఆవస్తువువంటిదికాదు. ఇంత ప్రమాణము కలదిగాదు అని తెలిసికొనవచ్చునేగాని ఇట్టిదియని నిరూపించి పరమాత్మతత్త్వమును సర్వమును దెలిసికొనుటకువీలులేదని భావము. అట్లుగాక పరమాత్మ జ్ఞానవిషయముగాదుఅని చెప్పినయెడల తత్త్వమేలేదని యేర్పడునుగదా! కావున మనస్సుచేతఁగూడ జీవాత్మవలెఁ దెలిసికొనఁదగినవాఁడుకాఁడు పరమాత్మఅని భావము. అనఁగా చిన్నదానినిఁ దెలిసికొనినట్లు పెద్దదానినిఁ దెలిసికొనుటకు వీలుపడదని భావము. (పొఱియుణర్వవైయిలన్) ఇంద్రియములతోఁ జూడఁదగినపదార్థములవంటివాఁడును కాఁడు

౧॥ ము-౩-౧. ౨॥ బృ-౪.

౧(యమాత్మా న వేద) ఎవనిని ఆత్మ తెలిసికొనలేదో! (యం పృథివీ న వేద) ఎవనిని భూమి తెలిసికొనలేదో! అనునట్లుగా ఈప్రకారము చిదచిత్తులకంటె విలక్షణుఁడని తాత్పర్యము. పుట్టుగ్రుడ్డి వాఁడు పదార్థములఁ జూడలేడు. కండ్లుగలవాఁడును చూడలేఁడు. ఈచూడకపోవుట యిరువురకు సమానమేకదా! అట్లే యచిత్తునకు గోచరము కానట్లువలె చిత్తునకును గోచరము కాలేదని భావము. ఇట్లు జీవప్రకృతులఁ రెంటికంటె విలక్షణుఁడై యున్నప్పుడు, వానినాశ్రయించుటెట్లనిన? ఇనః = ఇటువంటివాఁడు. ఇంతవఱకును చెప్పినలక్షణములుగలవాఁడనిగాని ఇకఁ జెప్పఁబోవులక్షణములుగలవాఁడనిగాని యనిభావము. ఎటువంటివాఁడనఁగా? ఉణర్ముழு నలం = అంతయు జ్ఞానము, అంతయు నానందముగనున్న వాఁడు భగవత్తత్త్వము జ్ఞానానందముల ముద్దగనున్నదియగుటచేత స్వరూపములో జ్ఞానప్రకాశముగాని, ఆనందప్రకాశము కాని లేని తావులేదనిభావము. లేక ఇననుణర్ముழு నలం = అంతయు నానందమయమై యుండును. ఇది మనము సాక్షాత్తుగాఁ దెలిసికొనుటకు వీలులేనందున, ఉపమానముచేఁ దెలిసికొనఁదగినవాఁడు. ౨ (యథా సైన్ధవఘనః) ఉప్పుగడ్డయట్లో అటువంటివాఁడు ౩ (ఆనన్దో బ్రహ్మ) ఆనందము బ్రహ్మ అనియు, ౪ (ఆనన్దమయః) ఆనందముతో నిండినవాఁడు లేక, ఆనందస్వరూపుఁడు, అనియుండుటచేత, భగవంతుఁడు నిరతిశయానంద

౧॥ బృ-ఉ-౫-౭. ౨॥ బృ-ఉ-౬-౬-౫. ౩॥ తై-ఉ-భృ-౬.
౪॥ తై-ఉ-భృ-౫.

మయుఁడనిభావము. ౧ (కడిశేర్ నాఱ్ఱత్తుళ్ళాలైయిన్నత్తున్న కన్ఱుత్తనైత్తు। యొడియామిన్బప్పెరుమయోన్) మంచిపరిమళ రసానందములోనిదుఃఖములేని నిత్యానందమువంటివాఁడా! అనిసాదించిరి. అనఁగా పుష్పములోని పరిమళమును తేనెలో నిరసమును, ఒకచోటచేర్చి, దానిలోదోషములను, అనఁగా కొంతకాలమునకు చెడిపోవుటనశించుట మొదలగు వానితీసివే సిస్థిరముగాఁజేసిచూచినట్లైతే కొంచెముపమానము చెప్పుటకు వలనుపడునేమోయనువిధముగా, అట్లుచేయుటకనుకూలించిన నట్టియుపమానముచే కొంచెము తెలిసికొంటేని తెలిసికొనవ చ్చునేమోగాని స్వభావము గాఁదెలిసికొనుటకు సాధ్యముకా దనిభావము. (ఉణర్ముళునలం) అంతేయుజ్ఞానముగను అంత యునానందముగనునుండును. అనుకూలజ్ఞానమైనప్పటికిని, ఆ నందమనునది, వేఱుగావ్యవహరింపఁదగియున్నదిగదా! (ఎతి ర్నికళ్ కళ్ళివినుమిననిలన్) భూతభవిష్యద్వర్తమానములనెడు మూఁడుకాలములయందును సాటిలేనివాఁడు. మనదర్శనమునకు చిత్తు అచిత్తు ఈశ్వరుఁడు అనుమూఁడుతత్త్వములుమాత్రమే యున్నవి. అందుచిత్తుకంటె అచిత్తుకంటె విలక్షణమైనవాఁడ నిముందేచెప్పఁబడినది. ఇప్పుడుచెప్పినదేమనఁగా? మొత్తము గాదృష్టాంతము చెప్పుటకువలనుపడకున్నను ఎదియోనిఒకవిధ ముచేతనైనదృష్టాంతము చెప్పుటకు వలనుపడునా! అనినయెడల అదియునులేదని, నిర్వహించుచున్నారు. అట్లుగాక శ్రీభట్ట

౧॥ ౭౯౨.

రనువారు. వెనుక సమానదృష్టాంతము లేదనియు, ఇప్పుడున్న ధర్మ్యదృష్టాంతముగూడ లేదని సాధించిరి. నైధర్మ్యదృష్టాంతమనఁగా ౧ (న పరేషు మహౌజసశ్ఛలాదపకుర్వంతి మలిమ్లుచా ఇవ) దుర్మార్గుల కైశ్వర్యమున్న యెడల నితరుల నెట్లు బాధించెదరో అట్లు మహాతేజోవంతులకు బలమున్న యెడల పరులను గాపాడెదరు. అనునట్లు చెప్పుట. ఇట్టివిధమగు దృష్టాంతముగూడ లేనివాఁడని భావము (ఎనదుయిర్) ప్రాణమువంటివాఁడు నాకు ధారకుఁడు. ౨ (యస్యాత్మా శరీరం) ఎవనికి జీవుడు శరీరముగానున్నాఁడో! అనునట్లు ఆత్మను శరీరముగఁ జేసికొని తాను శరీరిగనున్నాఁడని భావము. (మిక్కునర్ ఇల్లైయెన్) తన కధికులైనవారలును లేనివాఁడు. తాను జీవాత్మను శరీరముగాఁ బెట్టుకొని ఆయాత్మకు ధారకుఁడుగను నియామకుఁడుగను తానున్నట్లు తననుగూడ నియమించునది వేఱొక వస్తువేదైనను న్నదా! అనిన యెడల ౩ (న తత్సమశ్చాభ్యధికశ్చ దృశ్యతే) వానితో సమానుఁడు వానికంటె నధికుఁడును లేడు. అనునట్లు వానివంటి వాఁడు వాఁడొక్కఁడే తప్ప వేఱేయేదియు లేదని భావము. చిన చిత్తులవంటివాఁడుగాక మూఁడుకాలములయందును సమానాభ్యధికరహితుఁడై జ్ఞానానందమయుఁడగు పరమాత్మ నాకు ప్రాణము అని యన్వయము. లేనిచో ఈ ప్రకారము నాకు ప్రాణభూతుఁడైన వానియొక్క పాదములను సేవించి బ్రతుకుమా! మానసమా! యని క్రిందిపాశురముతో నన్వయముచేయవచ్చును.

౧॥ మా-కా. ౨॥ బృ-ఉ-౫-౭. ౩॥ శ్వే-ఉ-౬.

మూ॥ ఇలనతుడై యని తెననినై వరియవ ।
నిలనిడై విశుమ్బిడై యురువిన నరువినన్ ।
పులనొడు పులనల నొళివిలన్ పరన్దవ ।
న్నలనుడై యొరువనై నణుకినమ్ నామే ॥ 3

ప్ర॥ ఇలన్ + అతు అదిలేనివాఁడు, ఇతు=ఇది, ఉడైయన్=కలవాఁడు, ఎననినైవరియవన్=అనితలఁచుటకు నలనుపడనివాఁడు, నిలనిడై=భూమియందును, విశుమ్బిడై=ఊర్ధ్వలోకములయందును, ఉరువినన్=రూపవంతమగు నచిత్తు కలవాఁడును, అరువినన్=రూపరహితమగు చిత్తునుకలవాఁడును, పులనొడుపులనలన్=ఇట్లు ప్రమాణగోచరములగుపదార్థములతోఁజేరియున్నను నా పదార్థస్వభావములులేనివాఁడునునై, ఒళివిలన్ పరన్ద=ఒక్కటినిఁగూడవిడువక వ్యాపించియున్న, అన్నలనుడై=ఆయానందముగల ఒరువనై ఒక్కనినే, నామ్=మనము, నణుకినమ్=చేరఁగలిగితిమి.

తా॥ ఇదిలేనివాఁడు అదిగలవాఁడని తలఁచుటకునువీల్లేనివాఁడై అనఁగా సర్వపదార్థములుగలవాఁడై, అధోలోకములయందూర్ధ్వలోకములయందును ప్రకృతిజీవులను తన వశమందుంచుకొని పరమాణుపుమాత్రమైన విడువక సకలపదార్థములయందువ్యాపించియున్నప్పటికిని, అపదార్థములయందలి సుఖదుఃఖములతోనించుకయు సంబంధములేకయున్న యోయానందమయునిమనముపొందగలిగితిమి

వ్యా॥ మూడవపాశురము మొదటిపాశురమునందు ముఖ్యముగా కల్యాణగుణయోగమును, నిత్యవిభూతియోగమును, విగ్రహవైలక్షణ్యమును, అనుభవించి రెండవపాశురముచేత, ఆకల్యాణగుణాదుల కాశ్రయమైన దివ్యాత్మస్వరూపము, చిదచిత్తులకంటె విలక్షణమైనదిగ్గా దేనితో సాటిచెప్పుటకును వలనుపడనదియై యుండునని సాధించిరి. ఈ లీలావిభూతియు భగవత్సంబంధముగలదియగుటచేత, వెనుక జెప్పిన నిత్యవిభూతియోగము మొదలగువానితో దీనియు నొకటిగాఁ జేర్చి సాధించుచున్నారీపాశురమునందు. అయితే, ౧ (నోపజనం స్మరన్నిదంశరీరం) జనసమీపమందున్న యీ శరీరమును దలచనివాఁడై, అనిచెప్పినటులు ముక్తపురుషునకు వెనుకటితనశరీరము తనబంధువర్గము మొదలుగ లీలావిభూతి విషయము స్మరణకే రాదనుచుండ, నీయాళ్వారులకు మాత్రము భగవత్సంబంధమైనదియని లీలావిభూతి, యెట్లుద్దేశ్యము కానచ్చును? అనిన యెడల వీరికిఁగూడ స్వరూపముచేత హేయమైన యీలీలావిభూతి, కర్మప్రయుక్తమగు ప్రీతిచేనుద్దేశ్యము కాలేదు. తదీయత్వాకారముచేతనుద్దేశ్యమైనది. అనఁగా వీరు భగవన్నిర్హేతుకకృపవలన నజ్ఞానమంతయు నశించునట్లు భక్తిరూపమగు జ్ఞానమును బొందినవారగుటచేత మేధ్యామేధ్యవిభాగములేక సర్వమునందును దైవదృష్టియు భగవత్సంబంధజ్ఞానమును గలిగి యున్నారనిభావము. రాజులకు దేశమంతయు తమదిగా

౧॥ ఛాం-౮-౧౨-౩.

నున్నను ఒకచోటఁగొన్ని పూలతోఁటలు వేయించి తాము తమ
భార్యలునుచేరి నీరుఁబోసి పెంచి, కొంతకాలమున కాతోఁటలను
గొట్టివేసి మరల వేయుచు నిట్లు లీలారసముననుభవించుచున్నట్లు
౧ (తిరువిణ్ణకర్చ్చేర్న్దపిరాన్ పెన్ఱేకావు కణ్డేర్ పెరున్దేవుడై
మూవులకు) బ్రహ్మ మొదలు గొప్ప దేవతలుగల యీమూఁడు
లోకములఁగూడ తిరువిణ్ణకర్ అను దివ్యదేశములో వేంచేసి
యున్న సర్వేశ్వరుఁడు వేసినలీలోద్యానములుసుమా! అనిసాదిం
చినటులు సర్వేశ్వరుఁడు లక్ష్మీదేవియు తాము కటాక్షించిన
యెడల నున్నదై లేనియెడల లేనిదై యున్న యీలీలావిభూతిని
స్వలీలలకు విషయముఁ జేసికొనుచున్నారు. అట్లు లక్ష్మీనారా
యణులకు క్రీడోద్యానముగనున్న యీలీలావిభూతిని ఆళ్వారు
లనుభవించుచున్నారు. (ఇలనతుణ్డై యని తెననిన్రై వరియనన్)
అదిలేదు యిదియున్నది, అనితలఁచుటకు వీలులేనివాఁడు. భ
గవంతుఁడు అదిగలవాఁడు అనిచెప్పిన, ఇదిలేనివాఁడనితో
చును, ఏవిధమైనకొలతగఁజెప్పినను. వానియైశ్వర్యమునకుకొ
లతయేర్పడును. పోనిమ్ము, అట్లుకానియెడల, ఒకసూదియు
న్నది, దానిమీఁదనొకకలశము దానిపైనొక పెద్దకుండ, దా
నిపై మేరుపర్వతము అని, చేర్చుటకువలనుపడకున్నను కొన్ని
యనుపపన్నములను తలఁచవచ్చునుగదా! అట్లే భగవంతునిఁ
గూడ, ఇట్టివాఁడు అని తనకుఁదోఁచిన ప్రకారముగాన సంది
గ్ధముగనైనఁ దలఁచవలనుపడదా? అట్లునువలనుపడదు ఏలయన

౧॥ ౫౩-౫.

అట్లు తలచునప్పుడును, అసంగమగువాని, నాకుసరిమిగిలివా
నిగనే తలంచవలసివచ్చును. అది వానివిభూతిసంపత్తులోపము
గును. అయితే వానియైశ్వర్యమును చెప్పువిధమెట్లనిన
(నిలక్ అని) ౧ (పతింవిశ్వస్య) సమస్తమునకు ప్రభువు అను
యింతమాత్రమే చెప్పవలసినది. నిలనిడై భూమినంటను.
అనఁగా పాతాళపర్యంతమునిభాసము, విసుమ్బిణై ఆకాశము
నందు, అనఁగా పరమపదమునకు ఈ సంభాగమంతయునిభాస
ము. ఉరు + ఇనన్ = రూపములుగల పదార్థములుగలవాఁడు
అరు + ఇనన్ = రూపములేని పదార్థములునుగలవాఁడు. అయి
తే, ఇనన్ అనుపదము కలవాఁడనియర్థమిచ్చునో? అనిసందియపడల?
(కారాయినకాళనన్మేనియినన్) వర్షకాలమేఘమువలె నల్లని
దివ్యమంగళ విగ్రహముగలవాఁడు అనునట్లు, ఇనన్ అనుపద
ము క్రిందను పైనను నున్న చేతనాచేతనములు గలవాఁడను
నర్థమిచ్చునని భావము. ఈలీలావిభూతి కొన్నిప్రదేశములుగా
భాగించుకొని మేము మహైశ్వర్యవంతులమని యేలువారిదికాదు
సర్వాధికుఁడగు వానిదియని భావము. ఇట్లు సర్వమును తనవశ
మందుంచుకొని తాను భోగపరవశుఁడై దివ్యచందనమును
(కోయిల్ శాన్దు-శ్రీరంగములోని గంధము) బూసికొని నిత్యవిభూ
తిలో నుండునా? అనినస్త్రైతే, (పులనోడు) ఇంద్రియగోచరము
లగు పదార్థములతో గూడియుండి, అనఁగా నీభూతములకుఁ
గలిగినకష్టము తనకష్టముగా భావించుకొని భూతజాతముతోఁ

౧॥ తై-నా-౧౧.

గలసిమెలసియుండునని భావము. ౧ (దృశ్యతే శ్రూయతేపివా) ఏదికనఁబడుచున్నదో! ఏదివినఁబడుచున్నదో! అనునటులు ప్రత్యక్ష ప్రమాణగోచరములు, శాస్త్రప్రమాణగోచరములు ననగు పదార్థములను, (ఒడు) కూడ, ౨ (తత్సృష్ట్వా తదేవాను ప్రావిశత్) ఆజగత్తును బుట్టించి అందును ప్రవేశమొనర్చెను. అనునటులు జీవులద్వారమునాలోపలఁ ప్రవేశించి వానికినామరూపస్థితులఁగలిగించి ౩ (అంతఃప్రవిష్టశ్శాస్తా జనానాంసర్వాత్మా) సర్వజీవులకులోపల ప్రవేశించినియంతయైయున్నాఁడు. ఇట్లువాఁడు సర్వాంతర్యామియైయున్నయెడల అచిత్పదార్థముల వలనగలుగు లావు, సన్నన, మొదలగుదోషములు చిత్పదార్థములకుఁగలుగు సుఖదుఃఖములు ఆసర్వేశ్వరునకంటునట్లుండునా. అనినట్లైతే, (ఫులనల్క) అట్టిదోషములసంబంధముగలవాఁడు కాఁడు, ౪ (ద్వాసుపర్ణాసయుజాసఖాయాసమానం వృక్షంపరిషస్వజాతే । తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్యనశ్నన్నన్యోఅభిచాకశీతి) జీవేశ్వరులిద్దఱు జ్ఞానమను ఱెక్కలుగలవారై, సమానములైన యపహతపాప్మత్వాదిగుణములుగలవారై, శేషశేషిత్వరూపమగు సఖ్యముగలవారై శరీరమనువృక్షమును నాశ్రయించియుండిరి. వారిద్దఱిలోనొకఁడు అనగా జీవుఁడు కర్మఫలమునను భవించుచున్నాఁడు, రెండవవాఁడగు సర్వేశ్వరుఁడుకర్మఫలము ననుభవించనివాఁడై

౧॥ తై-ఉ-నా-౧౧. ౨॥ తై-ఆ-౬. ౩॥ తై-ఆ-౩-౧౧. ౪॥ ఋగ్వేదము.

అట్లు తలచునప్పుడును, అనంతమగు వానిని, నాకుపరిమితిగలవా నిగనే తలంచవలసివచ్చును. అది వానివిభూతి స్వరూపమునకులోపము గును. అయితే వానియైశ్వర్యమును చెప్పువిధ మెట్లనిన (నిలక్ అని) ౧ (పతింవిశ్వస్య) సముద్రమునకు ప్రభువు అని యింతమాత్రమే చెప్పవలసినది. నిలనిడై భూమినంతను. అనగా పాతాళపర్యంతమని భావము, విసుమ్బిడై ఆకాశము నందు, అనగా పరమపదమునకు ఈ నలభాగమంతయని భావ ము. ఉరు + ఇనక్ = రూపములుగల పదార్థములుగలవాడు అరు + ఇనక్ = రూపములేని పదార్థములునుగలవాడు. అయి తే, ఇనక్ అనుపదము కలవాడనియర్థమిచ్చునా? అనిన యెడల! (కారాయిన కాళనన్మేనియినక్) వర్షకాలమేఘమువలె నల్లని దివ్యమంగళ విగ్రహముగలవాడు అనునట్టులు, ఇనక్ అనుపద ము క్రిందను పైననున్న చేతనా చేతనములు గలవాడను నర్థమిచ్చునని భావము. ఈలీలావిభూతి కొన్నిప్రదేశములుగా భాగించుకొని మేముమహైశ్వర్యవంతులమని యేలువారిది కాదు సర్వాధికుడగు వానిదియని భావము. ఇట్లు సర్వమును తనవశ మందుంచుకొని తాను భోగపరవశుడై దివ్యచందనమును (కోయిల్ శాన్దు-శ్రీరంగములోని గంధము) బూసికొని నిత్యవిభూ తిలో నుండునా? అనినట్లైతే, (పులనోడు) ఇంద్రియగోచరము లగు పదార్థములతో గూడియుండి, అనగా నీభూతములకు గలిగినకష్టము తనకష్టముగా భావించుకొని భూతజాతములతో,

౧॥ తై-నా-౧౧.

కలసిమెలసియుండునని భావము. ౧ (దృశ్యతే శ్రూయతేపివా) ఏదికనంబడుచున్నదో! ఏదివినంబడుచున్నదో! అనునటులు ప్రత్యక్ష ప్రమాణగోచరములు, శాస్త్రప్రమాణగోచరములు ననగు పదార్థములను, (ఒము) కూడ, ౨ (తత్సృష్ట్వాతదేవానుప్రావిశత్) ఆజగత్తును బుట్టించి అందును ప్రవేశమొనర్చెను. అనునటుల జీవులద్వారమునాలోపల ప్రవేశించి వానికినామరూపస్థితులంగలిగించి ౩ (అంతఃప్రవిష్టశ్శాస్తా జనానాంసర్వాత్మా) సర్వజీవులకులోపల ప్రవేశించినియంతయైయున్నాడు. ఇట్లువాడు సర్వాంతర్యామియైయున్నయెడల అచిత్పదార్థముల వలనగలుగు లావు, సన్నన, మొదలగుదోషములు చిత్పదార్థములకుంగలుగు సుఖదుఃఖములు ఆసర్వేశ్వరునకంటునట్లుండునా! అనినస్త్రైతే, (ఫలసలక్) అట్టిదోషములసంబంధముగలవాడు కాడు, ౪ (ద్వాసుపర్ణాసయుజాసఖాయాసమానం వృక్షంపరిషస్వజాతే। తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్యనశ్నన్నన్యోఅభిచాకశీతి) జీవేశ్వరులిద్దఱు జ్ఞానమనుఱెక్కలుగలవారై, సమానములైన యపహతపాప్మత్వాదిగుణములుగలవారై, శేషశేషిత్వరూపమగు సఖ్యముగలవారై శరీరమను వృక్షమును నాశ్రయించియుండిరి. వారిద్దఱిలోనొకడు అనగా జీవుడు కర్మఫలమునను భవించుచున్నాడు, రెండవవాడగు సర్వేశ్వరుడుకర్మఫలము ననుభవించనివాడై

౧॥ తై-ఉ-నా-౧౧. ౨॥ తై. [illegible] ౩॥ తై-[illegible]
౪ ఋగ్వేదము.

ప్రకాశించుచున్నాఁడు. అని చెప్పినట్టులు సుఖదుఃఖాదులసం
బంధములేనివాఁడై యుండును. (ప్రకృతివిలక్షణస్య) జడవస్తువును
గూడ విడువక వ్యాపించిన, అని చెప్పవచ్చును. లేనిచో, జడ
కాలమునుగూడ విడుక వ్యాపించిన, అని చెప్పవచ్చును. (అనన్య
లనుడై యొసవత్తై) అత్యంతకళ్యాణగుణములుగల యొకనిని, నణు
కినమ్) ఆశ్రయించితిమి. భక్తిరూపమగు జ్ఞానమును బొందుట
యేగాక పెరుమాళ్లనుగూడ నాశ్రయించితిమని భావము.
(నామే) మనమేనా! ఇచ్చట, నాం + ఏ = మనమేనా యను యర్థము
అట్లుగాక, ఏ అనునది వ్యతిరేకమునను నర్థమిచ్చును. కావున,
మనమేనా! యనిసందేహము అనఁగా నట్టిసంశయించునట్టి మన
ము భగవంతునాశ్రయించుటయా? ఈ యత్నము కార్యమైన
కర్మాలములునమేనా? లేక ఇది యబద్ధమా? యని ౧ (కిం న
స్యాచ్చిత్తమోహోయం భవేద్వాతగతిస్త్వయం) సీతాదేవి,
హనుమంతునిఁజూచి, ఈ లంకలో రామభక్తుండుండుటకుఁ
గారణమేమి? రావణాసురుఁడే యీ మాయావేషముతో వచ్చె
నా! లేక యిది స్వప్నమా? అటుగాక యీకోటలోని వెదురు
లరంధ్రములనుండి వచ్చుచుఁబోవుచుండు గాలివలన నీ గానము
యు శబ్దము వినఁబడుచున్నదా? యని సందేహించినట్లు
వీరును సంశయపడుచున్నారు. ఏలయన భగవంతుఁడు
నేనీశ్వరుఁడను నన్నాశ్రయించుమనిన యెడల వానినిఁగూడ
సంసారముతో కాపురము లేదఁగొట్టదగిన స్థలోగదా!

౧॥ రా-సు-౪-౨౦.

వెనుక వీరి యహంకార మమకారములున్నయవి. నేను అను పదమునకు నిజమైనయర్థము పరమాత్మ పర్యంతము బోవలసి యుండగా, దేహమువఱకేయన్వయింపఁజేసికొనిగదా వెనుక వీరున్నది! మఱియు భరతునిగుఱించి కైకేయి, రాజా! యని పిలుచునట్లును, శ్రీభరద్వాజ భగవానులు (కచ్చిన్న తస్యాపాపస్య । పాపంకర్తుమిహేచ్ఛసి) ఆపుణ్యాత్ముఁడగు రామున కపకారమొనర్చుటకుఁ దలఁచవుగదా? అనఁగా ఆకైకకు కొడుకై క్రింది కడుపుపుండునుగోయుటకు వచ్చుచున్నాఁడా? యని చెప్పినట్లుగను, ౧ (కచ్చిన్నదుష్టో వ్రజసిరామస్యాక్లిష్ట కర్మణః) పుణ్యాత్ముఁడగు శ్రీరామునకు దుర్మార్గమునర్పఁబూని పోవువాఁడవుకావుగదా? యని శ్రీగుహప్పెరుమాళ్లు చెప్పినట్లుగను లోకనింద్యచరిత్రుఁడనై పుట్టిననేను ౨ (మన్యే ప్రాప్తాస్మతం దేశంభరద్వాజోయమబ్రవీత్) భరద్వాజమహర్షి చెప్పిన యాశ్రమమునకు నేను నాసేనలవారు వచ్చిచేరితిమా? అట్టి పుణ్యక్షేత్రమును నావంటి పాపాత్ముఁడుచేరునా? అని భరతులు సందేహించిన విధముగను నామనస్సు నేనుభగవంతునిఁ బొందితిమాయని ఈ యాళ్వారులు సందేహించుచున్నారు. లేక ౩ (వానరాణాం నరాణాంచ కథమాసీత్సమాగమః) ఆంజనేయా! యడవిలోనుండు వానరులకును నాగరకులగు చక్రవర్తికుమారులకును సఖ్యమెట్లుకలిగినదని సీతాదేవియాశ్చర్యమొందుచు నడుగఁగా, ౪ (రామసుగ్రీవయో రైక్యం

౧॥ రా-అ-౪౫-౭. ౨। రా-౪౯-౪౮. ౩॥ రా-సు-౩౫-౨.

దేవ్యేవం సమజాయత అమ్మా! సుగ్రీవ రాములకు వాలినిగ్రహ మూలముగా సఖ్యమేర్పడినది. శ్రీరాముడు సుగ్రీవునకపి సమూహమునకు ప్రభువుగా నొనర్చెను. [illegible] పుఁడును కూడఁబుట్టినవాఁడునగు లక్ష్మణస్వామి [illegible] డగా దాసుడనంతేవుర కైంకర్యము [illegible] నేర్పడితిని అని, శ్రీ యాంజనేయులు చెప్పిన [illegible] యాళ్వారులిట్టి యనుభవమునకు యోగ్యులగుదురని సంతో షించుచున్నారు. అని మరియొక భావము. (నామే) మనము, భగవత్కథాగంధరహితులమైన యీ యనుభవమునకు దూరస్థు లమగు మనమే యిట్టి యున్నతస్థితి నెట్లందితిమి? యేమాశ్చర్య మో? అని యింకొక భావము.

మూ॥ నామవ నివ నువ నవళివ ళువళెవళ్
తామవ రివ రువ రదువిదు వుదువెదు
వీమవై, యివైయువై యవైనలం తీంగవై
యామవై యాయవై యాయ్నిన్ఱవరే ॥ ౪

ప॥ నామ్=మనము అవన్=వాఁడు ఇవన్=వీఁడు ఉవన్=వానికివీనికి మధ్యనుండువాఁడు అవళ్=ఆమె ఇవళ్=ఈమె ఉవళ్=వీరికిమధ్యనున్నయామె ఎవళ్=ఎవతె తామ్=తాము అవర్=వారు ఇవర్=వీరు ఉవర్=వీరలమధ్యనుండువారలు అతు=అది ఇతు=ఇది ఉతు=వీనిమధ్యనుండునది ఎతు=ఏది వీమవై=ఈసమీపమునందున్నవియు ఇవై=ఇవి ఉవై=ఈమధ్యనున్నవి అవై=అవి నలంతీంగవై=మం

చిచెడ్డలుగానున్నవి. ఆమవై=రాబోవునవి ఆయవై=జరిగిపోయినవి (ఇట్టివన్నియు) ఆయ్ నిన్ఱవర్=అయియున్నవారు అవరే=ఆ భగవానులే.

తా॥ మనము, వాడు వీడు ఈమధ్యనున్నవాడు ఆమె, ఈమె అది ఇది అని పుంలింగములుగా స్త్రీలింగములుగా నపుంసకలింగములుగా, ఏకవచన బహువచనములుగా సార్థకములుగా నిరర్థకములుగా నశ్వరములుగా స్థిరములుగా వర్తమానములుగా భూతములుగా భవిష్యత్తులుగా నింకయు నేయేభేదములుగాఁ జెప్పఁబడుచున్నవో అట్టి చేతనాచేతనములన్నియు వానియధీనముగానున్న వనిభావము. వాఁడు వీడు అది ఇది ఆమె ఈమె అనిమాత్రమే యిటుభాషలయందున్నవి ఈద్రవిడమునందు మరియొకయుంశము కూడ గలదు అనఁగా వాఁడువీడు అనువానికిమధ్య ఉవన్ అనఁగా, ఈమధ్యనున్నవాఁడను నర్థమిచ్చు నొకపదముగలదని గమనించునది. ఉవన్ ఉవళ్, ఉతు, ఇత్యాదికము.

వ్యా॥ నాలుగవపాశురము. క్రిందిపాశురములో వానికిసంబంధించియుండుటచేత వాని గుణములతోఁబాటు లీలావిభూతియు నుద్దేశ్యమనియనుభవించినారు. ఇకమీఁదఁజెప్పఁబోవుపాశురములన్నియు లీలావిభూతి విషయములుగనున్నవి. నిత్యవిభూతియున్నదో! యింగితజ్ఞానముగలదిదైయీభగవంతుని యభిప్రాయము ననుసరించియుండును.

౧ (ఒణ్డొళియాల్ తిరుమకళుమ్ నీయుమేనిలానిఱ్ప) పరమపదమున కంకణహస్తురాలగు తాయారునుమీరును వేంచేసియున్న సన్నివేశమును సేవించి తుచ్ఛమగు నైశ్వర్యాదులవిడిచితిని. అని సాధించినట్లుండుసని పరమపదవైభవమని భావము.

ఈలీలావిభూతియున్ననో కర్మనిబంధనమ్మైన యచిత్తులో గూడినదియై కర్మానుగుణమగు నీశ్వరసంకల్పము ననుసరించుకొన్ని పోవునదియై యున్నది. ఆపరమపదమునకు వచ్చినట్లైతే భగవద్వైభవమును సేవించి సంతోషించుటయేగాని ఆస్థాన శిక్షించవలసినది, శిక్షపొందవలసినది యేదియులేదు. అనన్యశేషత్వమునకు స్వాతంత్ర్యమునకును ఉపకరిప్పట్లైన యీలీలావిభూతియేగనుక ఈరెండును కూడవనియు సర్వము భగవదధీనమనియు యీవిభూతియందేగదా చెప్పవలసియున్నది. ఇక మూడు పాశురములచేత దీనియొక్క స్వరూపస్థితి ప్రవృత్తినివృత్తులన్నియు భగవదధీనములుగా నున్నవనియు జగత్తునకు నీశ్వరునకు శరీరాత్మభావసంబంధముగలదనియుఁ జెప్పి కుదృష్టులనుశూన్యవాదులను నిరసించి వ్యాప్తిసౌకర్యమును తిల్పాలమును జెప్పి నిర్వహించుచున్నారు. అందీనాల్గవ పాశురములో స్వరూపము వానియధీనమనుచున్నారు. స్వరూపము వానియధీనమగుటెట్లనగా? సృష్టికాలమునందు వీనిని సృజించి జీవులద్వారముగా లోపలప్రవేశించి నామరూపములనిచ్చియు

౧॥౪-౧౦

వ్రీళయావస్థయందు నుసిగప్పినయగ్నివలె, సానబట్టుటకుము
న్నున్న రత్నమందలి కాంతివలె తనయందు సూక్ష్మరూపముగ
నిముడుచుకొనియు, నిట్లు కారణదశయందుగాని కార్యదశయం
దుగాని హెచ్చుతక్కువలులేక భరించుచుతనవలన నీజగత్తునకు
స్వరూపస్థిత్యాదులుగలుగునట్లుండుటచేనిసంతయు వానియధీ
నమైనదని తాత్పర్యము. అందులోకములోనిపదార్థముల నొక్కొ
క్కటిగాఁదీసికొని యిదివానిచేనైనది ఇదివానిచేనైనదియని
చెప్పునప్పుడధిక ప్రయాసయగును మిక్కిలిసంక్షేపముగ జెప్పిన
సుఖముగా నెఱుంగ నగియుండదు. కావున దేవాదిపదార్థము
లనునాలుగువిధములుగాఁజేర్చి వానియొక్కస్వరూపము
భగవదధీనమనుచున్నారు. "నామవణ" అని మొదలిడి నేను,
మేము, వాఁడు,వీఁడు,అది,ఇది,ఆమె,ఈమె,యనిచెప్పెడుసమీ
పదూరస్థపదార్థములేగాక మధ్యస్థములగు పదార్థములునుపుం
లింగస్త్రీలింగ నపుంసకలింగ, పదార్థములును, భూత భవిష్య
ద్వర్తమాన కాలములయందలి పదార్థములును, ఏవిగలవో!
(ఆయ్ నిన్ఱ)=ఇట్లు యున్న పదార్థములు. అనఁగా అచిత్తు,
అచిత్తునకంతర్యామియగుజీవుఁడు, జీవాంతర్యామియైనపరమా
త్మ. ఈనఁబూతము మొత్తమునకునువాచకమైనదియీశబ్దము
(అవర్)=వారు అనఁగా ఆసర్వేశ్వరుఁడేయనిభావము. ౧ (ఇ
దం సర్వం బ్రహ్మఖలు) ఇదంతయు బ్రహ్మగదా! అనునట్లు
గను ౨ (తత్త్వమసి) జగత్కారణభూతమగు నా బ్రహ్మమే,

౧॥ ఛాం-౩-౧౪. ౨॥ ఛాం-౬-౮-౧౨.

౧ (ఒణ్డొళియాళ్ తిరుమకళుమ్ నీయుమేనిలానిఱ్ప)
పరమపదమున కంకణహస్తురాలగు తాయారునుమీరు
ను వేంచేసియున్న సన్నివేశమును సేవించి తుచ్ఛమగు
నైశ్వర్యములవిడిచితిని. అని పాడించినట్లుండుటచే పర
మపదవైభవమని భావము.

ఈలీలావిభూతియన్ననో కర్మనిబంధనస్థమైన యచిత్తుతో
గూడినదియై కర్మానుగుణమగు నీశ్వరసంకల్పము ననుసరించు
కొని పోవునదియై యున్నది. ఆపరమపదమునకు వచ్చినచ్చోతే
భగవద్వైభవమును సేవించి సంతోషించుటయొకటే తప్పిన
శిక్షించవలసినది, శిక్షపొందవలసినది యేదియులేదు. అన్య
శేషత్వమునకు స్వాతంత్ర్యమునకును ఉనికిపట్టైనది యీలీలా
విభూతియేగనుక ఈరెండును కూడదనియు సర్వము భగవదధీన
మనియు యీవిభూతియందేగదా చెప్పవలసియున్నది. ఇక
మూడు పాశురములచేత దీనియొక్క స్వరూపస్థితి ప్రవృత్తి
నివృత్తులన్నియు భగవదధీనములుగా నున్నవనియు జగత్తునకు
నీశ్వరునకు శరీరాత్మభావసంబంధముగలదనియుం జెప్పి శూన్యవృత్తు
లనుశూన్యవాదులను నిరసించి వ్యాప్తిసౌకర్యమును తెల్పుట
మును జెప్పి నిర్వహించుచున్నారు. అందీనాల్గవ పాశురములో
స్వరూపము వానియధీనమనుచున్నారు. స్వరూపము వానియ
ధీనమగుటెట్లనఁగా? సృష్టికాలమునందు వీనిని సృజియించి
జీవులద్వారముగా లోపలప్రవేశించి నామరూపములనిచ్చియు

౧॥౩౯-౧౦

వహ్నిశయావస్థయందు నుసిగప్పినయగ్నివలె, సానబట్టుటకుము
న్న రత్నమందలి కాంతివలె తనయందు సూక్ష్మరూపముగ
నిముడుచుకొనియు, నిట్లు కారణదశయందుగాని కార్యదశయం
దుగాని హెచ్చుతక్కువలులేక భరించుచుతనవలన నీజగత్తునకు
స్వరూపస్థిత్యాదులుగలుగునట్లుండుటచేనిదంతయు వానియధీ
నమైనదని తాత్పర్యము. అందులోకములోనిపదార్థముల నొక్కొ
క్కటిగాఁదీసికొని యిదివానిచేనైనది ఇదివానిచేనైనదియని
చెప్పునప్పుడధిక ప్రయాసయగును. మిక్కిలిసంక్షేపముగ జెప్పిన
సుఖముగా నెఱుంగ దగియుండదు. కావున దేవాదిపదార్థము
లనునాలుగుమూఁడువిధములుగాఁజేర్చివానియొక్కస్వరూపము
భగవదధీనమనుచున్నారు. "నామవర్" అని మొదలిడి నేను,
మేము, వాఁడు,వీఁడు,అది,ఇది,ఆమె,ఈమె,యనిచెప్పెడుసమీ
పదూరస్థపదార్థములేగాక మధ్యస్థములగు పదార్థములునుపుం
లింగస్త్రీలింగ నపుంసకలింగ, పదార్థములును, భూత భవిష్య
ద్వర్తమాన కాలములయందలి పదార్థములును, ఏవిగలవో!
(ఆయ్‌నిన్ఱ)=ఇట్లు యున్నపదార్థములు. అనఁగా అచిత్తు,
అచిత్తునకంతర్యామియగుజీవుఁడు, జీవాంతర్యామియైనపరమా
త్మ. ఈసంఘాతము మొత్తమునకునువాచకమైనదియీశబ్దము
(అవర్)=వారు అనఁగా ఆసర్వేశ్వరుఁడేయనిభావము. ౧(ఇ
దం సర్వం బ్రహ్మఖలు) ఇదంతయు బ్రహ్మగదా! అనునట్లు
గను ౨ (తత్త్వమసి) జగత్కారణభూతమగు నా బ్రహ్మమే,

౧॥ఛాం-ఉ-ప్ర-౩-౧౪. ౨॥ఛాం-ఉ-ప్ర-౬-౧౨.

శరీరముతోఁగూడినజీవునకంతర్యామియైనది. అని చెప్పినవిధముగనున్నదనిభావము. మొదటిపాశురమునందు, కల్యాణగుణయోగమును, నిత్యవిభూతియోగమును, విగ్రహవైలక్షణ్యమును, సాధించి, రెండవపాశురమునందు స్వరూపవైలక్షణ్యమునుసాధించిరి. "అవర్" అనఁగా వారు అని చెప్పుటచేత, అట్టి కల్యాణగుణములతోఁగూడిన పరబ్రహ్మమే, అచిత్తుతోటి జీవులతోటి గూడినపరబ్రహ్మయని * సామానాధికరణ్యముచేత నైక్యము చెప్పఁబడినది. ఇట్లగుటచే, స్త్రీపున్నపుంసకభేదము చేతను, పూజ్యపదార్థములు, సర్వసాధారణార్థముల నెడుభేదము చేతను, విలక్షణావిలక్షణభేదముచేతను, భూతభవిష్యద్వర్తమానకాలభేదమువలనగలిగిన విశేషములచేతను, సమస్తచేతనాచేతనములను సంగ్రహించి, వానియొక్క స్వరూపము భగవదధీనమైనదియని నిరూపింపఁబడినది.

---

* వేఱువేఱుగనున్న జాతిగుణము మొదలగు విశేషణములకు నొకటైన అధికరణము, సమానాధికరణము, అనఁగా ఒకటియైన యాధారమనియర్థము ఎట్లనఁగా నల్లకలువ అను శబ్దములో నల్లదనము కలువతనము అను రెండు ధర్మములును కలువయందేయున్నవి. కావున నీనల్లనైనకలువ నల్లకలువయని చెప్పుదురు. దీనికే విశేషణపూర్వపదకర్మధారయ మనిపేరు. రెండువిశేషణములకు నొకవిశేష్యమే యాధారము దీనికైక్యము సిద్ధించును. "తత్త్వమసి" అనుచోట, తత్ = అది, త్వం = నీవు, అసి = అగుదువు. తత్ + త్వం, అని రెండుపదములు. తత్ అనునది బ్రహ్మమును బోధించుచున్నది. త్వం, అనునది బ్రహ్మమును బోధించుచున్నది. ఇచ్చట విశేషణములు ద్వైధగాని, విశేష్యమొకటే బ్రహ్మవిశేష్యము అది, నీవు, అనుపదముల విచారించినయెడల, తత్ = జగత్కారణము బ్రహ్మమే త్వం = జీవాంతర్యామియైన బ్రహ్మము అని యర్థము. దీనిచేతనైక్యము సిద్ధించుచున్నది.

మూ॥ అవరవర్ తమతమ తఱివనఱి వగై వగై
యవరవ రిఱైయవ రెనవడి యడైవర్ కళ్
అవరవ రిఱైయవర్ కుఱైవిల రిఱైయవర్
అవరవర్ విధివழి యడైయ నిన్ఱనవరే ॥ ౫

ప్ర॥ అవర్-అవర్=వారువారు, తమతమతు=తమతమయొక్క, అఱినఱి వగై వగై=తెలివిప్రకారము తెలివిప్రకారము, అవర్ అవర్=తమకిష్టమువచ్చిన యాయా దేవతలు, ఇఱైయవర్+ఎన=ఫలమునిచ్చెడు స్వాములుగా, అడియడైవర్ కళ్=ఆశ్రయించుచున్నారు, అవర్+అవర్.. ఆయా దేవతలు, ఇఱైయవర్=ఫలములిచ్చుస్వాములుగా, కుఱైవిలర్=కొదువలేనివారలై యుండునట్లుగా, ఇఱైయవర్=సమస్తమునకు స్వాములగు భగవానులు. అనఁగా శ్రీమన్నారాయణుఁడనియర్థము. అవర్+అవర్=ఆయాయధికారులు, విధివழి=ఆయాయాగమముల యందు చెప్పిన ప్రకారము, అడైయ=ఫలములను పొందునట్లు, నిన్ఱనర్=వేంచేసియున్నారు.

తా॥ లోకములోనివారలు, వారివారి యోగ్యతానుసారముగా, ఆయా దేవతల నాశ్రయించి, ఆయా దేవతలు తమ కోర్కెల నెఱవేర్చువారని నమ్మియున్నారు. అయితే, ఆ దేవతలుగూడ నెవరికిఁగాని కొదువలేకుండ ఫలముల నిచ్చునట్లుగా, భగవంతుఁడగు సర్వేశ్వరుఁడే వారివారి ద్వారముగనుండి, ఎవరేవిధముగనారాధించి, ఏయేఫల

ములఁగోరిరో, అట్లారాధింపఁబడి, ఆయాఫలములనిచ్చు చున్నాఁడు.

వ్యా॥ అయిదవ పాశురము, ఎల్లపదార్థములయొక్క స్వరూపము వానియధీనమైనట్లుగా నెల్లరరక్షణయు నాసర్వేశ్వరుని యధీనమేయనుచున్నారు. (అనరవర్) ఒకఁడొకగృహమునకు యజమానుఁడైయుండును. ఇంకొకఁడు గ్రామమునకు యజమానుఁడు. మఱియొకఁడొకదేశమునకు ప్రభువు వేఱొకఁడు మూఁడులోకములకు ప్రభువై యుండును. ఇంకొకఁడు పదునాలుగులోకములకు ప్రభువై యుండును. ఇట్లు, ఒకయింటియజమానుఁడు మొదలు, పదునాలుగులోకములకు ప్రభువగువారలవఱకు, కొందఱు రక్షకులుగానుండుటయు, కొందఱు రక్షింపఁబడువారలుగానుండుటయు సనునిదియంతయు నాసర్వేశ్వరుఁడంతరాత్మయై యుండి జరుపుటచేతనే నెఱవేరుచున్నది. అట్లాసర్వేశ్వరుఁడు నెఱవేర్పనియెడల వీరురక్షకులు, కాఁజాలరనుచున్నారు. ౧ (నసమ్పదాంసమాహారేవిపదాం వినివర్తనే। సమర్థోదృశ్యతేకశ్చిత్తం వినాపురుషోత్తమం) సంపదలనిచ్చుటకును, ఆపదలఁదొలగించుటకును నాపురుషోత్తముఁడుదప్ప మఱియొకఁడు సమర్థుఁడుగనఁబడఁడు, అనియు, ౨ (నహిపాలనసామర్థ్యం ఋతేసర్వేశ్వరం హరిం) సర్వేశ్వరుఁడగు నాశ్రీహరికిఁదప్పని తరులకుఁ బాలనసామర్థ్యములేదనియు చెప్పుటచేత రక్షకత్వము శ్రియఃపతియొక్కముఖ్యగుణమైనదని

౧॥ భార. ౨॥ వి-పు-౧-౨౨-౨౪.

తెలియుచున్నది. ౧ (యద్వేదాదౌస్వరః ప్రోక్తో । వేదాంతే చప్రతిష్ఠితః । తస్యప్రకృతిలీనస్య । యఃపరస్సమహేశ్వరః) ఒక బరిణలోనినగను తీసికొని ధరించుకొని మరల నా బరిణలోఁ బెట్టినట్లుగా, వేదముగూడ నోంకారమునుండి వెలిబుచ్చబడి మరల నాయోంకారమునందె యిమిడింపఁబడుచున్నది. అనఁగా హరిః ఓం, అని వేదమును ప్రారంభించి, అంతయు బఠించి నతర్వాత, హరిః ఓం తత్సత్ అనుచుముగింపుచున్నారని భావము. కావున నట్లుసర్వోత్కృష్టమైన యోంకారము, ప్రకృతి అని చెప్పఁబడు అకారములోదాగియున్నది. అట్టి, అకారమునకు, అర్థముగా నేర్పడిన పరుఁడు ఎవఁడో, వాఁడే యీశ్వరులని చెప్పఁబడువారలకెల్ల నీశ్వరుఁడు. అకారము, ధాత్వర్థముచేత రక్షకత్వమును దెలుపుచున్నది. (అక్షరాణామకారోస్మి) అక్షరములలో నకారము నేనైతినని, శ్రీకృష్ణభగవానులు సాధించిరి. కావుననిరుపాధికరక్షకుఁడు సర్వేశ్వరుఁడె. (అవర్ + అవర్)=వారువారు, అనుటచేత, వారియందు తమకుగల యనాదరణముతోఁచుచున్నది. (తమతమతు)=వారివారి యొక్క అనుటచే, సత్వరజస్తమో గుణములలో నెవరికేగుణము ప్రధానముగానుండునో వారాగుణమునకుఁదగినఫలమును గోరుచున్నారు. అనఁగా రాజసులు రాజసఫలమును. సాత్వికులు సాత్వికఫలమును తామసులు తామసఫలమును గోరుచున్నారని భావము. (అఱివఱి)=జ్ఞానము జ్ఞానము, అనుటచే

౧॥ తై-ఉ-న-౧౦.

స్వభావగుణముచే నేర్పడిన జ్ఞానభేధము తెలియుచున్నది. (వ్యక్తి వ్యక్తై)=విధవిధముగానుటచేత మార్గభేదము తెలియుచున్నది. అనఁగా గుణములకుఁదగినట్లు రుచియు, రుచికిఁదగినట్లు ఫలములును, ఫలములకుఁదగిన సాధనములును గలుగుచున్నవనుట. జీవకోటి యెట్లనంతముగనున్నదో! సాధనరుచులును ననంతములుగానున్నవనిభావము. వారివారిగుణములకుఁ దగినట్లాశ్రయించువారును, ఆశ్రయింపఁబడువారునైయుండిరి. లోకములో కొందఱు రజోగుణులు, కొందఱు తమోగుణులు, కొందఱు మిశ్రసత్త్వులుగనుండిరి. జ్ఞానమును, ఆయాగుణములకనుసరించి యుండును. అట్టిదేవతలనే, వారు వారాశ్రయించెదరు. (అవర్ + అవర్ + ఇఱైయవర్ + ఎన్ఱు వారువారే స్వాములనునట్లుగా, (అడియుఱైవర్కళ్) ఆశ్రయించెదరు. అనఁగా నాదేవతలుగూడ దురారాధనలుగలవారై వీరల యోగ్యతానుసారముగా, "బిడ్డను బలియిమ్ము, మేకను బలియిమ్ము" అనియడుగఁగా నట్లియర్పించి, యాదేవతల పాదములకడగంతులు వేయుచుందురు. ఇంతయేగదా వీరలస్థితియని, ఆళ్వారులుకోమువబడుచున్నారు. ఏకేల కొమనఁబడునలయు భగవంతుఁడేగదా యాయాదేవతల ద్వారముగా నట్టిబలుల నిమ్మని గోరుచున్నాఁడు, అని ప్రశ్న చేసినయెడల, వారివారి యోగ్యతానుసారముగ పూజలఁగోరుచున్నాఁడని సమాధానము. వీరుత్తములై యుత్తమారాధనలుచేసెదమనిన భగవంతుడు వద్దననా? "తగుదాసరికి మెడపూసలకు" అని

నట్లు, ఆమెట్టులోనున్న వాఁడు చేయుపూజ, వాఁడు బొందుఫలము, వానిచే నారాధింపఁబడు దేవతయుఁదగినట్లుండును.

పరమవైదిక గోష్ఠియందున్న యాళ్వారులన్ననో! దండము సమర్పించిన మాత్రముననే సాధ్యమగు వస్తువుతో (పెరుమాళ్లతో) సంబంధముగలిగియున్నారు. ౧ (అంజలిః పరమాముద్రాక్షిప్రం దేవప్రసాదినీ) అన్ని ముద్రలకంటెనంజలిముద్రమిక్కిలి శ్రేష్ఠమైనది. ఏలయన త్వరగాదైవానుగ్రహముగలిగించునది, యని చెప్పినట్లు ౨ (కృతాపరాధస్యహితే నాన్యత్పశ్యామ్యహంక్షమం। అన్తరేణాంజలిం బధ్వాలక్ష్మణస్యప్రసాదనాత్) ఓయిసుగ్రీవ! ప్రమత్తుఁడవై శ్రీరాములవారి విషయములో తప్పాచరించితివి. దీనికిపరిహారము లక్ష్మణస్వామిద్వారముగా వారికొనర్చునమస్కారముచేయుటతప్ప వేరేయుపాయములేదని హనుమంతుఁడు చెప్పినవిధముగానున్నది. అనఁగా, సుగ్రీవుడు శ్రీరాములవారితోఁజెప్పిన మేరమీరి కాలాతి క్రమణమొనర్చినందున సుగ్రీవుని శిక్షించుటకై లక్ష్మణస్వామి, కిష్కింధకు వేంచేసి ధనుష్టంకారముఁజేయగా, దానివిని సుగ్రీవుఁడు కంఠములోని మాలను తెంచివైచుటయేగాక కొన్నికోతిచేష్టలుచేసి, దగ్గరనున్నయాంజనేయులతో, వీరెంత పనిచేసినారో చూచితివా? యనిచెప్పగా, ఆంజనేయులు అయ్యా, మనము అపరాధముచేసియుఁగూడ మనతప్పును మనము తెలిసికొనక మాఱికొన్ని స్వల్పకార్యములనుఁగూడ

౧॥ భ-సం. ౨॥ రా-కి-౩౨-౧౭.

చేసితిమి, ఇట్లు పూర్ణముగ నపరాధము చేసినప్పటికి దానికిం బరిహారముగ నీవొక దండమునైన సమర్పించకపోయిన వలనుపడదు సుమా! యని చెప్పినారుగదా! ఇట్టి గుణాధికుండైన వానినింగదా వీరాశ్రయించియున్నారు! ౧ (మామలర్ సీర్ శుడర్ తూపజ్గొణ్డు) మంచిపుష్పము, తీర్థము, దీపము ధూపమును తీసికొని దండము సమర్పించుటకు ప్రయత్నించెదను, అని చెప్పుటయుంగూడ భక్తులకు సాధన శ్రీమయ్యెనదోచు శీలాదిగుణములుగల తత్త్వముగదా! పిరిదాశ్రయమ్మానుమ. (ఆవర నర్తైయవర్ కుఱైవిలర్) = అట్లు కానివారాశ్రయించిన దేవతలు వారు వారు కోరిన ఫలములనిచ్చుటకు శక్తిలేనివారైనారు. అందులకుం గారణమేమనగా? (ఇఱైయవర్) = స్వామిస్థులయియున్నారు, అనంగా, ౨ (పతింవిశ్వస్య) లోకమునకెల్లకును ప్రభువు), అనుసటులు ఆశ్రయించినవారికి ఆశ్రయింపంబడిన దేవతలకు నెల్లరకు నీభగవంతుండే స్వామియైయున్నాడు. (అవావర విధివ్వళియ డైయనిన్ఱనరే) ఆయాదేవతలు వారివారియాగమాదులయందు విధించిన ప్రకారము పూజింపంబడుచున్నను పూజించినవారికి ఫలములిచ్చుటకు సమర్థులగునట్లుగను ఈనస్వామియే అంతరాత్మయై యున్నాడు. లేక యామునాధికారమందు, ౩ (యో యో యాం యాం తనుం భక్తః। శ్రద్ధయార్చితుమిచ్ఛతి) ఏయేభక్తుండు ఏయేరూపముగ భక్తితో సన్నారాధించుటకుం గోరుచున్నాడో! వారివారికావిధముగం బొందునట్లుండెదనని, చెప్పి

౧॥ తిరు-౭. ౨॥ తై-నా-౧౧. ౩॥ భ-గీ-౭-౨౧.

నటులు వేంచేసియున్నారనవచ్చును. విషయాంతరములలో రుచిగాని తల్లిదండ్రులను ద్వేషించియున్నమునకైన నింటికి రాక సత్రాదులలోఁ గాలముగడుపు పుత్రాదులకు వారలకుఁ దెలియకుండునట్లన్నాదులనిచ్చి పోషించు తల్లిదండ్రులవలె సర్వేశ్వరుఁడు ఆదేవతలకుగాని, ఆయాశ్రయించువారలకుఁ గాని, ముఖముజూపక ప్రీతిచే వారివారి కార్యముల నెరవేర్చుటచేత వారాశ్రయించువారుగా వీరు వారికోర్కెల నెఱవేర్చువారుగా నేర్పడినారని ముఖ్యతాత్పర్యము. ఆ సర్వేశ్వరుని వదలిపెట్టినపుడు వీరాశ్రయించజాలరు. వారు ఫలమునియ్యఁజాలరు. ఆయా దేవతా మాత్రములకున్నటువంటి ఫలప్రదానశక్తి, యెంతమాత్రమనఁగా? "అయన్బార్యయిల్ ఆనైపోర్ కు్కరిత్తాం" అనుసట్లున్నది. అనఁగా దక్షిణదేశములో ఐయ్నార్కో వెలయని కొన్ని దేవతాంతరాలయములుగలవు. మ్రొక్కుకొనువారు లక్కయేనుగులు, లక్కగుఱ్ఱములు మొదలగువానిని, ఆకోవెలలముందుంచెదరు. ఇవియన్నియుజేరి ఆఐయ్నారుకు సేనయని వారియభిప్రాయము. అందున్నయేనుగులు, మొదలగునవి యుద్ధమునకెంతమాత్ర ముపయోగపడునో అంతమాత్రము వీరిశక్తియనిభావము.

మూ॥ నిన్రన రిరున్దనర్ కిడన్దనర్ తిరిన్దనర్ ।
నిన్రిలరిరున్దిలర్ కిడన్దిలర్ తిరిన్దిలర్ ।
ఎన్రుమోరియల్వీన రెననినై వరియవర్ ।
ఎన్రుమో రియల్వొడు నిన్ర వెన్దిడరే ॥ ౬

ప్ర॥ నిఱ్పనర్=నిలిచుకొన్నవారు, ఇరుప్పనర్=కూరుచుండిన వారు, కిడప్పనర్=పరుండినవారు, తిరిప్పనర్=తిరుగుచుం డువారు, నిల్లలర్=నిలుచుకొననివారు. ఇరుప్పిలర్=కూ రుచుండనివారు కిడప్పిలర్=పరుండనివారు, తిరిప్పిలర్= తిరుగనివారు, అనఁగా నివృత్తిప్రవృత్తి సంపన్నులుగల సమ స్త చేతనా చేతనపదార్థములును, ఎప్పొరుళ్=ఎప్పుడు ను, ఓర్ + ఇయల్వు + ఇనర్=ఒకేవిధమగు స్వభావము గలవారును, ఎననినైవు=అనితలఁచుటకు అరియనర్= దుర్లభుఁడై, ఎప్పొఴుదుమ్=ఎప్పుడును, ఓరియల్వాననిన్ఱ= లోకవిలక్షణమైన స్వభావముతోనుండిన, ఎమ్బెరుమాన్=మా స్వామి, (ప్రవృత్తి నివృత్తులుగల పదార్థములన్నియు వేదప్రతిపాద్యుఁడగు భగవంతుఁడే.) ౹౹

తా॥ లోకములోని పదార్థములన్నియు, నిలుచుట, కూరుచుం డుట, పరుండుట, తిరుగుట-యను ప్రవృత్తిని, వానికియు నిలువకుండుట, కూరుచొనకుండుట, పరుండకుండుట, తి రుగకుండుట-అను నివృత్తినిఁ బొందియున్నవి. భగవంతుఁ డన్ననో ఇటువంటి స్వభావముగలవాఁడని చెప్పుటకు వల నుపడని వాఁడని అనఁగా లోకాతీతమైన స్వభావముగల వాఁడని, వేదములచేఁ బ్రతిపాదింపఁబడుచున్నాఁడు. చేత నా చేతనములయొక్క స్వరూపములు వానియధీనమైన విధముగనే, ఆచేతనా చేతనములయొక్క ప్రవృత్తి నివృ త్తులును, అనఁగా నవికదలుటయు కదలకుండుటయు నా భగవంతుని యధీనములేయని తాత్పర్యము.

వ్యా॥ ఆఱవపాశురము, క్రిందిపాశురములో లీలావిభూతియొక్క స్థితిగూడ భగవత్సంకల్పాధీనమని సాధించిరి. ఈపాశురములో నాలీలావిభూతియొక్క ప్రవృత్తియు (కదలిక) నివృత్తియు (మరలుట) వానిసంకల్పమున కధీనమేయనుచున్నారు. "నిఱ్పనర్" అని మొదలిడి నిలుచుట, కూరుచుండుట, పరుండుట, తిరుగుట, అను వీనికి, ప్రవృత్తియని పేరు. నిలువకుండుట, కూరుచొనకుండుట, పరుండకుండుట, తిరుగకుండుట, ఆగు వీనికి నివృత్తియని పేరు. జాతినిబోధించుశబ్దము వ్యక్తిపర్యంతమన్వయించునట్లుగా, ఈ ప్రవృత్తి నివృత్తులకువాచకమైనయీశబ్దముగూడ, అపర్యవసానవృత్తిచేత (ఆప్రవృత్తి నివృత్తులుగల పదార్థముల పర్యంతమేగాక యాపదార్థములకు నాధారభూతుఁడైన పరమాత్మ పర్యంతమునన్వయించుటచేత) భగవత్పర్యంతము పోకనిలువదు. అయితే నిచ్చట. ౧ (అరుణయైకహాయన్యా పింగాక్ష్యా సోమం క్రీణాతి) పచ్చనికన్నులును నెఱుపురంగుగలయావుతో యజ్ఞోపయోగమగు సోమలతను గొనుచున్నాఁడు, అనునప్పుడు అచ్చట నెఱుపురంగుగల యావనితోఁ జెప్పుచున్నను, ఎఱుపురంగేముఖ్యముగ నేర్పడినట్లు, ఇచట నాపదార్థములకంటె నా పదార్థములయొక్క ప్రవృత్తి నివృత్తిరూపములగు కార్యములే ముఖ్యములని చెప్పువారునుగలరు. కాని, అట్లు, చెప్పినపుడు ● సామానాధికరణ్యము సిద్ధించదు. కావున,

---

౧॥ యజు-వే-కా-౬-ప్ర-౧-పం-౪౫. ● సామానాధికరణ్యమును గుఱించి. ౪ పా. వ్యాఖ్యానము చూడుము.

నిలుచుకొనుట, కూరుచుండుట అను నిశ్శబ్దములు, నిలుచుట, కూర్చుండుట మొదలగు నివనలఁజేయుజీవుల పర్యంతమర్థమిచ్చి, యాజీవుల కాధారమగు పరమాత్మ పర్యంతము నర్థమిచ్చుచున్నవి. ఎట్లనఁగా, గోవు, అనునపుడు నాలుగు పాదములు, తోక, కలిగిన యొకయాకారమును మాత్రము తెలియఁజేయుచున్నది. బాగుగా యోచించినయెడల, ఆయాకారముతోఁగూడిన యొకజీవునిఁదెల్పుచున్నది. అనఁగా గోశరీరుడై, గోవులోనున్న జీవుని దెల్పుచున్నది. అట్లే మఱికొంచెము యోచించినయెడల, ఆజీవుఁడేశరీరముగాఁగలిగి యాజీవాంతర్యామియైన పరమాత్మను బోధించుచున్నది. ఇదియే పూర్వమగునర్థము. కావుననేసమస్త శబ్దములును భగవంతునిఁదెలుపుచున్నవని వేదాంతులయభిప్రాయము-కావున విశిష్టవస్తువునే తెలుపుచున్నదనిభావము. సరియే ప్రవృత్తి వానియధీనముగానున్నప్పటికి, నివృత్తికిఁగూడవాఁడేకావలయునా? అనియెంబారును నొకరడుగఁగా స్వర్గలోకమునుండి జారిపడు త్రిశంకు మహారాజునుజూచి, యొకశక్తిమంతుఁడు (విశ్వామిత్రుఁడు) నిలువుమనుచ్చట! నన్నతోడనే నిలిచినసంగతి చూచితివిగదా! అట్లే నివృత్తికిఁగూడవాఁడు కావలయునుసుమా! అనిసాధించిరి. (ఎన్దుమోరియల్వినర్ + ఎన + నినై వరియవర్) ఇట్లనేకప్రకారములుగలిగియుండుటచేత కాలతత్త్వమున్నంతవఱకు విచారించినను నిటువంటి స్వభావముగలవాఁడని తెలిసికొనుటకుఁగూడ వీలులేనివాఁడు. (ఎన్దమోరియ ల్వ్యాదునినై-ఎప్పుడునునిట్టి

లోకవిలక్షణమైన స్వభావముతో నున్నవాఁడైన (తిడర్)= దృఢప్రమాణ ప్రతిపాద్యుఁడు. అనఁగా నపౌరుషేయమైన వేదముచేఁ బ్రతిపాదింపఁబడు స్వామియనిభావము. (ఎన్ + తిడర్) నాయొక్క వేద ప్రతిపాద్యుఁడగు స్వామియనుట యెందులకనఁగా? ఇట్లు మిక్కిలి దృఢమగువేదముచేత ప్రతిపాదింపఁబడుటను, ఆళ్వారులు తమలాభముగా భావించుచున్నారు.

మూ॥ తిడవిశు మ్బెరివళి నీర్ నిల మివైమిశై ।
పడర్ పొరుళ్ ముఴువదుమా యవైయవై తొఱుమ్ ।
ఉడల్మిశై యుయిరెన కరన్దు ఎఙ్గుమ్బరన్దుళన్ ।
శుడర్మికు శురుతియు ళివైయుణ్డ శురనే ॥ ౭

ప్ర॥ తిడమ్=దృఢమైన, విశుమ్బు=ఆకాశము, ఎరి=అగ్నియు, వళి=వాయువును, నీర్=జలమును, నిలమ్=భూమియును, ఇవైమిశై=వీనినాశ్రయముగాఁగొని, పడర్=వ్యాపించిన, పొరుళ్ ముఴువదుమ్=భౌతికపదార్థములన్నియు, ఆయ్=తానేయనునట్లుపాదానమై, అవై యవై తొఱుమ్=ఆయాపదార్థములతోఁడ, ఉడల్మిశై=శరీరమునందు, ఉయిరెన=ఆత్మవ్యాపించిన విధముగా, కరన్దు=వ్యాపించి, ఎఙ్గుమ్బరన్దు=ఇట్లు సకలపదార్థముల యందన్తర్బహిర్వ్యాప్తిఁజేసినవాఁడై, శుడర్=తేజస్సుచేత, మికు=అతిశయించిన; శురుతియుళ్=వేదమునందు, ఉళన్=ఉన్నవాఁడు (ప్రతిపాదింపబడువాఁడు) ఇవై=ఈపదార్థములనన్నిఁటిని, ఉణ్డ=ప్రళయకాలమందు మ్రింగిన, శురన్=దేవుడు.

తా॥ ఆకాశాగ్ని వాయుజలభూరూపములైన భౌతిక పదార్థములన్నియు తానేయని చెప్పునట్లుపాదానకారణుఁడై, శరీరమందాత్మవ్యాపించినవిధముగనాపదార్థములయందు వ్యాపించుటయేగాక, సర్వవ్యాపకుఁడున్నై యున్నాఁడని యు, అపౌరుషేయమగుటవలన ప్రమాణమైన వేదముచేతఁ బ్రతిపాదింపఁబడిన సర్వేశ్వరుఁడే యీజగత్తునంతయు మ్రింగిసృష్టిస్థితులఁ జేయుచున్నాఁడు.

వ్యా॥ ఏడవపాశురము "తిడవిసుమ్బు" అనిమొదలిడి భావిప్రతిసన్ధాన న్యాయముగా (ముందుఁజెప్పఁబోవు నర్థమును మనస్సులోనుంచుకొని) క్రిందసామానాధికరణ్యమును సాధించిరి. దానిచేత ఫలించినది శరీరాత్మ భావసంబంధము అని చెప్పవచ్చును. లేక, "నామువర్" అను పాశురములోఁ జెప్పఁబడినవై యధికరణ్యము (ఆయాదేవతలకును నంతరాత్మయై వేరువేరు దేవతలనియనఁకొనదగినస్థితి) చేతను నేర్పడినది ఐక్యమే. దానిచేతను ఫలించినదియు శరీరాత్మభావమేయని చెప్పినను చెప్పవచ్చును. [1] (అనేనజీవేనాత్మనాను ప్రవిశ్యనామరూపేవ్యాకరవాణి)జీవాంతర్యామియై నామరూపములనొసగ్చెదను. అనునట్లు, భూజలాగ్నిరూపముగనున్న యుచిత్తుద్వారముగా బ్రవేశించి, వస్తువులుగ, పేర్లుగలవిగ, సృజించినపదార్థములన్నియుఁ దాను, అనిచెప్పఁదగినట్లుండినప్పటికిని "మట్టిమయమగుకుండ" అనిచెప్పునట్లుగాకుండ, [2] (అన్తః ప్రవిష్ట

౧॥ ఛాం-౬-౩-౨. ౨॥ తై-ఆ.

శ్శాస్తా జనానాం సర్వాత్మా) సర్వజీవాంతః ప్రవిష్టుఁడై సర్వాత్మలశిక్షించువాఁడు, అనిచెప్పినటులు అందఱికని, అంతర్యామియై వీనిని నియమించునప్పుడు-ఈశరీరము నకీయాత్మభారకుఁడు శేషియును నై యున్నట్లువలె. ౧ (యస్యాత్మాశరీరం) ఎవనికి జీవుఁడు శరీరమో. ౨ (యస్యపృథివీ శరీరం) ఎవనికి భూమిశరీరమో అనిచెప్పినట్లు తాఁను చేతనా చేతనములరెంటికిని ధారకుఁడై, నియమించువాఁడై, శేషియై యుండి నిర్వహించుకొని పోవుచున్నాఁడని క్రిందఁ జెప్పినసామానాధికరణ్యమునకేర్పడిన శరీరాత్మభావమని సాధించుచున్నారు. అట్లైన నొకదానియందొకటి యుండినయెడల శరీరాత్మ భావమని చెప్పవచ్చునా? అనినయెడల, నంతమాత్రముచేతనే శరీరాత్మభావసంబంధమేర్పడదు. ఎట్లన, చెట్టునందు దేవదత్తుఁడున్నాఁడనునప్పుడు శరీరాత్మభావములేదు. చెట్టుదిగివచ్చినపుడు దేవదత్తుఁడు వేరే చెట్టు వేరే అట్లువిడదీయుటకు వీలు లేకయుండవలయును. ఒకవ్యక్తియందున్న జాతిగుణములువిడఁదీయుటకు వలనుపడవు గనుక, అచ్చట శరీరాత్మభావమున్నదా? అనినయెడల నచ్చటనులేదు. జాతిగుణములు ద్రవ్యములుగావు. గనుక, ద్రవ్యములుగానుండి విడఁదీయుటకువలనుపడని యాధారాధేయభావ, నియన్తృనియామ్యభావ, శేషశేషిభావము లెచ్చటఁగలవో! అచ్చట శరీరశరీరిభావమున్నదని సిద్ధాంతము.

౧॥ బృ-ఉ-౫-౭. ౨॥ ౹-ఉ-౫-౭.

తిడవిశుప్పు=దృష్టమైన యాకాశము. తిడమనగా దృఢమని యర్థము. కావున నాకాశపదమునకుఁ జెప్పిన మొదల, దృఢమైనయగ్ని, దృఢమైనగాలి, అని యీ విధముగఁ జెప్ప వచ్చును. అట్లుగాక, ౧ (ఆత్మన ఆకాశస్సంభూతః) అను నాత్మ వలన నాకాశముత్పన్నమైనది. ఆకాశము నుండి వాయువుత్పన్నమైన ది, యనియుండుటచే నన్నిభూతములకంటె మొదటిదిగా నుం డుటయేగాక శక్తిసంభూతములు పోయినను నిత్యకాలముం డునది, గావున, దృఢమైనయను విశేషణము, ఆకాశమునకు మాత్రమే చెప్పవచ్చును. మఱియు ౨ (సత్వాన్యేవభూతాని) నాలుగుభూతములనియు, ఆకాశమును లేదనియుఁ జెప్పులోకా యతికులను నిరసించుటకై దృఢమైన యాకాశము లనిన దిం చుచున్నారు. “ఇన్నిమిన్నైవడిని సాంగల్పీ ముఖ్యనతుమాయః” ఇట్టిపంచభూతముల యాంత్రియముగానగు పదార్థములన్నిటి ని సృష్టించి, ౩ (బహుస్యాం) నేను విశేషముగా నయ్యెదను, అని భగవంతుఁడు సంకల్పించినటులు వైదికప్రయోగము, అటులేపిరును “ముఖ్యవతుం+ఆయ” అంగేయు తానెయయి అనిసాదించుచున్నారు. “అన్వైయవైత్యోఁటుం”=ఆయాపదార్థ ములతోఁటి, ఆపదార్థములలో వ్యాపించునప్పుడు, పెక్కుదూల ములకు నొకస్తంభమున్నట్లుగానుండక, జాతి ఒక్కొక్కవ్యక్తి యందును పూర్ణముగవ్యాపించియున్నట్లువలె, అన్నిటియందు ను వేరువేరుగాఁగొదువలేక వ్యాపించియుండును. “ఉపన్నా...

౧॥ తై-నా-౧౧. ౨॥ శా-౬౫. ౩॥ తై-౨,౬.

యుయిర్ + ఎన"=ఈ శరీరమునకు, ఆత్మ, ధారకుఁడై నియామకుఁడై, శేషియై యున్నట్లువలె, చేతనాచేతనములకన్నిటిని, తాను ధారకుడు, నియామకుడు, శేషియునై, "శరన్దు= వ్యాపించియుండి, ఇట్లువ్యాపించియున్నను, ౧ (యమాత్మాన వేద) తనయందున్న యెవనిని, జీవుఁడు, తెలిసికొనజాలఁడో! అనునట్లు, ఎవ్వరికిని కంటికిఁగనుపించనివాఁడై యుండును. "ఎఙ్గుమ్బరన్దు" అంతటను వ్యాపించి ౨ (అన్తర్బహిశ్చతత్సర్వంవ్యాప్య) లోపల వెలుపలదానినంతయును వ్యాపించి, అనునటులు కాల్చిన యినుపముద్దలో నంతటను నగ్నివ్యాపించిన విధముగ వ్యాపించినవాఁడై, ఇట్లు వ్యాపించియున్నాఁడనుటకుఁ బ్రమాణమేమనఁగా? "ఉళన్ శుడర్మికుశురుతియుళ్" అపౌరుషేయమై నిర్దోషమైన వేదమ్ముచేతఁ బ్రతిపాదింపఁబడువాఁడై యున్నాఁడు. ప్రత్యక్షము, అనుమానమ్ము, అనుప్రమాణములువలె వేదము హేతువాదములచేఁగొట్టఁబడునది కాదు గావున, "శుడర్మికుశురుతి" మిక్కిలిప్రకాశించునట్టివేదమని సాదించిరి. అనుక్రమణికదప్పకుండ నిత్యముగా వినఁబడునదిగావున శ్రుతియని సాదించిరి. ఇట్లు వేదముచేఁ బ్రతిపాదింపఁబడినవాఁడెవఁడనఁగా? (ఇవై యుణ్డశురన్)=ప్రళయకాలమున నీ పదార్థములన్నిఁటిని మ్రింగిన దేవుడు. మొదట సృష్టిస్థితులను వానికార్యములుగా సాదించి సంహారము మఱియొకనికార్యమనినయెడల నీశ్వరత్వమునకు లోపమువచ్చును. కావున, ఎవఁడు సృష్టిస్థి

౧॥బృ-ఉ-౫-౭. ౨॥తై-నా-౧౧.

తులఁజేసినా! వాఁడే సంహారముఁ జేసినవాఁడని భావము. సృ
ష్టిసంహారములను బ్రహ్మాదులె చేయుచున్నారనియు గొందిచువా
ఫుగలవారలు నిరశింపఁబడిరి. శివపరత్వము, లినటచేత అస్త్ర
దిక మర్యాదలోఁబోవులో కాయతినంగు నిరసింపఁబడెను.
"ఉడనిక్కైయియుర్" = శరీరములో వ్యాప్తుడై, వ్యాప్తము,
అనుటచేత, స్వరూపతాదాత్మ్యమును (స్వరూపైక్యమును)
జెప్పువారలు నిరసింపఁబడిరి. పలుమాఱు స్వరూపైక్యముఁ జెప్పు
వారికి సామానాధికరణ్యాంతరణము సిద్ధింపదు. ప్రవృత్తినిమిత్త
భేదములుగల శబ్దములకు, ఒక యర్థమునందు బోధకములుగవల
యునని, సామానాధికరణ్యలక్షణము, స్వరూపైక్యముఁ జెప్పు
నప్పుడు ప్రవృత్తినిమిత్తభేదము లేదు. "సుడర్ మిగు సురుతి యు
ళ్, ఉళన్" అనుటచేత నాగయోగము నాకామలయాంతా జె
ప్పఁబడిన పరత్వము, లక్ష్మీసంబంధము వెల్లడింపఁబడినవి.

మూ॥ సురరఱి వరునిలై విణ్ ముతల్ ముళువదుమ్ ।
వరన్ముతలాయ వై ముళుతుణ్డ పరపరన్ ।
పుర మొరు మూన్ఱెరిత్తమరర్ క్కుమ్ అఱివియన్ఱు ।
అరనయన్ ఎన వులకళిత్త వమర్ందుళన్ ॥

ప్ర॥ సురర్ = దేవతలకు (బ్రహ్మాదులకు) అఱివరుం = తెలిసికొ
నటకు శక్యముగాని, నిలై = స్థితిగల, విణ్ముతల్ = ఆకాశ
ము మొదలుగ, ముళువతుం = సమస్తమునకు (సమష్టి
రూపములైన సమస్తవస్తువులకు) వరన్ముతలాయ్ = శ్రేష్ఠ
మైన కారణమై అవై = వానిని, ముళుతుం = మొత్తముగ

(నిశ్శేషముగ) ఉణ్డ=మ్రింగిన (భుజించిన) పరవరన్=ఉత్తములగు దేవతలకన్న నుత్తముఁడగు భగవంతుఁడు. అరన్=రుద్రుఁడు, అయన్=బ్రహ్మ, ఎన=అనునట్లు, (అట్టి ప్రసిద్ధిగలుగునట్లు) పురంఒరుమూన్ఱు=శ్రేష్ఠములగు త్రిపురములను ఎరిత్తు=తగలఁబెట్టి, అమరర్క్కు=దేవతలకు అఱివు=జ్ఞానమును, ఇయమ్బి=ఉపదేశించియు, ఉలకు=లోకములను, అళిత్తు=సంహరించియు, అమైత్తు=పుట్టించియు, ఉళన్=ఉన్నవాఁడు (ఆబ్రహ్మాదుల కంతర్యామియైయున్నాఁడు.)

తా॥ అట్టి వేదవేద్యుఁడైన పరాత్పరుఁడే బ్రహ్మాదిదేవతలకును నిట్టిదని తెలిసికొనశక్యముగాని మూలప్రకృతికిని, కారణభూతుఁడై, సకలమును సంహరించువాఁడునై యున్నాఁడు. వాఁడే రుద్రాంతర్యామియై త్రిపురదహనమొనర్చియు లోకములసంహరించియు హరుఁడని చెప్పఁబడుచున్నాఁడు. మఱియువాఁడే బ్రహ్మకంతర్యామియై దేవతలకు వైదికజ్ఞానమునుపదేశించియు, లోకములను బుట్టించియు బ్రహ్మయనియుఁ జెప్పఁబడుచున్నాఁడు.

వ్యా॥ ఎనిమిదవపాశురము పరర్ అనిమొదలిడి, వేదములచేఁ బ్రతిపాదింపఁబడువాఁడు, వాఁడేయనియు, సర్వశరీరియైనవాఁడు, వాఁడేయనియు, నొక్కనిఁగుఱించియె చెప్పుచున్నారు. వారు, వారు, వేఱు వేఱుగ నొక్కొక్క కార్యమును నెఱవేర్చుకొని పోవుచుండ నందఱనుగుఱించి చెప్పక ఒక్కని

నే చెప్పవలెను? ఉదాహరణముఁ జూపుము. బ్రహ్మ సృష్టిఁ
జేయసమర్థుఁడై యున్నాఁడు. రుద్రుఁడు సంహారముఁ జేయ
సమర్థుఁడైయున్నాఁడు. ఇట్లుండ వీరినందఱిని, ఒకవ్యక్తియం
దెయారోపించి చెప్పినయెడలఁ బక్షపాతముగాలేదా? అనిన
యెడల పక్షపాతముచేత నందఱకును నొకవ్యక్తియే కారణ
మని చెప్పినవాఁడనుగాను ప్రమాణములను విచారింపఁగాఁ గార
ణత్వము మొదలగునవి, ఆయాదేవతలయందు మాత్రమే నిలు
వకుండుటచేత మూలకారణభూతుఁడొక్కఁడేయని చెప్పుచు
న్నానని సాధించుచున్నారు. "శుభాశ్రయనిత్యవిభూతిమన్మ
థ్యుపమం" బ్రహ్మాదిదేవతలచేతఁగూడ నిట్టిదియని తెలిసికొన
శక్యముగాని మూలప్రకృతి మొదలు సకలపదార్థములకును,
ఇచ్చట, ఆకాశమును మూలప్రకృతియని చెప్పుటకుఁ గారణ
మేమనిన? ౧ (అక్షరమంబరాన్తధృతేః) ఆకాశమునకుఁ గార
ణము అక్షరశబ్దవాచ్యమగు బ్రహ్మము. ఏదువలననగా?
ఆయాకాశమును ధరించుటవలన, అనియు, గార్గీవిద్యయందు.
౨ (కస్మిన్నుఖల్వాకాశ ఓతశ్చ ప్రోతశ్చ) ఆకాశము ఎవని
యందు పడుగుపేకగా, నిమిడియున్నదో! అనియు నుండుటవల
న, ఆకాశమనఁగా మూలప్రకృతియని యర్థమైనది. అందుచేత
నీయాచార్యులును "[illegible]"=ఆకాశమను పేరుతో మూలప్రకృ
తినే సాధించుచున్నారు. అనఁగా ప్రకృతికార్యమైన ఆకాశ
మును దెల్పుశబ్దముచేత కారణమగు మూలప్రకృతి పరమగు

౧॥ తై-ఆ-నా-౧-౧-౬-౩-పా-౯. ౨॥ బృ-౫-౮-౭-పా-౯.

నర్థముఁ జరించుచున్నది. "వరణ్ముదలాయ్" శ్రేష్ఠమగు కారణభూతుఁడై, అనఁగా, కారణదశయందు సూక్ష్మముగా వ్యాపించి తనస్వపవహించుకొని కాపాడుటచేతను, కార్యదశయందా ప్రకృతి అవ్యక్తము, మహత్తు అహంకారమను నవస్థలఁబొందినప్పుడును సూక్ష్మముగ వ్యాపించి, కారణకార్యావస్థల రెండింటియందును వ్యత్యాసములేక భరించియుండుటచేత ముఖ్యకారణము సర్వేశ్వరుఁడని తెలియుచున్నది. "అవైము ఱ్ఱుతుణ్ణి"=వానినన్నిటిని మొత్తముగ మ్రింగిన, వాడుగనుకనే, ౧ (యస్యబ్రహ్మ చక్షత్రంచ ఉభే భవత ఓదనః । మృత్యుర్యస్యోపసేచనం । క ఇత్థా వేదయత్రసః) సంహార్యముగా నేర్పడిన యాదియందేయు శవనికేనన్నముగనుండెనో! మృత్యువు, ఆయన్నమును దినుటకు ననపానముగా నెవ్వనికేర్పడెనో! వానినొక్క మహిమను, ఇట్టిదని, యెవ్వఁడెఱుంగఁగలఁడు! అని చెప్పి యున్నదిగదా! (పరపరణ్) ఉత్తములైనవారికి నుత్తముఁడు బ్రహ్మాదిదేవతలధికారపురుషులగుటచేత, వారుపరులు, ఉత్తములనియర్థము. ౨ (మనిశర్కు త్తేవర్ పోలత్తేవర్కు త్తేవా) మనుష్యులకు దేవతలెట్లధికులో: అట్లే దేవతలకధికుఁడైనవాఁడా! అనునట్లు, పరులకుఁబరుడైన భగవంతుఁడు, పురం+ఒరు మూన్ఱు, ఎరిత్తు"=శ్రేష్ఠములగు మూఁడుపురములనుఁదగలఁబెట్టి,-ఈశ్వరుఁడు త్రిపురదహనమొనర్చెనాఁడనియొక ప్రసిద్ధిగలదు! "అమరర్క్కుం+అఱివు+ఇయన్దు" దేవతలకు జ్ఞాన

౧॥ క-ఉ-౧-౨. ౨॥ శ౧-౫.

మునిచ్చి,-బ్రహ్మ, దేవతలకు జ్ఞానోపదేశ మొనర్చినాఁడనియు లోక ప్రసిద్ధిగలదు! ఈకథాతత్త్వము తెలిసిగిన వ్యాసాదులు ౧ (విష్ణురాత్మా భగవతో భవస్యామిత తేజసః । తస్మాద్ధనుర్జ్యా సంస్పర్శంసవిషేహే మహేశ్వరః) మిక్కిలి తేజోవంతుఁడు భగవచ్ఛబ్దవాచ్యుఁడునగు మహేశ్వరునకు విష్ణుసంబంధ్యమియు గుటచేత, నా మహేశ్వరుఁడు, మేరుపర్వతమును విల్లుగాఁజేసికొని, యగ్నిప్రజ్వరిల్లునట్టులు త్రిపురములయందు బాణప్రయోగ మొనర్చునపుడా వింటిటంకారమును సహించెననియుఁ దెల్పిరి. అట్లే భక్తిసారాపన్నజ్ఞానముగాంచిన యాళ్వారులును. ౨ (నట్టార్ నకరం విళ్ళ నని మలై శిలైనాళ్ వళైయ శెఱ్ఱాన్ నిఱవమ్మ తువానవనే) శత్రువులయొక్క పట్టణములు పాడగునట్లు మేరుపర్వతమును విల్లుజేసికొనినంచి, నిప్పులుకురియునట్లుగా బాణమయమయిపోయి యీశ్వరుఁడు త్రిపురదహనము నర్చినాఁడని ప్రసిద్ధిఁ దెచ్చినవాఁడును నా భగవంతుఁడేయనియు సాధించిరి. మఱియు బ్రహ్మ, దేవతలకు జ్ఞానోపదేశ మొనర్చెనను విషయమునను మూలము విచారించినయెడల ౩ (యో బ్రహ్మాణం విదధాతిపూర్వం యోవై వేదాంశ్చ ప్రహిణోతితస్మై) ఎవఁడు మొదట బ్రహ్మను సృజించెనో! ఎవఁడా బ్రహ్మకు వేదములనిచ్చెనో! అనియుండుటచేత బ్రహ్మకును మూలకారణమగు వాఁడొకఁడు వేదములనిచ్చినట్లు తెలియుచున్నది. ఆయాదిపురుషుండే "అరన్"=శివుఁడు, "అయన్"=బ్రహ్మ

౧॥ భార-కర-౩౪-౫౦. ౨॥ తిరు-౫౧-౩. ౩॥ శ్వే-౬-౧౮.

"ఎన"=అనునట్లుగానుండి "ఉలకు"=లోకమును "అళిత్తు, అమైత్తుళన్" సంహారమొనర్చి పుట్టించినవాఁడు. ౧(ప్రతౌద్వావిబుధశ్రేష్ఠౌ ప్రసాదక్రోధజౌస్మృతౌ తదాదర్శితపన్థానౌసృష్టిసంహారకారకౌ) బ్రహ్మయు, మహేశ్వరుఁడును, అను నీదేవోత్తములిద్దఱును, భగవంతునియొక్క యనుగ్రహ, క్రోధములవలనఁబుట్టిరని చెప్పఁబడుచున్నారు. ఆసర్వేశ్వరునిచేఁజూపఁబడిన మార్గములుగలవారలై సృష్టిసంహారకార్యముల నొనర్చుచున్నారు. అను ప్రమాణగతులుండుటచేత నేకదేశసృష్టియునేకదేశ సంహారము బ్రహ్మాదిదేవతలు చేయుచున్నారనియు ఆకార్యములను నంతర్యామియగు సర్వేశ్వరుని చేతనే జరిగింపఁబడుచున్నవనియు, సృష్టిస్థితిసంహారములకుఁ గర్తయొక్కఁడేయనియుఁజెప్పితినిగాని, పక్షపాతముచేఁజెప్పినవాఁడను గానని సిద్ధాంతమొనర్చుచున్నారు.

మూ॥ ఉళనెని లుళనవ నురువ మివ్వురువుకళ్ ।
ఉళనల నెనిలవ నరువ మివ్వురువుకళ్ ।
ఉళనెన విలనెన విన్నై కుణముడై మైయుల్ ।
ఉళనిరు తకై మైయో డొళివిల న్పరన్నే ॥ ౯

ప్ర॥ ఉళన్ + ఎనిల్=ఉన్నాఁడన్నను, ఉళనలన్ + ఎనిల్=లేనివాఁడన్నను, ఉళన్=ఉన్నాఁడు, ఉళన్ + ఎన=ఉన్నాఁడనియు, ఇలన్ + ఎన=లేనివాఁడనియు, ఇవ్వై=ఈచెప్పఁబడినవి, కుణముడైమైయుల్=గుణములుగాఁగలవాఁడగుటచేత, ఇ

౧॥ భా°-స్కం-౧౭౯-౧౯.

వ్వురువుకళ్ = రూపవంతములగు నీ పదార్థములు, ఇవ్వరువు
కళ్ = రూపవంతములుగాని యీ పదార్థములును, అ
వన్ + ఉరువం = వానికిఁ బ్రకాశకములగు రూపములుగను,
అవన్ + అరువం = వానికిఁ బ్రకాశకములు గాని రూపములు
గను, ఇరుతకమైయోడు = రెండువిధములగు స్వభావము
లతోటి, ఉళన్ = ఉన్నవాఁడై, పరన్దు = వ్యాపించి, ఒఴివి
లన్ = విచ్ఛేదములేక యున్నవాఁడు.

తా॥ వేదము, ఈశ్వరుఁడు, జగత్తు, అను నివియు లేవని చెప్పు
సర్వశూన్యవాదిని నిరసించుచున్నారు. ఎట్లనఁగా? లోక
ములో, లేదు, ఉన్నది, అను శబ్దముల కర్థమేదియో విచా
రింతము. కర్పూరమును గాలిలోనుంచి కొంతకాలమున
కుఁజూడఁగా నది లేక యున్నది. ఈ సంగతి తెలియని వాఁ
డు, ఏమియు లేదనుకొనుచున్నాఁడు. దీనిఁ జూచినవాఁడు
గాలిలోఁ జేరియున్నది, కాని, కనుపించలేదనుకొనుచు
న్నాఁడు. కావున నిట్టిదానికి లేదనివ్యవహారమువచ్చి
నదిగాని, దానితత్త్వముపోలేదు. ఈవిధముగ ఒక
పదార్థమునకుఁగలిగిన మార్పులకు లేదు. ఉన్నది. అని
వ్యవహారము గలిగినది. కాబట్టి ఈశ్వరుఁడున్నాఁడన్నను
లేఁడన్నను, ఈ రెండును, ఈశ్వరుఁడున్నాఁడని చెప్పుటకే
సాధనములు, అట్లే యితరపదార్థములుగూడ, నింద్రియ
గోచరములుకానప్పుడు, లేవనియు, గోచరములైనప్పుడు
న్నవనియుఁ జెప్పఁబడుచున్నవి. ఈపదార్థములు రూప

ములుగలవికొన్ని రూపములులేనివి కొన్నిగ నున్నవి. ఇవియన్నియు వానికి రూపములే. రూపవత్పదార్థములు వానికి, ప్రకాశమానరూపములుగ రూపములేని పదార్థములు వానికిఁ ప్రకాశమానములుగాని రూపములుగ, నిట్లుభయవిధరూపములతోఁటి సర్వవ్యాపకుఁడై సర్వకాలసర్వావస్థలయందును నున్నాడని నిరూపించుచున్నారు.

వ్యా॥ తొమ్మిదవపాశురము. భాష్యకారులు శ్రీభాష్యమునందు సర్వశూన్యవాదిని నిరసించినవిధముగా, నీయాళ్వారులును, సర్వశూన్యవాదిని నిరసించుచున్నారు ※ కొందఱు బ్రహ్మాదిదేవతల యందీశ్వరత్వమును నిర్దేశించుకొని, అందులకుఁదగిన ప్రమాణములను మాత్రము వారునమ్మి, బ్రహ్మాదిదేవతలుండఁగా, ఒకనినే యీశ్వరుఁడని యెట్లుచెప్పవచ్చును? అని ప్రశ్నచేయఁగా? వానికిని మూలప్రమాణములఁజూపి అందఱకును కారణభూతుఁడొక్కఁడేయనియు, ఆపరమపురుషునకు జగత్తుశరీరముగానున్నదనియు, ఇందులకుఁబ్రమాణము వేదమనియు, దమసిద్ధాంతమును క్రిందిపాశురములోనుపన్యశిం

※ అయితే(భాష్యకారరతు కొణ్ణనూత్రవాక్యఙ్గళో యఙ్గ విడువర్) భాష్యకారులీపాశురముల నాధారముగాఁగొని బ్రహ్మసూత్రార్థములవివరించిరని యాచార్యహృదయములోఁ జెప్పియుండఁగా, భాష్యకారులవలె వీరునిరసించుచున్నారని చెప్పవచ్చునా! అనియడిగినచో. ఇది వ్యాఖ్యాతయొక్క యనుభవమనియు, లేక, దానివలెనిది, దీనివలెనది, యనిక్రమైక్యమునందు తాత్పర్యమనియు సమాధానము,

చిరి. కాని, కొన్నిటిని, ఒప్పుకొని, కొన్నింటిని, ఒప్పుకొననప్పు
డు ప్రమాణాంతరములచే నొప్పింపవచ్చును. మఱియొకండు
నేను దేనినినొప్పుకొనను సర్వము బద్ధమని చెప్పుచుండిన సర్వ
శూన్యవాది నొప్పించుటెట్లనిన? శూన్యవాదీ! రమ్ము నావాదము
నకు, నీయభిప్రాయమేమో తెల్పుము. నీవీశ్వరుఁడున్నాఁడను
మాటచేత నీశ్వరుఁడు లేఁడని సాధించెదవా? ఈశ్వరుఁడు లేఁడను
మాటచే నీశ్వరుఁడు లేఁడని సాధించెదవా! నీవెట్లు చెప్పినను,
ఈశ్వరుఁడు లేఁడని సిద్ధాంతము చేయుటకు వలనుపడదు. ఉన్నాఁ
డనియే యేర్పడును. ఎట్లనఁగా? నీవు లోకానుభవము ననుసరించి
మాట్లాడవలయును, కాని, లోకాతీతముగా మాట్లాడరాదు.
ఉదాహరణము, "కుండ లేదు" అనఁగా, పగిలిపోయినది. చూ
ర్ణమైనది. అను నభిప్రాయమేనా? దానికస్తిత్వమే నశించినదని
యభిప్రాయమా! దేవదత్తుఁ డిక్కడ లేఁడు. ఇప్పుడు లేఁడు. అను
నపుడును, ఇంకొకచోట, నింకొక కాలమున నున్నాఁడనియు,
తెలియుచున్నది. కావున లేదను మాటకు పదార్థము మఱి
యొకయవస్థను (మార్పును) పొందినదనియర్థముకాని వేఱేయే
విధమైన యర్థము చెప్పుటకును వలనుపడదు. అట్లు. నీపాటికి నీవు
చెప్పుకొనినను, "వంధ్యాపుత్రుఁడు, ఎండమావులలో స్నానము
చేయుచున్నాఁడు అనునట్లు మాటలఁ గూర్చవచ్చునే గాని, యను
భవవిరుద్ధము! కనుక లేదను మాటకు, మఱియొక విధముగ
నున్నదనియే సిద్ధాంతము. ఈశ్వరుఁడున్నాఁడని యొప్పుకొనినట్లు
ఈజగత్తును నొప్పుకొనవలెను, ఎట్లనఁగా, రాజు, అని చెప్పిన

తోడనే రాజ్యమున్నదనియర్థమైనది. అట్లేరాజ్యమనినతో
డనేరాజున్నాఁడనియునర్థమైనది. ఈశ్వరుఁడెట్లుసత్యమో అట్లే
వానిచేత నిశితవ్యము (సిక్షింపఁదగినది జగత్తు) నున్నట్లొ
ప్పుకొనకతప్పదు. (అవనుడువమివ్వురువుకళ్)=ఈ పదార్థము
లన్నియు వానికిశరీరము ౧ (యస్యాత్మాశరీరం, యస్యపృథివీ
శరీరం) ఎవనికి, ఆత్మశరీరమో, ఎవనికి, భూమిశరీరమోయని,
వేదము ప్రతిపాదించుచున్నది. ఈ పదార్థములు లేనప్పుడు
వాఁడును లేకుండఁబోవునా? అని నీవడిగినయెడల,ఇవిలేకుండఁ
బోవుటయనఁగా! మరియొకవిధమైన సూక్ష్మావస్థను బొందలే
వని చెప్పఁబడుచున్నవనియర్థము. గనుకనే, (అవనురువం + ఇ
వ్వు కువుకళ్)=లేవని చెప్పఁబడునట్లు సూక్ష్మావస్థనుబొందిన
యీ పదార్థములన్నియు వానికి సూక్ష్మశరీరముగనున్నవి.
ఎట్లనఁగా! ఉదాహరణము "కుండయున్నది" అనునపుడు
నోరు, పొట్టలతోఁగూడిన రూపము తెలియును "కుండలేదు"
అనునపుడు, మఱియొకధర్మముతోఁగూడినస్థితి తెలియును.
అనఁగా, కపాలావస్థలోనుండుట. కుండయిక్కడలేదనునపుడు
వేఱొకచోటనున్నదనితోఁచును ఇప్పుడు లేదనినయెడల వేఱొ
కకాలమునయున్నదనితోఁచును. అంతయేతప్ప, ఎప్పుడును ఏవి
ధమైన స్థితులతోడను ఉండ లేదని చెప్పుట అనుపపన్నముగదా!
ఉళన్ + ఎన, ఇలన్ + ఎన, (గుణముడై మెయిల్)=ఉన్నాఁడు,
లేదు, అనునవి రెండును రెండుగుణములు ఇట్టిగుణములతోడను,

౧॥ బృ-ఉ-౫-౭.

అనఁగా, (ఉళ్ ఇరుతక్క మైయోము)= ఇట్టిగొప్పవిధములగు స్వభావములతోడనున్నాఁడు, ఉన్నాఁడనినచో, విభూతిపై శిష్ట్యరూపస్వభావమును, లేదనునపుడు, సూక్ష్మాస్థవస్తువై శిష్ట్య రూపస్వభావమును, సిద్ధించుచున్నది. (ఉఱ్ఱివిలన్బానన్)= తెంపులేకయంతటను వ్యాపించియున్నాఁడు. కనుక, నేను ఉన్నాఁడనిచెప్పి యర్థమునుసాధించితిని, నీవు లేఁడని చెప్పియర్థార్థమును సాధించితివి, ఇద్దఱమునుసత్యమునే సాధించితిమి. ఇట్లీశ్వరుఁడు, వాఁడున్నట్లుగనె నీవిభూతియు, నున్నాఁడను ధర్మముతో గూడియున్నదని నొక్కఁగానవచ్చును. అని సాధించుచున్నారు.

మూ॥ పరన్ద తణ్బరవైయుళ్ నీర్ తోఱుమ్బరన్దుళన్ ।
పరన్ద అణ్డ మిదెన నిలవిశుమ్బొழివఱ ।
కరన్ద శిల్లిడన్దోఱు మిడన్దిగళ్ పొరుళ్ తోఱుం ।
కరన్దెఙ్గుమ్బరన్దుళన్ ఇవైయుణ్డ కరనే ॥ ౧౦

ప్ర॥ పరన్ద=వ్యాపించిన, తణ్=చల్లనైన, పరవైయుళ్=కారణజలరూపమగు మహాసముద్రమునందు, నీర్ తోఱుం= ఒక్కొక్కనీటి పరమాణువునందును, పరన్ద అణ్డ మిదెన= మహాకాశమైన యీ యండమందువలె, పరన్దుళన్=వ్యాపించినవాఁడై, నిలం=భూమిని, విశుమ్బు=ఆకాశమును, ఒழివఱ=ఒక్కటినివిడువకుండ, కరన్ద=అతిసూక్ష్మములైన శిల్లిడన్దోఱుం=క్షుద్రప్రదేశములయందుఁగూడ, ఇడం=ఆయాచోట్ల, తిగళ్=స్వయంప్రకాశములైన, పొరుళ్ తోఱుం=ఆత్మలయందుఁగూడ, కరన్దు=మఱుగుగానుండి (తన

చేవ్యాపింపఁబడినవస్తువులుగూడ తెలిసికొననట్లుండి) పర స్సుళ్ = వ్యాపించియున్నవాఁడు, ఇవై యణ్ణాకరళ్ = ఈచే తనాచేతనములను ప్రళయకాలమందుతనలో నిముడుచు కొనినసమర్థుఁడు.

తా॥ కారణ జలసముద్రమునందొక్కొక్క నీటిపరమాణువుల యందుఁగూడ, విశాలమగు నీమహాకాశమందువ్యాపించి నట్లువలె వ్యాపించినవాఁడు. అనఁగా నేదిమిక్కిలిసూ క్ష్మవస్తువో! దానిలో తానువ్యాపించునపుఁడు, అంతకం టె నెన్నియోభాగములు సూక్ష్మరూపుఁడుగాన నదియు నొకవిశాలమైన యండమువలెనున్నదని భావము. ఈరీ తిగభూమ్యాకాశాది సకలపదార్థములయందును వ్యా పించి, మిక్కిలి తక్కుగశరీరములయందును, నీచప్రదేశము లయందును, స్వయంప్రకాశములగు జీవులయందునుగూ డవ్యాపించియుండునపుడాపదార్థములు నా యం దిట్టి వాఁడున్నాడని తెలిసికొనకుండునట్లు మరుగుగానున్న వాఁడు, ఇట్టివాఁడెవఁడనఁగా! ఏదృథమైనవాఁడు మహా ప్రళయకాలమున చేతనాచేతనములనన్నిఁటిని తనయంది ముడ్చుకొనెనో! వాఁడే. ఆసర్వవ్యాపకుని పాదములాశ్ర యించి బ్రతుకుమా! మానసమాయని, ఆళ్వారులు సా ధించుచున్నారు.

వ్యా॥ పదియవపాశురము, (పరస్స, అనిమొదలుగ) జగత్తుశరీరముగా, శేషముగా (తనయిష్టానుసారముగ వినియోగ

పడునదిగా) గలవాఁడై, యంతటను వ్యాపించి, ధారకుఁడుగ
గను, నియామకుఁడుగను, శేషిగనునున్నాఁడని క్రింది పాసురము
లో సాధించిరి. ఇట్లు వ్యాపించియున్న యెడల, సృష్టిసంబం
ధముచే జీవునకు జ్ఞానసంకోచముగలిగినట్లుగా నాతని స్వరూపమున
కుఁగూడ నొకవిధమగు సంకోచము గలుగునేమోయనిన [illegible]?
అట్లుగాదు సంకోచములేకయే వ్యాపించియున్నాఁడని, వ్యా
ప్తిసౌకర్యమును సాధించుచున్నారు. (పరస్యోత పన్నస్య, అని
మొదలుగ)=వ్యాపించినచోట్లని మహాసూక్ష్మము అనఁగా నసేక
ములగు జలపరమాణువులకెక్కన మహాముగ(౧జ్యాయాన న్త
రిక్షాత్ జ్యాయాన్దివో జ్యాయానేభ్యోలోకేభ్యః) ఆకాశమున
కంటెఁ బెద్దవాఁడు, ఊర్ధ్వలోకములకంటెఁ బెద్దవాఁడు, ఈసమ
స్తలోకములకంటెఁ బెద్దవాఁడు, అని చెప్పఁబడిన సర్వేశ్వరుఁడు
సన్ననినీటిచుక్కలలో వ్యాపించునప్పుడు, ఇరుకుగానుండునే
మోయనిన, (పరస్తన్నాభి తైన)=ఆపరమాణువే పెద్దయండమో
యనునట్లు వ్యాపించియుండును. అనఁగాఁ బెద్దయండములో
నే యొకకిగానున్నట్లు విశాలముగానుండునని భావము. ఇట్లు జల
పరమాణువులయందు మాత్రమే యుండునా? అనిన యెడల,
(నిలపిశు మ్బ్బశ్రీవఅ)= భూమి, ఆకాశము, మొదలగు భూత
ములయొక్క, యొక్కొక్క పరమాణువునందును నిట్టివిధముగ
వ్యాపించియుండును. మఱియు, (శరస్తశిలిడన్దౌఖిమ్) మొక్క
లినగాత్రములగు శరీరములయందును, అనఁగా కంటికెప్పై,

౧॥ ఛాం-ఉ-3-౧౪.

పై రెప్పఁపడుసప్పుడుగలుగు గాలిదెబ్బకుఁ జచ్చునటువంటిసూ
క్ష్మశరీరముగల|జంతువులయందును,|(ఇడన్దికళ్ పొరుళ్ తోరు
మ్) ఇట్టిసూక్ష్మములగు శరీరములయందుఁగూడ స్వయంప్ర
కాశములుగనున్న యాత్మలయందును (శరన్దు)=తానేపదార్థ
ములయందు వ్యాపించియుండెనో, వానికిఁగూడఁదెలియకుండు
నట్లు మరుగైనవాఁడు, (ఎఙ్గుం + పరన్దుళన్)=ఎక్కుడఁగూడ
వ్యాపించినవాఁడు, అయితే జీవుఁడుశరీరములో వ్యాపించునప్పు
డు, తానొకచోటనుండి జ్ఞానముచేసంతటను వ్యాపించుచున్నాఁ
డనియు ఈసర్వేశ్వరుఁడట్లుగాక, స్వరూపముచేతనే వ్యాపిం
చుచున్నాఁడనియు, జీవునకు, అణుత్వమును జెప్పి, పరమాత్మకు
విభుత్వమును జెప్పి యీయణుస్వరూపుఁడగు వానిలో నావిభు
వైనవాఁడు (పెద్దవాఁడు) ఉన్నాఁడనుట, యుపపన్నముగా నుం
డునా? యనినయెడల, (ఇన్నైయున్దాకరనే)=ఈసమస్తలోకము
లను భక్షించిన మహోదార్ఢ్యముగలవాఁడు అనిసమాధానము
చెప్పుచున్నారు. అనఁగా ౧ (వెయిరుణ్డపోన్ వయిఱ్ఱివ్వేళ్లుల
కు ముణ్డుమిడమున్డైత్తాల్) పెరుగన్నమును నిముడ్చుకొనఁదగి
న యీ చిన్నిబంగారుబొజ్జ, ఈయేడులోకములనుగూడ మ్రిం
గియిముడ్చుకొనఁదగినచోటు గలదిగానైనది. ఆహా! యని
కృష్ణావతారానుభవములో సాధించినట్లుగా, సర్వశక్తిగనుక
చిన్నపొట్టలో నేడులోకముల నిముడ్చుకొనియున్నాఁడు. అట్లే
అణుపరిమితిగల జీవునిలో విభువైనతానుండుటకు వలనుపడ
దా? అని సాధించుచున్నారు, (కరన్)=దృఢప్రమాణసిద్ధుఁడ
నియర్థము

౧॥ ౩౩-౧౧.

మూ॥ కరవిశు మ్బెరి వళి నీర్నిల మివై మిక్కై ।
పరనవిల్ తిఱల్ వలి యళి పొఱైయాయ్ నిన్ఱ ।
పర నడిమే ల్కురుకూర్ చ్చటకోపన్ శొల్ ।
నిరనిరై యాయిర త్తిప్పత్తుమ్ వీడే ॥ ౧౧

ప్ర॥ కరం=దృఢమైన, విశుమ్బు=ఆకాశము, ఎరి=అగ్ని, వళి=గాలి, నీర్=జలము, నిలం=భూమి, ఇవైమిక్కై= ఈ పంచభూతములకు స్వభావములుగనున్న, పర=శ్రేష్ఠమైన, నవిల్=శబ్దము, తిఱల్=దాహకత్వము, వలి=బలము, అళి=చల్లదనము, పొఱై=ధారకత్వము, ఆయ్నిన్ఱ=అయియున్న (పంచభూతములు వానిస్వభావములును తనకు ప్రకారముగునట్లుండిన) పరన్=సర్వేశ్వరుని యొక్క, అడిమేల్=పాదములవిషయముగ, కురుకూర్చ్చటకోపన్=తిరునగరిలో నవతరించిననమ్మాళ్వారులు, శొల్=సాదించినసూక్తిమైన, నిరనిరైయాయిరత్తు=శబ్దార్థములతో నిండిన యీ వెయ్యిపాశురములలో, ఇప్పత్తుమ్=ఈ పదిపాశురములు, వీడే=పరాత్పరుని పాదముల యందు సమర్పింపఁబడినవి.

తా॥ భూమి, దానిస్వభావమగు, ధారకత్వము. నీరు వానిస్వభావమగు చల్లదనము, అగ్ని, దానిస్వభావమగు దాహకత్వము, వాయువు, దానిస్వభావమగుబలము. ఆకాశము, దానిస్వభావమగుశబ్దము, అనువీనియన్నిటియందును నంతర్యామియై అవియే తానని చెప్పఁదగినట్లుగను సర్వస్వ

గునిపాదములయందు తిరునగరియనుదివ్యదేశములో నవ
తరించిన శఠకోపులుపరత్వ ప్రతిపాదకములగు నీ పదిపా
శురములను సాధించి సమర్పించిరి.

వ్యా॥ నిగమించునప్పుడు, మొదటిపాశురముచే, గళ్యా
ణగుణయోగమును, నిత్యవిభూతియోగమును, విగ్రహవైలక్ష
ణ్యమును, జెప్పి, రెండవపాశురముచేత, వీనికాశ్రయమగు
దివ్యాత్మస్వరూపము, చేతనాచేతనవిలక్షణమైనది యనిసాధిం
చిరి. మూడవపాశురముచేత నిత్యవిభూతితోపాటుతదీయ
త్వాకారముచే వానికంతరంగమైతోచుచున్న లీలావిభూతి
యోగమునను భవించిరి. నాలుగవపాశురముచేత, ఆలీలావిభూ
తియొక్క స్వరూపము, వానియధీనమైనదనిసాధించిరి. ఐదవ
పాశురముచే ఆలీలావిభూతియొక్కస్థితిగూడవానియధీనమనిరి.
ఆఱవపాశురముచే, ప్రవృత్తినివృత్తులుగూడ వానియధీనము
లనిరి. ఏడవపాశురముచేత, శరీరమునకు, శరీరముగలవానికి,
నుండవలసిన లక్షణము, జగత్తునకునీశ్వరునకు నుండుటచేత
జగద్బ్రహ్మలకుఁ జెప్పినయైక్యమునకు నిబంధనము శరీరాత్మ
భావమనిసాధించిరి. ఎనిమిదవపాశురముచేతఁగుదృష్టుల నిరసిం
చిరి. తొమ్మిదవపాశురముచేత శూన్యవాదని నిరసించిరి. ప
దియవపాశురముచేత వ్యాప్తిసౌకర్యమును సాధించిరి. ఈప్ర
కారముగా పదిపాశురములచేత వానియొక్కపరత్వమును
నిష్కర్షచేసి, పదకొండవపాశురముచేత, ఈతిరువాయిమొళి
లోనన్వయించినవారికి, తాముపొందిన పురుషార్థమేగలుగుచు
న్నదని సాధించుచున్నారు.

(శరవిశుమ్బు)=స్పృష్టమైనయాకాశము లేక (శరవిశు మ్బు) స్వచ్ఛమగునాకాశము. ఆకాశమట్లు స్వరూపప్రవృత్తి తోఁచుచున్నదా? అనిన నామొదల (శ్రోత్రగ్రాహ్యవను) ఇక్కడ గ్రహ్యమగుచున్నది. అనుటచే నాకాశము స్వరూపావస్థయని భావము. ఎరి=తేజస్తత్త్వము. వళి=గాలి, సినీ=జలము, నిలం=భూమి, ఇవైమిశై=వీనిపైనవున్న, సరూప్రత్యక్షమైన, నవిల్=శబ్దము, అగ్నియొక్కస్వభావమగు దాహకత్వశక్తి, వాయుస్వభావమగుబలము. జలస్వభావమగు చల్లదనము, భూస్వభావమగు భరించునట్టిశక్తి, అనఁగా నాయాస్వభావము లతో గూడినపాంచభౌతికమగు నీలీలావిభూతియంతయు తా ననునట్లున్నవాఁడు. ఇదేవిధముగ, సత్వరజస్తమోగుణముల సంబంధములేక శుద్ధసత్వమయమైయున్న నిత్యవిభూతియుతా నేయనునట్లున్నవాఁడనియు చెప్పఁబడుచున్నది. (ఇవర్ + అడి మేల్) ఇట్టియుభయవిభూతినాథునియొక్క పాదములయందు ఇవైపత్తుం=ఈ పదిపాశురములును, వీడే=సమర్పించబడినవి. ఈపాశురములరచించినవారెవరనఁగా? ౧ (ప్రాప్తరాజ్యస్య రామస్య వాల్మీకిర్భగవానృషిః । చకార రామచరితం విచిత్రపదమాత్మవాన్) పట్టాభిషిక్తుఁడైన శ్రీరామునియొక్క చరిత్రను భగవంతుఁడగు వాల్మీకిమహర్షి, పదార్థచాతుర్యముగల దానిగా విరచించెను. అటియు, ౨ (పాఠ్యే గేయే చ మధురం ప్రమాణైస్త్రిభిరన్వితం) చదువుటకుఁ బాడుటకును రుచిగానుం

దుసదియు, ద్రుతము, మధ్యమము, విళంబము, అను మూడు విధములగు తాళములయొక్క ప్రమాణములతోఁగూడినదనియు, ౧ (పాదబద్ధోక్షరసమస్తం త్రిలయసమన్వితః) ఛందశ్శాస్త్రానుసారముగ, పాదములయొక్కయు నక్షరములయొక్కయుఁ గూర్పుగలదిగ్గాను, వీణమొదలగు జంత్రములద్వారా శాస్త్రానుసారముగఁ బాడఁదగినదియనియు, జెప్పఁబడినట్లు, ౨ (చతుర్వింశత్సహస్రాణి శ్లోకానాముక్తవానృషిః। తథాసర్గశతాన్ పంచ। షట్కాండానితథోత్తరం) ఇరువదినాలుగు వేల శ్లోకములు, ఐదువందల సర్గలు, ఆఱుకాండలు, మఱియును ఉత్తరకాండ మొకటి, యీ విధముగ శ్రీవాల్మీకిభగవానులు శ్రీరామాయణమునురచించినట్లు (శుఠకూర్వడకోపణ్) తిరునగరిలో నవతరించిననమ్మాళ్వారులు, (నిఱైనిఱై)=శబ్దములు అర్థములు, శైలి, రాగము, తాళము, అభినయము, చంధశ్శాస్త్రానుసారముగ నక్షరములు, పాదములు, గణములు, మొదలగునవి. యొకదానితో నొకటికలిసి నిండియుండునట్లుగ, (ఆయిరం)= వెయ్యిపాశురములను, అనఁగా, పదిపాశురములు నొకఫలశ్రుతిపాశురముచేరి, యొక తిరువాయిమొళియనియు అట్టితిరువాయిమొళులు పదిచేరిన, ఒక పత్తు, అనియు, లెక్కతో, నిట్లు పదిపత్తులుగా నీగ్రంధమును కేవలము భగవత్ప్రేరణచేత, సాధించిరి. అట్టివెయ్యిపాశురములలో నొకతిరువాయి మొళిగ నున్న యీ పదిపాశురములు సర్వేశ్వరుని పాదారవిందముల

౧॥ రా-బా-౨-౧౮. ౨॥ రా-బా-౨-౪౧.

యందు సమర్పింపఁబడినవని భావము. లేక "ఈ మాఁగాణియంతయు వడ్లే" అనినయెడల, ఈ భూమి వస్తు సంపన్నయనియర్థమిచ్చునట్లుగా (ఇవై పత్తుంపిడ) ఈ పది పాశురములు మోక్షమే, అనఁగా నీపదిపాశురములును మోక్షమును గలిగించునవియే అని మఱియొకయర్థము, అనఁగా భగవత్ప్రసాదముచేత తనకుఁబరతత్త్వజ్ఞానము గలిగినదనియు, ఆజ్ఞానమునకు ఫలమోక్షమనియు, నెనరుగానియీప్రబంధమును బఠించి, యీగ్రంథముతో నేవిధమైన సంబంధమునుగలిగించుకొందురో యట్టివారికి దేహాంతమునందు తమకుగలిగిన ఫలముగలుగునని యాళ్వారులు మంగళాశాసనము నిచ్చుచున్నారని మఱియొక భావము.

శ్రీకృష్ణపాద, పాదావేవశరణం.

ఇట్లు, శ్రీభారద్వాజగోత్రయజ్ఞమూర్తి, కాండూరు వేంకటా
చార్యపుత్ర, గీర్వాణాంధ్ర ద్రవిడభాషాజ్ఞానభాగధేయ,
భాగవతవిధేయ, కృష్ణమాచార్య నామధే
యాంధ్రీకృతమగు తిరువాయిమొఴి
మొదటిపత్తులో మొదటి
తిరువాయిమొఴి
వ్యాఖ్యానము.
సంపూర్ణము.
శ్రీమదాచార్యేభ్యోనమః
మంగళము.

తప్పొప్పుల పట్టిక.

పే.	తప్పు.	ఒప్పు.
V	శ్రీయుః పతి	శ్రియః పతి
X	బ్రోక్తాహితుండన్న	ప్రోక్తాహితుండన్న
xiii	పిళ్ళగారి	పిళ్ళై గారి
xxiv	పర్వతము	పరత్వము
౨	దర్శముల	దర్శనముల
౩	టీక	టీకా
౫	ఉపాసనాంతక	ఉపాసనాత్మక
౬	ప్రస్తుతి	ప్రకృతి
౯	రూపగుణ	రూపగుణై
౧౧	కర్తాజగత్పతిం	కర్తా జగత్పతిః
,,	తత్త్వః	తత్త్వతః
౧౨	దేకిదేవి	దేవకీదేవి
౩౧	ఆయుమనుగవమే	ఆయమనుభవమే
౪౦	రోగిణా	రోగిణాం
,,	నిగ్రహాత్రపః	నిగ్రహాస్త్రపః
,,	ప్రవర్తసాము	ప్రవర్తించు
౪౭	హాస్త్రహాయం	ప్రహృష్టహాయం
౪౬	శ్రీరామానుజాయ	శ్రీమతే రామానుజాయ
౭౬	ఒనర్చనయొక్కయుపకారము.	ఒనర్చనయుపకారము.
౬౧	పాంగొట్టుపాదల	పాంగొట్టుపాదముల
౬౭	భగవత్సరూప	భగవత్స్వరూప
౯౩	అపహారము	అపభాగము
౧౧౩	తేవర్ హాల	తేవర్ ఐాల
౧౨౦	క్షుద్రప్రదేశము	క్షుద్రప్రదేశము
౧౨౯	ఫలమోక్షము	ఫలముమోక్షము